వాయిస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 33, పేజీలు : 12 వెల : 8.00

విశాఖ సమ్మిట్‌లో పలు ఒప్పందాలు 2లో
పెరుగుతున్న సముద్ర మట్టం చెన్నై, కోల్‌కతాకు రిస్క్ 5లో

# సమ్మిట్‌కు అద్భుత స్పందన


శనివారం మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## అరకు, లంబసింగికి రూ. 75 కోట్లు
### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**విశాఖపట్నం, మార్చి 4,ప్రభాతవార్త:** భారత్ దర్శన్ పథకంలో భాగంగా అరుకు, లంబసింగిలకు 75 కోట్ల మంజూరు అన్నవరం, శ్రీశైలం అమరావతి ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో కూడా అల్లూరి 125వ జయంత్యుత్సవాలు ఘనంగా చేస్తాం. రాజమండ్రిలో సంగీత నాటక అకాడెమీ ఏర్పాటు విశాఖ లాంటి ఒక నగరంలో ప్రజల తలలో నాలుకలా ఉండే వ్యక్తిని ఎన్నుకోవాలి అని అన్నారు. గత ఆరేళ్లలో మాధవ్ ఉత్తరాంధ్రకే పరిమితం కాలేదు ఎపి సమస్యలన్నింటి మీదా గళమెత్తారు ఆయన సమర్ధుడు, అర్హుడు ఈనెల 13వ మరోసారి ఎన్నికలు ≫2

పెట్టుబడుల వృద్ధికి ఈ శిఖరాగ్ర సదస్సు కీలకం
రూ. 13.41 లక్షల కోట్లతో 378 ఒప్పందాలు
6 లక్షల మందికి ఉద్యోగావకాశాలు
ముగింపు సమావేశంలో సిఎం జగన్


గ్లోబల్ సమ్మిట్ రెండోరోజున శనివారం పలువురు పారిశ్రామిక వేత్తలతో సిఎం జగన్

**విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్ :** విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు ఊహించని విధంగా అద్భుత స్పంధన లభించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల సదస్సు ముగింపు సందర్భంగా శనివారం ఆయన ప్రసంగిస్తూ పెట్టుబడులు రావడానికి, పరిశ్రమలు ఏర్పడటానికి ఈ సదస్సు ఎంతో దొహదం చేసిందని చెప్పారు. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు నిర్వహించే కార్యకలాపాలకు ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి మద్దతు, సహకారం ఉంటుందని, వారితో తమ బంధం ఎంతో అమూల్యమైనదిగా జగన్ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం వచ్చిన మూడున్నర ఏళ్లలో ఆర్థిక వ్యవస్థ శరవేగంతో పుంజుకుందని, సుపరిపాలన, సమర్ధవంతమైన నిర్ణయాలు, విధానాలు ఆర్థిక వ్యవస్థకు రక్షణగా నిలిచి ద్రవ్యలోటును నియంత్రణలో ఉంచిదని ఆయన స్పష్టం చేశారు. కోవిడ్ విపత్కర సమయంలో మౌలిక వసతులు బలోపేతం చేయడమే కాకుండా ఇంటర్నెట్, బ్రాడ్ బ్యాండ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చి యువతలో నైపుణ్యాలను మరింత పటిష్టం చేసినట్లు ఆయన వివరించారు. ఈ సదస్సులో భాగంగా వివిధ రంగాలపై 15 సెషన్లు నిర్వహించామని, వంద మందికి పైగా వక్తలు ప్రసంగించి తమ అమూల్యమైన సలహాలను ఇచ్చారని ఆయన ≫2

## వలంటీర్లు ఎన్నికల విధులకు రాకూడదు - ఇసి ఆదేశం

**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్లను ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల కార్యకలపాలు,విధులకు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశించింది.వారిపై వచ్చే ఫిర్యాదులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లుకు ఆదేశాలను జారీ చేసింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను దుర్వినియోగం చేస్తోందని ఎన్నికల కమీషన్‌కు కొందరు ఫిర్యాదులు చేసింది. అధికార పార్టీకి అనుకూల రీతిలో ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల కార్యకలాపాల్లో వారు పాల్గొంటున్నారని ఫిర్యాదుదారులు ఆక్షేపించారు.ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా తీసుకోవాలని రాష్ట్రంలోని ఎన్నికల కమీషనర్‌కు ఆదేశించింది.దీంతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా తాజా ఆదేశాలు జారీ చేసారు.ఇంతకు ముందే 2021 ఏప్రిల్13న,2021 సెప్టెంబరు30న, 2022 జూన్2న ఇదే తరహా ఆదేశాలు జారీ చేసామని గుర్తు చేసారు.ఎన్నికల సందర్భంలో స్లిప్పులు ఇంటింటికి ఇవ్వడం వంటి పనులు చేయడం కుడా తీవ్రంగానే పరిగణిస్తామని ఎన్నికల కమీషన్ స్పష్టం చేసింది.గ్రామ వాలంటీర్లు పూర్తిగా ఎన్నికల డ్యూటీకి తప్పని సరిగ్గా ఉండాల్సి ఉంది.

# సహకార వ్యవస్థ పటిష్టం

నష్టాల్లో ఉన్న బ్యాంకులకు ఆసరా
వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకులు
అగ్రివ్యవస్థలో మల్టీపర్పస్ కేంద్రాలకు రూ.12 వేలకోట్లు: సిఎం జగన్

**విజయవాడ.మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ సహకార సంఘాల్లో అత్యాధునిక మార్పులు ఎపి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ఇదే సందర్భంలో నష్టాల్లో ఉన్న సహకార బ్యాంకులకు ప్రభుత్వం ఊతం అందిస్తుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుంచి కోఆపరేటివ్ బ్యాంకింగ్ వ్యవస్ద వరకు కంప్యూటీకరణ, డిజిటలైజేషన్ అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ఆప్కాబ్, డిసిసిబి లనుంచి పిఎసిఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయడం వలన రైతులు పరపతి,ముదుపు తదితర అంశాల్లోసేవలు సులభతరం అవుతాయి.ఆ దిశలో సహకార వ్యవస్ద బలోపేతం కావాలని సీఎం జగన్ అధికారిక ఆదేశాలు జారీ చేసారు.సందర్భోచితంగా వారికి మార్గదర్శనం చేస్తున్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనసరించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి పంట రుణాలకు మాత్రమే పరిమితయ్యే స్దితి నుంచి అన్ని రకాల అడ్వాన్సులు ఇచ్చే దిశకు తీసుకుని రావాలన్నారు. సహకార వ్యవస్ద పటిష్టంగా ఉంటే గ్రామీణ ఆర్దిక వ్యవస్ద పరిపుష్టం ఉంటుందన్నారు.ఆ దిశలో ఆయన అధికారులకు కీలకాదేశాలు ఇచ్చారు. కోపరేటివ్ వ్యవస్దలో చోటు చేసుకున్న అవినీతి,అలసత్వం వంటి పరిస్దితుల్లో పూర్తి మార్పును తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.గత ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం సహకార వ్యవస్దను బలహీన పర్చిందన్నారు.మన ప్రభుత్వం ఈ వ్యవస్దలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తోంది.ఆప్కాబ్‌ను రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో పటిష్టం చేయాలన్నారు. లాభాలల్లో ఉన్న జిల్లా సహకార బ్యాంకులు అనుసరిస్తున్న విధానాలపై నష్టాల్లోవున్న డిసిసిబిలకు అవగాహన కలిగించాలన్నారు.రాష్ట్రంలోడిసిసిబి (జిల్లా కేంద్ర సహకారబ్యాంకుల) సమర్ధత పెరగాలన్నారు. మంచి యాజమాన్య పద్దతులు రావాలన్నారు. పీఏసీఎస్‌లలో నిర్దిష్ట సమయంలోగా కంప్యూటరీకరణ చేయాలన్నారు.ఇందుకు వీలుగాదాకంప్యూటీకరణకు ప్రణాళికను రూపొందించాలన్నారు.

వచ్చే ఆర్దిక సంవత్సరంలోగా స్థిరీకరణ చేయాలన్నారు. చక్కెర కర్మగారాల్లో ఇథనాల్ ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో వాణిజ్య బ్యాంకుల పోటీని తట్టుకునే స్థితిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, సహకార సంఘాలుండాలన్నారు. నాణ్యమైన రుణ సదుపాయం ఉంటే బ్యాంకులు బాగా వృద్ధి చెందుతాయన్నారు.మంచి ఎస్‌ఓపీలను పాటించే విధంగా చూడాలన్నారు.డిసిసిబిలు ఆర్దిక పరిపుష్టంగా ఉండటంతోపాటుగా తగిన రీతిలో అడ్వాన్సులు ఇచ్చి, రాబట్టుకునే దిశలో చర్యలు ఉండాలన్నారు.డిసిసిబిలు పటిష్టంగా ఉంటే, రైతులు మేలు పొందుతున్నారన్నారు. రుణాలపై కచ్చితమైన భద్రత ఉన్నందున మంచి మేలు జరుగుతుందన్నారు.డిసిసిబిలు లాభాల బాట పట్టేలా చూడాలన్నారు.

బంగారంపై రుణాలపై కచ్చితంగా సహకార బ్యాంకులో భద్రత ఉంటుందనే నమ్మకం రైతుల్లో ఉండాలన్నారు. రైతులు, సహకార బ్యాంకులు పరస్పరం సమన్వయంతో వ్యవహరించాలన్నారు.రైతులు సహకార బ్యాంకులను ఒన్‌చేసుకుంటే అవి లాభాలు సాధిస్తాయన్నారు,రైతులకు మంచి అండగా ఉంటాయన్నారు.బంగారం రుణాలకు కీలకంగా వ్యవసాయ అవసరాలకు తీసుకునే లోన్లుకు సహకార బ్యాంకులు ఇవ్వాలన్నారు.తక్కువ వడ్డీకి బంగారు రుణాలు,గ్యారంటీ ఇస్తే రైతులు తమ ఇళ్లకు అందుబాటులో ఉండే సహకార బ్యాంకులనే వినియోగించుకుంటారన్నారు. వ్యవసాయ రంగంలో మనం విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. వీటి ద్వారా రైతులకు గతంలో ఎన్నడులేని రీతిలో ≫2


శనివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి గుడివాడ అమర్నాథ్

## సమ్మిట్ గొప్ప సక్సెస్
### రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి దేశ విదేశాలనుంచి మద్దతు
### మన పారిశ్రామిక విధానం బాగుందన్న పారిశ్రామిక వర్గాలు
### రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త :** రెండు రోజుల పాటు విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతమైందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమన్నాథ్ వెల్లడించారు. సమ్మిట్ ముగిసిన తర్వాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రులు నితిన్‌గడ్కరి, సర్వానంత సోనోవాల్, కిషన్‌రెడ్డి, దేశ విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రతినిధులు పెద్దఎత్తున హాజరై సదస్సును విజయవంతం చేశారనిచెప్పారు. సదస్సులో మాట్లాడిన పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలోని పారి శ్రామిక విధానం ప్రభుత్వం పరిశ్రమలకు ఇస్తున్న సహకారాన్ని గురించి ఎంత బాగా వివరించారో తెలుగు ప్రజలంతా చూశారని అన్నారు. అంబానీ ఆదాని, మిట్టల్, జిందాల్ వంటి పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్రంలో వారు పెట్టనున్న పెట్టుబడుల గురించి ప్రభుత్వానిక, పారిశ్రామిక ప్రగతికి సిఎం జగన్మోహన్‌రెడ్డి గడ ≫7


జైలు నుంచి విడుదలైన పట్టాభి

## సెంట్రల్ జైలునుంచి పట్టాభి విడుదల

**రాజమహేంద్రవరం బ్యూరో మార్చి 4 ప్రభాతవార్త:** అధికార వైఎస్సార్సీ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తానని టిడిపి అధికార ప్రతినిది కోమ్మారెడ్డి పట్టాబిరామ్ తెలిపారు. శనివారం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచివిడుదలైనారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అక్రమంగా తనను కేసుల్లో ఇరికించారని, బిసి వర్గాలకు తానువ్యక్తిగతంగా మద్దతు తెలిపేందుకు గన్నవరం వెళ్లగా పోలీసులు తనను అరెస్టు చేసి అక్రమ కేసుల్లో ఇరికించారని అన్నారు. తోటవల్లూరు పోలీస్ ష్టేషన్‌లో కరెంట్ తీసివేసి తనను కోట్టారని ఇప్పటికి నాలుగు సార్లు తనపై దాడిచేసారని అనునప్పటికీ ప్రభుత్వంపై తనకు న్యాయం జరిగేవరకూ రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులకు లోంగేదిలేదని పట్టిబి స్పష్టంచేసారు. కష్ట సమయంలో తనకు తన ≫2

## ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం కాదు.. హక్కుల కోసం చేస్తున్న న్యాయ పోరాటం
### ఎపి జెఎసి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

**రాయచోటి, మార్చి04 ప్రభాతవార్త:** తాము చేస్తోంది ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం కాదని హక్కుల కోసం చేస్తున్న న్యాయపోరాటమని ఏపి జెఎసి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో శనివారం ఏర్పాటు చేసిన ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఉద్యమానికి అనవసర అపవాదులు అంటించవద్దని కోరారు. ప్రభుత్వంలోని కుటుంబ సభ్యులైన ఉద్యోగులు సంతోషంగా ఉంటేనే, ప్రభుత్వం సంక్షేమ పథకాలును అమలు చేస్తారని అన్నారు. తమ వెనుక ఏ శక్తులు ఉండి నడిపించడం లేదని, ప్రభుత్వ భాద్యతలను గుర్తు చేసేందుకు ఈ ఉద్యమం చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలోకి రావాలని ఏపి ఎన్జీవోతో జేఏసి ఆరు నెలలుగా ప్రయత్నంచేశామని, సమావేశం ఏర్పాటు చేసుకుని వస్తామని చెప్పారని వెల్లడించారు. 10



నుంచి 5వరకు పని చేస్తామని, ఇందుకు అధికారులు సహకరించాలని కోరామని తెలిపారు. జెఎసిలో 94సంఘాలకుగాను 4 టీమ్‌లుగా ఏర్పడి ఇప్పటికి 20 జిల్లాలు సమావేశాలు పూర్తి చేశామని ఏ సమావేశాలలో ఉద్యోగులను ఉత్తేజపరిచి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ≫2



## వసంత, జోగి మధ్య కొత్త చిచ్చు!

ఎమ్మెల్యే, మంత్రి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం
మైలవరంలో ఆసక్తిగా మారిన రాజకీయాలు

**విజయవాడ,మార్చి4, ప్రభాతవార్త ప్రతినిధి:** మైలవరం నియోజకవర్గంలో అధికార పార్టీలో వర్గ రాజకీయాలకు తెరపడటం లేదు.ఇక్కడ సీటింగ్ ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్,ఇక్కడికి స్ధానికుడైన పెడన నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జోగి రమేష్ వర్గాల నడుమ పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఈ వర్గాల క్యాడర్ మధ్య నియోజకవర్గంలో తీవ్ర మనస్పర్ధలున్నాయి. పైకి నవ్వుతూ మాట్లాడుకున్నా మంత్రి జోగిరమేష్‌కు,స్దానిక ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్‌కు మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతుంది. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలోగాని, స్థానిక పార్టీ క్యాడరును వినియోగించు కునే విషయంలో వసంత కృష్ణ ప్రసాద్ ఆసక్తి చూపడంలేదని జోగి రమేష్ వర్గీయులు ఆరోపిస్తున్నారు. నందిగామ నియోజకవర్గం అయితవరంలోని తన స్వగ్రామంలోనే ఎక్కువగా మకాం చేసే కృష్ణ ప్రసాద్ పార్టీకి స్దానికంగా ఎంతగానో సేవలందించిన క్యాడర్‌ను పట్టించుకోవడం లేదనే అభియోగాలున్నాయి. ఆయన చుట్టూ నందిగామ నేతలే ఉంటున్నారని వారి ఆరోపణ,ఇసుక ఇతర కాంట్రాక్టులకు సంబంధించి స్దానికులకు ప్రాధాన్యతను ఇవ్వడం లేదని, నందిగామ నేతలే తమప ప్రచారం చేస్తున్నారనే అభియోగం, వారంతా సహజంగానే స్దానికుడైనప్పటికి పెడన నియోజకవర్గానికి చెందిన మంత్రి జోగి రమేష్‌కు అనుకూల రీతిలో ఉంటున్నారు. స్థానికంగా జరిగే కార్యక్రమాల్లో ప్లెక్సీలు, ఇతర ప్రచారంశాల్లో జోగి రమైష్‌ను హైలెట్ చేస్తున్నారు.వసంతతో సంబంధంలేకుండానే కొందరు స్దానిక సంస్ద నాయకులు ప్రభుత్వ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ పరిస్థితులపై ≫2

కేన్సర్ నుంచి కోలుకున్న అమెరికా అధ్యక్షుడు బైడెన్ 5లో



శనివారం గ్లోబల్ సమ్మిట్‌లో సిఎం జగన్‌తో కలిసి పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

# రూ. 75 కోట్లు

≫ జరుగుతున్నాయి. అందరూ ఆశీస్సులు మద్దతు ఇచ్చి గెలిపించాలి బాల్యం నుంచీ జన జీవితంలో వున్న వ్యక్తి మాధవ్ ఆయన తండ్రి చలపతిరావు దేశభక్తికి నిజాయితీకి, సేవా అంకిత భావాలకు ప్రతీక అని ఆయన ఆడుగుజాడల్లో నడుస్తున్నారు ఇక్కడ ఏ సమస్య వచ్చినా మాధవ్ ముందుకు వచ్చి పరిష్కారానికి కృషి చేస్తారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలతో పరిచయాలు పలుకుబడి ఉన్న వారు అని అన్నారు. ఏపీలో కుటుంబ రాజకీయాలు ప్రజలకు నష్టం చేస్తున్నాయి. రాజకీయాల్లో నాయకులు అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా సాగాలికానీ కక్ష సాధింపులు ప్రతీకారాలతో పొద్దు పుచ్చరాదు అని హితవు పలికారు. ఈ ప్రాంతంలో నేడు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటాం అని హామీ ఇచ్చారు కేంద్రం ఇచ్చే ప్రాజెక్టులు, సంస్థలూ ఉత్తరాంధ్రకు వచ్చేలా మాధవ్ సమన్వయంగా చేస్తారు. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాష్ నినాదానికి కేంద్ర కట్టుబడవి ఉంది పర్యాటకశాఖ నుంచి ఈ ప్రాంతానికి భారీ పథకాలు ఇస్తాం అని అన్నారు. రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న నాకు వివిధ వర్గాల మద్దతు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్రకు కేంద్రం ఎన్నో ప్రాజెక్టులు వచ్చాయి. అన్ని రంగాలలో అభివృద్ధి సాగుతోంది అనేక విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి. వాటికి భవనాలు నిర్మాణం సాగుతోంది. విప్లవ వీరుడు అల్లూరి పేరిట జిల్లా పెట్టుకున్నాం, భీమవరంలో విగ్రహావిష్కరణకు ప్రధాని మోడీ వచ్చారు. కేంద్రం సమన్వయంతో మరింత అభివృద్ధి సాధించడానికి మరోసార ఎన్నుకోవాలని కోరారు. కార్యదర్శి సత్యకుమార్ మోదీజీ పాలనలో దేశం అభివృద్ధి ప్రధాన దూసుకుపోతోంది మౌలిక వసతుల కల్పన నుంచి సుస్థిరాభివృద్ధికి అవసరమైన రెన్యూవబుల్ ఎనర్జీ వరకూ అన్ని రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటు తనాన్ని దృష్టిలో ఉంచుకుని ఇక్కడ మరింత అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గత ఆరేళ్ల్లలో మాధవ్ కేంద్ర సమన్వయంతో సేవలు అందించారన్నారు. ఆయన్ను మళ్లీ ఎన్నుకుని ఈ అభివృద్ధి నిరాటంకంగా కొనసాగేలా చూడాలి అని పిలుపు నిచ్చారు. విశాఖ పెట్టుబడుల సదస్సు విజయవంతం కావడం సంతోషదాయకం, కేంద్రం తీసుకుంటున్న విధాన నిర్ణయాలు పారిశ్రామికవేత్తలకు ఉత్తేజాన్నిస్తున్నాయి.

## విశాఖ సమ్మిట్‌లో

# పలు ఒప్పందాలు

**విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్**: ఎపిలో పెట్టుబడుల ఆకర్షణ కోసం విశాఖ వేదికగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 విజయవంతం అయ్యింది. సదస్సులో రెండవ రోజైన శనివారం ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. పలు ప్రతిష్టాత్మక సంస్థలు దాదాపు 1.15 లక్షలకోట్ల రూపాయల విలువైన 248 ఒప్పందాలు చేసుకున్నాయి. వీటిలో రియలన్స్ కంపెనీ 50 వేలకోట్ల రూపాయల పెట్టుబడితో అగ్రగామిగా ఉంది. శుక్రవారం కూడా పెద్ద సంఖ్యలో సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్న విషయం తెలిసిందే.

రియలన్స్-50 వేల కోట్లు, హెచ్‌పిసిఎల్ ఎనర్జీ- 14,320 కోట్లు, టివిఎస్ ఐఎల్‌పి - 1,500 కోట్లు, ఎకో స్టీల్ - 894 కోట్లు, బ్లూస్టార్ - 890 కోట్లు, ఎస్2పి సోలార్ సిస్టమ్స్- 850 కోట్లు, గ్రీన్‌లామ్ సౌత్ లిమిటెడ్ - 800 కోట్లు, ఎక్స్‌ప్రెస్ వెల్ రిసోర్సెస్ - 800 కోట్లు, రామ్‌కో - 750 కోట్లు, క్రిబ్‌కో గ్రీన్ - 725 కోట్లు, ప్రకాశ్ ఫెరోస్ - 723 కోట్లు, ప్రతిష్ట బిజినెస్ - 700 కోట్లు, తాజ్ గ్రూప్ - 700 కోట్లు, కింబర్లీక్లార్క్ - 700 కోట్లు, అలీఎన్ టైర్స్ - 679 కోట్లు, దాల్మియా - 650 కోట్లు, ఆనావోలియో - 650 కోట్లు, డిఎక్స్ఎన్ - 600 కోట్లు, ఈ ప్యాక్ డ్యూరబుల్ - 550 కోట్లు, నాట్ సొల్యూషన్ - 500 కోట్లు, అకౌంటిపై ఇంక్ - 488 కోట్లు, కాంటినెంటల్ ఫుడ్ - 400 కోట్లు, నార్త్ ఈస్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ - 400 కోట్లు, ఆటం స్టేట్ టెక్నాలజీస్ - 350 కోట్లు, క్లేరియన్ సర్వీసెస్ - 350 కోట్లు, ఛాంపియన్ లగ్జరీ రిసార్ట్స్ - 350, విఆర్ఎం గ్రూప్ - 342 కోట్లు, రివర్ బే గ్రూప్ - 300 కోట్లు, హావెల్స్ ఇండియా - 300కోట్లు, సూట్స్ కేర్ ఇండియా - 300 కోట్లు, పోలో టవర్స్- 300 కోట్లు, ఇండియా అసెస్ట్ ఇన్‌సైట్స్ - 300 కోట్లు, స్పార్క్ - 300 కోట్లు, టెక్‌విజన్ సాఫ్ట్‌వేర్ - 300 కోట్లు, మిస్టిక్ పంప్స్ - 300 కోట్లు, నియోలింక్ గ్రూప్ - 300 కోట్లు, ఎండానా ఎనర్జీ - 285 కోట్లు, అబ్సింకా హోటల్స్ - 260 కోట్లు, సర్‌రే విలేజ్ రిసార్ట్స్ - 250 కోట్లు, హ్యాపీ వండర్ లాండ్ రిసార్ట్స్- 250 కోట్లు, ఛాంపియన్ యాచ్ క్లబ్ - 250 కోట్లు, టెక్నోజెన్ - 250 కోట్లు, పార్లె ఆగ్రో - 250 కోట్లు, ఎకో అజైల్ రిసార్ట్స్- 243 కోట్లు, ఎల్‌జి పాలిమర్స్ - 240 కోట్లు, హైథిపియన్ హ్యూయన్ - 230 కోట్లు, గోకుల్ ఆగ్రో - 230 కోట్లు, ఎస్‌పిఎస్ ఇన్‌ఫ్రా - 225 కోట్లు, డివిని బయో ఫ్యూయల్స్- 223 కోట్లు, దాల్వా కోట్ బయో ఫ్యూయల్స్ - 200 కోట్లు, ఆమ్ కన్‌స్ట్రక్షన్స్- 200 కోట్లు, క్యాపిటల్ బిజినెస్ పార్క్ - 184 కోట్లు, చాంయిన్ యాచ్ - 190 కోట్లు, ఎన్‌జీసీ ట్రాన్స్‌మిషన్ - 185 కోట్లు, ఎక్స్‌లెన్స్ ఫార్మా సైన్స్ - 181 కోట్లు, విన్‌విన్ స్పెషాలిటీ - 174 కోట్లు, ట్రాన్సెండ్ రియాలిటీ - 165 కోట్లు, ఛాంపియన్, ఇన్‌ఫ్రాటెక్ - 150 కోట్లు, స్విచ్‌గేర్ - 150 కోట్లు, అంబర్ ఎంటర్‌ప్రైజ్ - 150 కోట్లు, ది రిప్పుల్స్ - 150 కోట్లు.



శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై విచ్చేసిన హైకోర్టు జడ్జి వెంకటేశ్వర్‌రెడ్డి

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో తెలంగాణ హైకోర్టు జడ్జి

**మంత్రాలయం,మార్చి 4,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై తెలంగాణ హైకోర్టు జడ్జి వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, పట్టు వస్త్రాలు, పరిమళ ప్రసాదం, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

# సమ్మిట్‌కు అద్భుత స్పందన



శనివారం రెండోరోజు సమ్మిట్‌కు హాజరైన పలువురు పారిశ్రామిక వేత్తలు

≫ చెప్పారు. ఆటోమొబైల్, ఈవీ సెక్టార్, హెల్త్‌కేర్, మెడికల్ ఎక్విప్‌మెంట్, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, అగ్రి ప్రాసెసింగ్, టూరిజం తదితర రంగాలు ఈ సదస్సులో కీలకంగా ఉన్నాయని ఆయన వివరించారు. రాష్ట్రంతో సహకారం కోసం మరిన్ని అవకాశాలు అన్వేషించేందుకు యూఏఈ, నెదర్లాండ్స్, వియత్నాం, వెస్టన్ ఆస్ట్రేలియాలతో మరో నాలుగు సెషన్లుకూడా నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఒక జిల్లా - ఒక ఉత్పత్తి విధానం ఆధారంగా 137 స్టాల్స్‌ను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటుచేసినట్లు ఆయన పేర్కొన్నారు. సదస్సు సందర్భంగా రెండు రోజుల పాటు మంత్రులు, విదేశీ ప్రతినిధులు, దౌత్య వేత్తలు, రాయబారులు, దేశీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి చర్చలు జరిపి రాష్ట్ర ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేసినట్లు ఆయన వివరించారు.

13 లక్షల 41 కోట్ల రూపాయలతో 378 సంస్థలతో ఒప్పందాలు చేసుకోవడం ద్వారా సుమారు ఆరు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పారు. ఎనర్జీ రంగంలోనే 8లక్షల 84వేల, 823 కోట్లకు సంబంధించి 40 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. దీనివల్ల సుమారు రెండు లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆయన వివరించారు. ఐటీ రంగంలోను, ఐటీఈ రంగానికి సంబంధించి 56 ఒప్పందాలు చేసుకున్నామని, వీటి విలువ సుమారు 26కోట్ల రూపాయలు ఉంటుందని ఆయన అన్నారు. ఈ రంగంలో ముప్పయ్ వేల మందికిపైగా ఉద్యోగాలు లభిస్తాయని ఆయన వివరించారు. గణనీయమైన పెట్టుబడులకు అవకాశాలు ఉన్న రంగాల్లో ఒకటి రెన్యువబుల్ ఎనర్జీని, పునరుత్పాదక ఇందన ఉత్పత్తి, పంప్డ్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సంబంధించి వస్తున్న పెట్టుబడులు పునరుత్పాదక శక్తికి సంబంధించి క్లిష్టతలను పూర్తిగా తగ్గిస్తాయని ఆయన భరోసా వ్యక్తంచేశారు. ఈ సదస్సు వేదికగా శనివారం ఒక్కరోజే 3,841 కోట్ల రూపాయల విలువైన 14 యూనిట్లు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. దీనివల్ల 9,108 మందికి ఉద్యోగాలు వస్తున్నాయని, కింబర్లే క్లార్క్, బ్లూస్టార్, క్లైమాటిక్ లారస్ ల్యాబ్, హెవెల్స్ ఇండియా, శారదా మెటల్స్, అల్లాయిస్ తదితర కంపెనీలు ఈ పెట్టుబడులను పెట్టడానికి ముందుకు వచ్చాయని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను సాకారం చేయడం, పెట్టుబడులు పెట్టేవారికి సహకారం అందించడంలో తమ ప్రభుత్వం ఆలోచన దృక్పదానికి ఈరోజు శ్రీకారం చుడుతున్న యూనిట్లు ప్రతిబింభంగా నిలుస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పెట్టుబడిదారులకు ఆహ్వానం పలకడమే కాదు వారికి మార్గ నిర్దేశం చేయడంలో మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేసుకోవడంలో నైపుణ్యం ఉన్న మానవ వనరులను అందించే చక్కటి వాతావరణం ఇక్కడ లభిస్తుందని అన్నారు. వ్యాపారాల్లో ఉండే నష్టతరమైన క్లిష్టతను తగ్గించడంలోను, పెట్టుబడులు సమర్థవంతంగా అమలుచేయడంలో ఇది తోడ్పడుతుందని ఆయన వివరించారు. దీనివల్ల పారిశ్రామిక వేత్తలకే కాకుండా రాష్ట్రానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుందని సిఎం అన్నారు.

# పట్టాభి విడుదల

≫ కుటుంబ సభ్యులకు అండగానిలిచిన టిడిపి తదినేత చంద్రబాబు నాయుడుతోపాటు ఇతర నేతలకు దన్యవాదాలు తెలిపారు. గోరంట్ల బుచ్చియ్య చౌదరి మాట్లాడుతూ పట్టాభిని హత్య చేసేందుకు ప్రయత్నించారని అన్నారు. పట్టాభితో పాటు మరో పదకొండు మంది నేతలకు శుక్రవారం సాయంత్ర షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. గన్నవరం కేసులో గతనెల 22వ తేదీన రిమాండ్ విధించగా పోలీసులు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు పట్టాభితో పాటు మరో పదకొండు మందిని రాజమండ్రి తరలించగా నేడు వారికి షరతులతో కూడిన బైలు మంజూరు అయ్యింది.

# న్యాయ పోరాటం

≫ మేము దాచుకున్న డబ్బులు కూడా దారిమళ్లించడంతో ఉద్యమానికి వెళుతున్నట్లు తెలిపారు. 11వ పిఆర్‌సి చర్చలో బకాయిలు వెంటనే చెల్లిస్తామని చెప్పి ఇప్పటికీ అమలు కాలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం ఆ విషయంలో మేనమేశాలు లెక్కిస్తుందన్నారు. ముందుగా ప్రకటించిన మేరకు ఉద్యమ కార్యాచరణ ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. అప్పటికీ దిగిరాకపోతే ఏప్రిల్ 5న మలిదశ ఉద్యమంపై ఆలోచిస్తామన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:04/03/23

| DAY - SINGAM SERIES Dr No:176 | DAY - KUIL SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.100000/- 924958 | 1st Prize Rs.100000/- 344527 |
| 2nd Prize Rs.7000/- 95681 | 2nd Prize Rs.7000/- 66932 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 29184 32106 32374 39156 41705 | 01996 19602 20136 23069 50404 |
| 47727 54149 54823 63618 66483 | 52422 62344 66086 84290 96434 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1283 1492 3094 3275 4068 4387 4413 | 3518 4633 6646 6930 7648 8031 8653 |
| 4770 6517 9680 | 8735 9382 9478 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1786 2456 2642 3905 4041 4355 4921 | 0923 1457 1781 2842 2898 4379 4865 |
| 5571 6833 8835 | 7190 7384 8054 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0030 1304 2606 4777 6774 8312 9330 | 0016 1479 2624 3345 5062 6708 8618 |
| 0116 1322 2684 4788 6917 8467 9400 | 0101 1581 2634 3368 5082 6861 8804 |
| 0208 1396 2817 4809 6919 8579 9437 | 0223 1592 2835 3482 5160 7076 8896 |
| 0220 1399 2842 5208 6972 8597 9450 | 0275 1602 2959 3591 5217 7233 9090 |
| 0225 1808 2918 5279 7089 8636 9599 | 0306 1670 2990 3605 5249 7380 9114 |
| 0329 2108 3226 5513 7115 8648 9691 | 0377 1740 3081 3877 5496 7383 9339 |
| 0344 2135 3241 5742 7148 8721 9735 | 0408 1756 3089 3903 5537 7412 9406 |
| 0527 2178 3249 5976 7193 8745 9757 | 0566 2029 3111 4107 5789 7443 9492 |
| 0586 2211 3310 6133 7215 8795 9943 | 0642 2080 3124 4164 5791 7465 9507 |
| 0645 2400 3330 6141 7295 8806 9960 | 1146 2254 3146 4328 5969 7647 9823 |
| 0782 2436 3339 6306 7315 8833 | 1217 2262 3160 4365 6230 7652 |
| 0907 2479 3636 6321 7783 8939 | 1218 2264 3208 4382 6239 7942 |
| 0969 2510 3785 6449 7917 8947 | 1224 2286 3217 4549 6265 8283 |
| 0978 2542 4349 6543 8192 8985 | 1337 2392 3292 4869 6462 8285 |
| 1220 2585 4642 6626 8304 9164 | 1468 2540 3304 4926 6705 8489 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:04/03/23

| DAY - ROSA SERIES Dr No:176 | DAY - DEAR SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.100000/- 936172 | 1st Prize Rs.100000/- 152835 |
| 2nd Prize Rs.7000/- 65921 | 2nd Prize Rs.7000/- 92317 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00617 03099 19775 37997 39962 | 02898 10687 13655 26046 27685 |
| 40262 56399 58282 66632 77668 | 32122 35939 45437 60386 80929 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0879 1770 1792 1856 2466 2708 3593 | 0744 0812 1718 4345 4842 5337 5551 |
| 4734 5693 8953 | 7164 7574 7955 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| [illegible] 1566 1955 2925 2973 3477 6703 | 2700 [illegible] 4018 4511 8395 9580 |
| 7057 8455 9440 | 9639 9762 9849 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0235 2509 3522 5338 6486 7737 9153 | 0251 1835 3971 5412 6739 8123 9163 |
| 0257 2550 3582 5351 6510 7858 9233 | 0382 1866 3979 5674 6887 8158 9182 |
| 0560 2583 3584 5386 6605 7879 9275 | 0665 1954 3992 5683 6969 8189 9414 |
| 0593 2637 3847 5409 6606 8064 9395 | 0675 2037 4002 5751 6993 8232 9435 |
| 0857 2717 3908 5412 6756 8188 9402 | 0693 2580 4032 5828 7007 8450 9509 |
| 0997 2736 4204 5637 6891 8207 9524 | 0811 2585 4264 5916 7060 8459 9571 |
| 1076 2740 4421 5735 6974 8245 9745 | 0863 2689 4399 5955 7212 8485 9631 |
| 1173 2755 4434 5790 7179 8287 9790 | 0963 3212 4413 6327 7241 8491 9859 |
| 1201 2813 4809 5792 7329 8313 9816 | 1116 3265 4820 6334 7453 8626 9892 |
| 1290 2922 4882 5968 7366 8661 9916 | 1169 3290 4880 6476 7527 8723 9971 |
| 2162 3126 4892 6068 7412 8805 | 1318 3295 4974 6505 7702 8929 |
| 2268 3200 4932 6157 7430 8841 | 1377 3542 5155 6511 7969 9087 |
| 2356 3205 5019 6239 7587 8904 | 1378 3668 5190 6530 7974 9102 |
| 2374 3283 5313 6323 7652 8943 | 1532 3778 5220 6606 7975 9152 |
| 2461 3357 5315 6354 7677 9023 | 1643 3831 5283 6668 8032 9155 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:04/03/23

| DAY - THANGAM SERIES Dr No:176 | DAY - VAIRAM SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.100000/- 432689 | 1st Prize Rs.50000/- 558241 |
| 2nd Prize Rs.7000/- 78206 | 2nd Prize Rs.7000/- 42406 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08202 18371 20156 45632 47200 | 03061 36555 39033 45946 55911 |
| 57703 65093 85421 91338 93941 | 64000 67423 92220 93197 98294 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1126 2755 3061 3416 3443 4451 6692 | 0868 2337 3045 5572 6455 7081 8573 |
| 7298 7676 8120 | 9560 9779 9936 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0106 0404 2223 2360 3400 3561 3685 | 0479 3790 5485 5894 6289 7407 7830 |
| 4757 4913 8217 | 7955 8190 8580 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0080 0999 3040 5148 6363 7603 9090 | 0096 1415 2880 4173 5330 6811 8826 |
| 0104 1103 3159 5179 6364 7714 9099 | 0210 1470 2923 4331 5486 6886 9109 |
| 0110 1275 3362 5243 6403 7886 9185 | 0525 1569 2926 4352 5808 7127 9150 |
| 0433 1465 3444 5413 6533 7887 9381 | 0644 1602 3239 4409 5847 7190 9260 |
| 0434 1712 3576 5495 6542 8106 9466 | 0674 1695 3245 4447 5936 7408 9576 |
| 0501 1846 3583 5518 6628 8140 9686 | 0775 1842 3247 4492 5967 7450 9594 |
| 0563 2048 3642 5525 6672 8207 9741 | 0860 2169 3256 4520 6157 7480 9856 |
| 0645 2487 3650 5555 6838 8208 9803 | 0967 2332 3301 4550 6180 7640 9860 |
| 0660 2609 3746 5573 7010 8290 9977 | 1071 2543 3601 4674 6276 7785 9952 |
| 0691 2649 3841 5630 7023 8369 9985 | 1109 2550 3641 4754 6316 7814 9975 |
| 0783 2659 4037 5790 7084 8415 | 1184 2617 3710 4805 6494 7972 |
| 0806 2788 4202 5871 7118 8447 | 1262 2653 3805 5106 6499 8129 |
| 0863 2886 4231 5885 7159 8753 | 1282 2699 3886 5133 6530 8268 |
| 0898 2969 4308 6087 7270 8905 | 1291 2727 3898 5217 6722 8332 |
| 0916 3027 4372 6314 7593 8931 | 1370 2804 3920 5240 6744 8648 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:04/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:176 | DAY - MANI SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.50000/- 762737 | 1st Prize Rs.50000/- 497891 |
| 2nd Prize Rs.7000/- 64859 | 2nd Prize Rs.7000/- 81513 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02140 21132 28165 41867 45475 | 10607 16022 17754 21998 22392 |
| 46944 76773 79610 86118 89872 | 25866 45320 49099 51421 87616 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2594 2840 4242 4922 6157 6651 7073 | 0759 1371 1488 3320 6235 7802 8632 |
| 7422 7825 8862 | 8741 9531 9962 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0631 2011 2436 3267 5639 7803 7805 | 4395 4681 5020 5463 6956 7035 7106 |
| 8877 9013 9337 | 8072 8364 8509 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0162 1675 3415 4503 5721 7357 8949 | 0191 2350 4118 5454 6507 7445 9493 |
| 0229 1816 3563 4552 5739 7406 8986 | 0203 2398 4303 5459 6579 7829 9526 |
| 0309 1968 3584 4600 5782 7492 9009 | 0318 2406 4345 5467 6691 7865 9529 |
| 0368 2164 3634 4624 5936 7651 9116 | 0409 2588 4383 5743 6705 7969 9535 |
| 0442 2451 3681 4633 5943 7675 9156 | 0502 2598 4467 5763 6786 8294 9649 |
| 0684 2492 3725 4677 6012 7718 9244 | 0576 2624 4813 5838 6791 8342 9709 |
| 0783 2504 3737 4766 6132 7974 9544 | 0582 3008 4825 5918 7047 8372 9777 |
| 0786 2577 3806 4861 6279 8143 9557 | 0692 3020 4857 5970 7051 8406 9823 |
| 1178 2598 3933 4868 6342 8188 9757 | 1024 3169 4865 6049 7104 8420 9837 |
| 1188 2637 4055 4887 6371 8242 9784 | 1039 3316 5025 6098 7221 8427 9844 |
| 1282 2650 4060 4924 6712 8259 | 1105 3662 5120 6108 7235 8555 |
| 1315 2684 4070 5103 6904 8274 | 1423 3694 5270 6138 7246 8863 |
| 1390 2721 4314 5407 6922 8348 | 2130 3710 5285 6223 7313 9150 |
| 1478 3062 4364 5514 7221 8736 | 2218 3896 5316 6327 7357 9160 |
| 1595 3192 4401 5571 7251 8853 | 2239 4071 5338 6402 7369 9474 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:04/03/23

| DAY - KUMARAN SERIES Dr No:176 | DAY - VISHNU SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.50000/- 925923 | 1st Prize Rs.50000/- 234437 |
| 2nd Prize Rs.7000/- 37122 | 2nd Prize Rs.7000/- 72740 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18436 32288 39090 48891 52218 | 12021 20277 21670 36893 43118 |
| 54535 73166 73263 85762 96763 | 50200 53081 68346 73150 95617 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1168 3479 4146 5130 6074 6258 7565 | 0668 0695 0990 1092 1719 2176 4001 |
| 9340 9422 9452 | 5532 8666 9014 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0024 0485 0548 1674 2230 4506 5844 | 1420 3231 3465 3639 4692 5356 6181 |
| 6606 7441 7930 | 6451 8196 9058 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0153 1561 3150 4907 6264 7289 9057 | 0228 1841 3203 4528 5527 7100 8800 |
| 0239 1598 3172 5032 6300 7342 9249 | 0300 1854 3223 4643 5547 7204 9026 |
| 0329 1913 3234 5091 6385 7546 9302 | 0338 1936 3426 4742 5568 7264 9229 |
| 0345 1927 3557 5105 6386 7663 9399 | 0382 2164 3474 4786 5690 7400 9315 |
| 0379 1948 3754 5134 6395 7720 9489 | 0450 2520 3590 4805 5822 7652 9458 |
| 0621 2023 3958 5195 6546 8010 9550 | 0499 2783 3629 4815 5888 7685 9516 |
| 0640 2181 4076 5314 6612 8106 9615 | 0515 2890 3757 4826 5968 7917 9811 |
| 0694 2287 4115 5351 6673 8297 9664 | 0591 2999 3892 4866 6097 7955 9854 |
| 0811 2432 4224 5377 6764 8398 9909 | 0748 3014 3968 4887 6351 8134 9857 |
| 0912 2497 4357 5454 6799 8478 9943 | 0954 3042 4076 4944 6633 8201 9983 |
| 1121 2522 4385 5497 6848 8587 | 1173 3045 4085 5182 6824 8360 |
| 1222 2916 4426 5743 6852 8661 | 1189 3105 4127 5279 6832 8488 |
| 1250 2955 4520 5840 7095 8743 | 1589 3134 4141 5317 6909 8525 |
| 1403 3035 4802 6071 7136 8880 | 1666 3144 4213 5405 6958 8679 |
| 1556 3051 4875 6084 7263 8910 | 1671 3156 4512 5453 7058 8762 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:04/03/23

| SWARNALAXMI SERIES Dr No:176 | DAY - LION SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.50000/- 351328 | 1st Prize Rs.50000/- 859915 |
| 2nd Prize Rs.7000/- 62407 | 2nd Prize Rs.7000/- 94851 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16544 27112 38245 38730 49646 | 15240 15861 26293 26965 37321 |
| 51444 62993 73188 84329 95325 | 37868 48579 59277 61165 83378 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0141 0324 1464 2962 3588 5343 7479 | 2677 2681 3349 4540 4902 5774 6276 |
| 7889 8320 8732 | 7032 7595 8345 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0161 2336 3070 3577 4424 4999 5368 | 0002 2998 3485 4531 4762 4961 5725 |
| 7219 9022 9957 | 6145 7337 9546 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0228 1407 3005 4305 6628 7816 9256 | 0078 2237 3490 4503 5883 7403 8496 |
| 0246 1620 3023 4415 6842 7831 9257 | 0304 2314 3506 4630 5890 7405 8588 |
| 0279 1824 3190 4449 6858 7924 9394 | 0324 2482 3511 4693 5910 7458 8680 |
| 0386 1840 3226 4797 6863 8117 9737 | 0368 2494 3515 4771 6023 7657 8857 |
| 0423 1890 3314 4927 6875 8337 9869 | 0481 2531 3533 4806 6083 7717 9015 |
| 0561 2087 3321 5210 6885 8459 9873 | 0671 2547 3658 4821 6098 7795 9236 |
| 0667 2246 3322 5234 7304 8794 9893 | 0970 2699 3671 4826 6220 7970 9279 |
| 0979 2373 3371 5347 7357 8861 9977 | 1078 2749 3733 4994 6446 7971 9452 |
| 1100 2471 3430 5696 7358 8862 9991 | 1129 2812 3799 5112 6520 8093 9456 |
| 1154 2529 3458 5771 7365 8918 9997 | 1146 2888 3859 5219 6583 8132 9484 |
| 1242 2683 3459 6053 7382 8964 | 1414 2926 4035 5298 6619 8295 |
| 1357 2744 3904 6090 7591 9033 | 1720 2984 4153 5353 6906 8331 |
| 1365 2867 3918 6092 7674 9135 | 1874 3074 4168 5385 7079 8363 |
| 1374 2869 4083 6515 7750 9180 | 2169 3234 4304 5574 7294 8430 |
| 1391 2984 4221 6518 7754 9250 | 2177 3433 4379 5869 7381 8470 |

# వసంత, జోగి మధ్య కొత్త చిచ్చు!

≫ కినుక వహించిన వసంత కృష్ణప్రసాద్ ప్రత్యక్షంగాను,పరోక్షంగాను తన ప్రత్యర్ధి వర్గాలపై ఆరోపణలకు దిగారు. ఆయన గడప.గడపకు కార్యక్రమాన్ని సైతం పక్కన పెట్టి స్ధానికంగా అభివృద్ధి కార్యక్రమాలను పక్కనపెట్టి హైదారాబాద్‌కు,నందిగామకు పరిమితమయ్యారు.ఈ పరిణామాల నడుమ జోగి,వసంత వర్గాల నడుమ పలు ఆరోపణలు, ప్రత్యారోపణలు జరిగాయి.ఈ దశలో వసంత కృష్ణప్రసాద్‌ను ముఖ్యమంత్రి జగన్ పిలిపించి మాట్లాడారు.తాను సిఎం జగన్‌కు విదేయుడినని ఆయన మాటలు,ఇచ్చిన వాగ్దానం మేరకు తన పని చేసుకుని పోతానని వెల్లడించారు. గడప,గడపకు కార్యక్రమాన్ని ఆయన నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో తనకు జోగి వర్గ్గయులు ఇబ్బందులకు కలిగిస్తున్నారనే అసంతృప్తి ఆయన వ్యక్తం చేస్తూ వచ్చారు.ఈ ఆరోపణలపై జోగి రమేష్ నేరుగా స్పందించకున్నా ఆయన వర్గీయులు మాత్రం మాటకు ప్రతి మాట మాట్లాడుతున్నారు.ఈ క్రమంలో గడప.గడపకు కార్యక్రమంలో వసంత కృష్ణ ప్రసాద్ అమరావతి రాజధానిగానే ఉండాలనే డిమాండ్‌పై తనకు వ్యక్తిగతంగా వ్యతిరేకత లేదన్నారు.అయితే పార్టీ నిర్ణయాన్ని అనుసరించి తాను నడుచుకుంటానని స్పష్టం చేసారు.తనకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చింది వైఎస్ రాజశేఖరరెడ్డి అని,తనపై మైలవరంలో టిక్కెట్టు ఇచ్చింది జగన్ అని వసంత తెలిపారు.తాను ఈ విషయంలో ఆ కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు.ఎట్టి పరిస్థితుల్లో వైకాంగ్రెస్‌లో ఉంటానన్నారు. టిడిపిలోకి ఒక సారి వెళ్లి తప్పు చేసానని,మళ్లీ ఆ దిశలో ఆలోచన లేదన్నారు.పార్టీలో అంతర్గత సమస్యలు సిఎం జగనే పరిష్కరిస్తారన్నారు. ఈ నేపథ్యంలో వసంతకు.జోగి వర్గీయులకు సామాజిక మాధ్యమాల పరంగా మళ్లీ ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతుంది.

# సహకార వ్యవస్థ పటిష్టం

≫ప్రయోజనం జరుగుతుందన్నారు.ఈ కేంద్రాలతో సహకార వాణిజ్యం,అనుసంధానం కావాలన్నారు. అవినీతికి,సిఫార్సులకు ఆస్కారం లేకుండా కేంద్ర సహకార బ్యాంకుల కార్యకలపాలు జరగాలన్నారు.ఈ బ్యాంకులు నిబంధనలు పాటిస్తున్నారా?,లేదా? అన్నది చాలా ముఖ్యమన్నారు. పాలనలో సమర్ధతతో పాటుగా.అవినీతి లేకుండా ఉంటేనే,నాణ్యమైన సేవలు అందాలని పునరుద్ఘాటించారు.అలా చేయడం వలన రైతులకు,ఖాతాదారులకు మంచి జరుగుతుందన్నారు.వారికి సహకార బ్యాంకింగ్‌పై నమ్మకం పెరుగుతుందన్నారు.గత ప్రభుత్వాలు సహకార బ్యాంకింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసారన్నారు.మన ప్రభుత్వం ఆ పరిస్థితుల్లో మార్పులు తీసుకుని వచ్చిందన్నారు.పీఏసీఎస్‌లను మ్యాపింగ్ చేసి ఆ పపరిధిలోకి వచ్చే రైతు భరోసా కేంద్రాలను నిర్ణయించాలన్నారు.రైతు భరోసా కేంద్రాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాలను ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలతో నిర్వహించాలన్నారు.

సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్, డిసిసిబిలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు. మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.సహకార రంగం పునర్ వ్యవస్ధీకరణపైన,పాలవెల్లువ,రైతుభరోసా కేంద్రాల పరిధిలో మల్టీపర్పస్ కేంద్రాలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. నిర్వీర్యదశలో కడప, కర్నూలు,అనంతపురం, ఏలూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వ్యవహారంలో గతంలో లైసెన్స్‌లు కుడా రద్దయ్యే అవకాశం ఉందని అధికారులు ఇచ్చిన సమాచారాన్ని అనుగుణంగా వాటి పూర్వ అభివృద్ది జరుగుతున్న కృషిని గురించి సీఎం జగన్ అధికారులను ఆరా తీసారు.గతంలో సహకార వ్యవస్థపై సీఎం జగన్ సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో 45శాతం పీఏసీఎస్‌లు పూర్తిగా నష్టాల్లో ఉన్నాయని సీఎం జగన్‌కు వారు వివరించారు..49శాతం మండలాలకు డిసిసిబి బ్రాంచ్ నెట్‌వర్కు అనుసంధానం లేకుండా పోయిందని స్పష్టం చేసారు.తక్కువగా రుణాలు ఇవ్వడంతో పాటు మోసాలు అధికంగా జరుగుతున్నాయని అధికారులు సీఎం జగన్‌కు ఆ సందర్భంగా వివరించారు.సహకార బ్యాంకులు కేవలం పంట రుణాలకే వెల్లడవుతున్నట్లు చెప్పారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం వినియోగించుకోవడం లేదని స్పష్టం చేసారు.ఈ దశలో సీఎం జగన్మోహనరెడ్డి జోక్యం చేసుకుని గ్రామీణ ఆర్థిక వ్యవస్ధలో అత్యంత కీలకమైన సహకార రంగ వ్యవస్ధ ఇంత దారుణమైన స్ధితిలో ఉండటం సరికాదన్నారు,.ఈ వ్యవస్ధను పరిపుష్టం చేసి,సహకార వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.ఇందుకు వీలుగా పీఏసీఎస్‌ల్లో క్రెడిట్ సేవలతో పాటుగా నాన్ క్రెడిట్ సేవలుకుడా విస్తరించాలన్నారు. పీఏసీఎస్ నెట్ వర్కును మరింతగా విస్తరించాలన్నారు. ఇందుకు అనుగుణంగా మార్గాన్వేషణ జరగాల్సివుందన్నారు.ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల బోర్డుల్లో నిపుణులైన వారిని నియమించాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేయాలన్నారు.

## వారం - వర్జ్యం

**5-3-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
త్రయోదశి మ.01-55; ఆశ్లేష రా.09-29
వర్జ్యం ఉ.09-03 ల 10-49
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. రుణాలు చేయాల్సి వస్తుంది.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులుంటాయి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ధన లాభ సూచన.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణ సూచన. బంధువులను కలుస్తారు.

**సింహం:** మానసిక భయం ఉంటుంది. ఆరోగ్య సలహాలు పాటించండి.

**కన్య:** గృహ లాభం. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** ప్రతికూలతలుంటాయి. సామాన్య ధన లాభం. కుటుంబ సౌఖ్యం.

**వృశ్చికం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**ధనుస్సు:** స్త్రీల వల్ల సమస్యలు వచ్చే ఆస్కారం. చోర భయం పొంచి వుంది.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులకు సమస్యలుంటాయి.

**కుంభం:** ప్రశాంతంగా గడుస్తుంది. వ్యాపారులకు లాభదాయకం.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. అనుకున్న పనులు పూర్తవుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తిరుమలలో ఆర్టీసీకి బస్టాండు సమస్య!

## రాంభగీచా బస్టాండుకు బయటే ఆగిపోతున్న బస్సులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల-తిరుపతి మధ్య డీజిల్‌తో నడిచే బస్సులు 352వరకు, గత ఏడునెలల క్రిందట నుంచి విద్యుత్‌తో నడిచే బస్సులు 50వరకు చేరినా ప్రస్తుతం 40వరకు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నాయి. రోజుకు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుంటే ఇందులో అత్యధిక శాతం 60వేలమంది వరకు యాత్రికులు, టిటిడి ఉద్యోగులు, స్థానికులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నట్లు ఆర్టీసి వర్గాల అంచనా. ఈ నేపథ్యంలో గత ఏడాది మార్చి నెలనుంచి తిరుమలకు దేశం నలుమూలల నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వస్తున్న భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోతుండటం... అందుకు అనుగుణంగా కీలక రవాణాసౌకర్యం కల్పిస్తున్న ఆర్టీసి బస్సుల సంఖ్య ఎక్కువవడంతో తిరుమలలో బస్సులకు బస్టాండు సమస్య ఎదురవుతోంది. ప్రతి నిమిషానికి ఓ బస్సు కొండపైకి వస్తుండటంతో భక్తులను బస్టాండుకు చేర్చడంలో కొన్ని సందర్భాల్లో వంద, రెండవందల అడుగుల దూరంలోనే బస్సులు ఆగిపోతున్నాయి. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో తిరుమలలో యాత్రికుల సౌలభ్యంకోసం అంజనాద్రి నగర్ ప్రాంతంలో ప్రధాన బాలాజీబస్టాండు ,అదనంగా వెంకన్న ఆలయానికి సమీపంలో రాంభగీచా బస్టాండు ఉన్నాయి. తిరుమల డిపోతోబాటు చిత్తూరు జిల్లాలోని పుత్తూరు, పుంగనూరు, చిత్తూరు, మదనపల్లి, కుప్పం, శ్రీకాళహస్తి, సత్యవేడు డిపోలకు చెందిన బస్సులు తిరుమల ప్రధాన బాలాజీబస్టాండుకు చేరుతున్నాయి. ఈ బస్టాండు కొన్ని దశాబ్ధాల క్రిందట అప్పటి భక్తుల రద్దీకి తగ్గట్లు నిర్మించారు.

ఇక్కడ దిగిన భక్తులు తమకు గదుల కేటాయింపుకు సిఆర్ఓ వద్దకు కాలినడకన వెళుతుంటారు. మరీ సిఫార్సు లేఖలతో వస్తున్నభక్తులు పద్మావతి విచారణ కార్యాలయం వద్దకు కిలోమీటరుదూరం వరకు నడిచి వెళ్లడమో, ట్యాక్సీలపై ఆధారపడాల్సి వస్తోంది. మిగిలిన తిరుపతి డిపోతోబాటు అలిపిరి, మంగళం డిపోలకు చెందిన ఆర్టీసిబస్సులు, ఎలక్ట్రిక్ బస్సులు గోవిందుని ఆలయానికి సమీపంలోని రాంభగీచా బస్టాండు వరకు వస్తుంటాయి. దీంతో ఆర్టీసి బస్టాండు, రైల్వేస్టేషన్, అలిపిరి వద్ద నుంచి భక్తులు ఈబస్సుల్లో ప్రయాణిస్తున్నారు. మొత్తం మీద రోజువారీగా 50వేలమంది వరకు భక్తులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణం చేస్తున్నారనేది సమాచారం.

**పెరిగిన బస్సులతో ఇరుకుగా రాంభగీచా బస్టాండు:** తిరుమలలో దాదాపు మూడు దశాబ్ధాల క్రిందట భక్తుల సౌకర్యార్థం ఏర్పాటైన ఆలయానికి సమీపంలోని రాంభగీచా బస్టాండు నేడు పెరిగిన బస్సుల సంఖ్యతో ఇరుకుగా తయారైంది. దీనికి తగ్గట్లు ఎలక్ట్రిక్ బస్సులు 40వరకు చేరడంతో ఈ బస్సులు ఐదారు కొండపైకి బస్టాండుకు వస్తేనే సగం స్థలం ఆక్రమించేస్తున్నాయి. ఈ బస్సులకు పక్కన డీజిల్ బస్సులు కదలడం కష్టంగా మారింది.

ఇక పదివరకు ఎలక్ట్రిక్ బస్సులు బస్టాండుకు చేరితే. డీజిల్‌తో నడిచే బస్సులు మరో పదిఆగితే స్థలం సరిపోక ఇరుకుగా మారుతోంది. దీంతో ఈ బస్సులు భక్తులతో నిండిన తరువాతే తిరుపతికి కదులుతాయి. లేకుంటే తిరుపతి నుంచి కొండకు చేరిన ఈ బస్సులన్నీ కౌస్తుభం దాటిన తరువాత స్కౌట్‌గైడ్స్ నిలయం వరకే రోడ్డుపై ఆపివేయాల్సి వస్తోంది. తిరుమలలో ప్రతి స్థలం, అడుగు కూడా టిటిడికి చెందినదే.

ఇప్పుడు రాంభగీచా బస్టాండు విస్తరణ చేయాలన్నా టిటిడి అధికారుల అనుమతి, దయాదాక్షిణ్యాలపై ఆధారపడిన విషయం. ఈ బస్టాండును మరో చోటుకు మార్పుచేయాలన్నా భక్తులకు అనుకూలంగా, ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు సులభంగా తిరుపతికి దిగేలా పిఎసి 3బస్టాండు ఉంది. అయితే ప్రస్తుతం భక్తుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఈ బస్టాండును విస్తరించడానికే ఆర్టీసి అధికారులు చొరవతీసుకోవాల్సి ఉందని భక్తులు కోరుతున్నారు.



## విశాఖ శారదాపీఠానికి లక్షచండీయాగం నిర్వహణ

### శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి

**తిరుమల, మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** హరియాణా కురుక్షేత్ర మహాక్షేత్రంలో 16రోజుల పాటు లక్షచండీయాగం చక్కగా నిర్వహించామని, యావత్తు భారతదేశంలో ఇప్పటివరకు ఏ పీఠానికి దక్కని మహా అవకాశం విశాఖ శారదాపీఠానికి లభించిందని పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి తెలిపారు. అద్భుతమైన లక్షచండీ యాగం పూర్తిచేసుకుని రుషికేశ్, గంగ దర్శనం తరువాత తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి రావడం జరిగిందన్నారు. విశాఖ శారదాపీఠం రాజ శ్యామల అమ్మవారి శక్తి, శ్రీవేంకటేశ్వరస్వామి కృపతో లక్షచండీయాగం నిర్వహించే భాగ్యం కలిగిందని కృతజ్ఞతాపూర్వకంగా దర్శనంచేసుకున్నామన్నారు. టిటిడి అధికారులు చక్కటి దర్శన ఏర్పాట్లు చేశారని కొనియాడారు. శనివారం ఉదయం విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రస్వామి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆలయం వద్దకు రాగానే టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, విజిఒ బాలిరెడ్డి, పేష్కార్ శ్రీహరి పాల్గొన్నారు.



## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### - గజల్ శ్రీనివాస్

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు గాయకుడు గజల్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కొండపల్లి శాంతినగర్‌లో రేవ్‌పార్టీ

## పోలీసుల డాడిలో పట్టుబడిన 10మంది యువకులు,ముగ్గురు యువతులు, కెజి గంజాయి స్వాధీనం

**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ విజయవాడ జిల్లాలోని కొండపల్లి శాంతినగర్‌లో రేవ్‌పార్టీని కొంతమంది విద్యార్థులు నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ పార్టీపై దాడి చేసి 10మంది యువకులు,ముగ్గురు యువతులను అదపులోకి తీసుకున్నారు.వారి నుంచి సుమారు ఒక కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడిలో పట్టుబడిన విద్యా ర్థులంతా 17-18 ఏళ్లలోపు వారే. ఈ విద్యార్థులంతా ఇంటర్ చదువుతున్నట్లు సమాచారం.పట్టణానికి చెందిన ఇక ఇంటర్ విద్యార్థి సందీప్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం రాత్రి సహచర విద్యార్థులకు రేవ్ పార్టీ ఇస్తానని తెలిపాడు. పార్టీని శాంతినగర్‌లో ఏర్పాటు చేసారు.ఆ పార్టీ గందరగోళం, చిందులాటలు లాంటివి చోటు చేసుకోవడంతో సమీప ప్రజలు గత అర్ధరాత్రి దాటిన తరువాత పోలీసులకు సమాచారం అందించారు.దాంతో పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.పోలీసులను చూసి కొంత మంది యువతీ,యువకులు పారిపోయారు.10మంది యువకులు,ముగ్గురు యువతలు పట్టుపడ్డారు.వారి దగ్గర సెల్‌ఫోన్లలు, సుమారు కిలో గంజాయి, మద్యం స్వాధీనం చేసుకున్నారు.వారి నుంచి రేవ్‌పార్టీకి ఎంత మంది హాజర య్యారు? ఎవ్వరెవ్వరనే అంశాలను పోలీసులు ఆరా తీస్తున్నారు.పట్టుబడిన యువతులను వారి నుంచి తగిన పూచికత్తు తీసుకుని, కౌన్సిలింగ్ తరువాత ఇంటికి పంపించినట్లు సమాచారం. ఆ యువతులు పార్టీ సందర్భంగా వంట చేయడానికి వచ్చినట్లు పోలీసులు గుర్తించినట్లు చెబుతున్నారు.యువకుల దగ్గర పట్టుబడ్డ కాల్‌డేటా ఆధారంగా వారి,వారి పాత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు.రేవ్ పార్టీలో గంజాయి పట్టుబడిన అంశాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు.కేజీ మొత్తంలో గంజాయి లభించడాన్ని బట్టి రేవ్ పార్టీకి అసాంఘిక శక్తుల సహకారం ఉందా? అనే దిశలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలను అనుసరించి కేసు దర్యాప్తు పూర్తయ్యే వరకు యువకుల పేర్లను బయటకు వెల్లడించలేమని పోలీసులు తెలిపారు. పార్టీ ప్రదేశంలో స్వాధీనం చేసుకున్న గంజాయి విజయవాడకు చెందిన కిశోర్ అనే యువకుడిదిగా గుర్తించినట్లు ఎసిపి హనుమంతరావు తెలిపారు.దాదాపు విజయవాడ నగరంలో అంతర్భాగంగా ఉంటున్న కొండపల్లి-ఇబ్రహింపట్టణం మున్సిపాలిటీ పరిధిలో రేవ్‌పార్టీలు,ఇతర పార్టీలు అధికంగానే జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

# ప్రత్యేక హోదా ఆంధ్ర రాష్ట్ర హక్కు

## ఆమ్ ఆద్మీ రాష్ట్ర నాయకుడు ఫణిరాజ్



**విజయవాడ, మార్చి 4, ప్రభాతవార్త :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం ఆమ్ ఆద్మీ పార్టీతో మరికొన్ని పార్టీలను కలుపుకుని జాయింటు యాక్షన్ కమిటీని నియమించామని ఆమ్‌ఆద్మీ పార్టీ, ఇండియా జైహింద్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జిల్లాలో కమిటీలో ఏర్పాటుచేసి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామని, ప్రత్యేక హోదా కోసం ఈ జెఎసి ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పోరాడతామన్నారు. అనంతరం అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన అనంతరం కేంద్ర ఆర్థిక సహాయ నిమిత్తం ప్రత్యేక హోదా అన్ని జిల్లాలకు కల్పిస్తామని హామి ఇచ్చి విస్మరించారన్నారు. ప్రత్యేక హోదాపై ఏ ఒక్క రాజకీయ పార్టీ నోరు మెదపడం లేదని, ప్రత్యేక హోదా కోసం ఎందుకు పోరాడుతున్నామో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

ఆ సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు కొన్ని పార్టీలు ముందుకు వచ్చి పోరాడతామని జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడ్డాయన్నారు. జిల్లాలో కమిటీలు ఏర్పాటు చేసి అందర్నీ ఒకే తాటి మీదకు తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిసి జాతీయ సంఘం నగర మహిళా అధ్యక్షురాలు ఎం.జ్యోతి, బిఆర్‌ఎస్ నాయకులు కొణిజేటి ఆదినారాయణ, అఖిలపక్షం చైర్మన్ చింతా రాజశేఖర్, బేతు రామమోహన్, దశరథ రామిరెడ్డి, రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఎన్‌ఆర్టీ సిఇఒగా హేమలతా రాణి

**విజయవాడ, మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకురాలి (జాయింట్ డైరెక్టర్)గా హేమలతారాణి నియమితులయ్యారు.ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన సంక్షేమం వారిలో సామాజిక వికాసం, విద్యా సదుపాయాల కల్పన అమలులో ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలకు సంబంధించి హేమలతారాణి క్రియాశీలకగా వ్యవహరిస్తారు. ఆమె ఆంధ్రప్రదేశ్ ప్రవాసాంధ్ర తెలుగుసొసైటీ (ఎపిఎన్‌ఆర్‌టీ) సిఇఒగాను వ్యవహరిస్తోంది. ఆమె మూడేళ్లు ఆ పదవిలో కొనసాగుతారు.ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రంలోను, ప్రవాసాంధ్రంలోను ఎపి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది.వారికి విద్యా, వైద్య వసతులతో పాటు,వారి మహిళలకు పౌష్టికాహారం అందిస్తోంది. గిరిజనుత్పత్తులుకు మార్కెటింగ్ కల్పిస్తోంది. గిరిజనులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది. వారి సంక్షేమానికి వివిధ సంస్థల ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తోంది,గిరిజన ప్రాంతాలకు మౌలిక వసతులు అందిస్తోంది, ఆ క్రమంలోనే గిరిజనాభివృద్ధి సంస్థల్లో ఖాళీగా ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుం టుంది. ఆయా సంస్థలకు బాధ్యులను నియమిస్తుంది.

# కళ్యాణదుర్గం నియోజకవర్గానికి మహర్దశ



ఎంఒయు కుదుర్చుకున్న పత్రాలను చూపుత్ను దృశ్యం

### ఫలిస్తున్న జికె కృష్ణమూర్తి పరిశ్రమల పోరాటం

### యేడాది పూర్తి కాకుండానే ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జికె

### ఈ పరిశ్రమలతో నిరుద్యోగులకు ఉపాధి, రైతులకు సౌకర్యం

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం రెండో రోజు విశాఖపట్నం జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో అంగీకారం తెలిపింది. రెండో రోజు శనివారం పోస్‌పోల్ కంపెనీ రూ.275 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎంఒయూ కుదుర్చుకున్నారు. పోస్‌పోల్ కంపెనీ సిఈఓ కిరణ్, డైరెక్టర్ శశిధర్, ఎస్ఎస్ఆర్ఈపిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బెస్తరపల్లి కృష్ణమూర్తిలు విశాఖలో జరిగిన సమ్మిట్‌లో అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జికె కృష్ణమూర్తి మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు నేను 2022 జనవరిలో నియోజకవర్గం నిరుద్యోగులకు మాట ఇచ్చా అని ఏడాది తిరగకుండానే పరిశ్రమల స్థాపనకు అటు పెట్టుబడిదారులు, ఇటు ప్రభుత్వం ఒకే సారి తీసుకొచ్చేందుకు అవకావం దొరికిందన్నారు. ఈ పరిశ్రమల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలతోపాటు ఇక్కడ తయారయ ఏయ అగ్రికల్చర్ ప్రాడక్ట్స్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నా కల నిజమైందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ పరిశ్రమలు తీసుకురావాలని అనుకునేవాన్ని శ్రీశ్రీశ్రీ అక్కమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఆ కల నెరవేరిందన్నారు. ముందుగామొదటి దశలో రూ.275 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన ప్రతినిధులకు నియోజకవర్గంలో అధికారులు, యువత సహకారం అందిస్తే త్వరలో నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇందులో ఫుడ్ టెక్నాలజీ, మ్యాన్ ఫ్యాక్చర్ అగ్రికల్చర్, ఫుడ్ రిలేటివ్ ప్రాడక్ట్ పరిశ్రమల స్థాపనకు సహకరించిన ప్రబుత్వానికి, పెట్టుబడులు పెట్టేందుకువచ్చిన పోస్‌పోల్ కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# బిఆర్‌ఎస్ పార్టీకి బొంద పెట్టేవరకు పోరాటం!



### తిరుమలలో బిజెపినేత రాజగోపాల్‌రెడ్డి

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, నియంతపాలన, కుటుంబపాలన సాగుతోందని,బిఆర్‌ఎస్ పార్టీకి బొంద పెట్టేవరకు పోరాటం కొనసాగుతుందని బిజెపి నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఉద్ఘాటించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్‌ఎస్ గెలిచినా ఆ పార్టీలో సంతోషం లేదని, వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గెలిచారని ఆయన ఆరోపించారు. టిఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ప్రజల విశ్వాసం కోల్పోయారని, అందుకే నమ్మించడానికి బిఆర్‌ఎస్ అంటూ కొత్తడ్రామాకు కెసిఆర్ తెరలేపాడని విమర్శించారు. తెలంగాణాలో ప్రజాస్వామ్య రక్షణ మోడీ నాయకత్వంలోని బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణాలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటవుతుందని, అన్నివర్గాల ప్రజల సంతోషం, సంక్షేమం ఉంటుందన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో భారీగా నగదు చేతులు మారాయని,మద్యం దుకాణాల కేటాయింపులో తెలంగాణ సిఎం కెసిఆర్ కుమార్తె, ఎంఎల్‌సి కవిత రేపోమాపో జైలుకు పోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌పార్టీని వీడి బిజెపిలో చేరడం తెలంగాణ ప్రజల రక్షణకోసమే నన్నారు.

రాజగోపాల్‌రెడ్డి డబ్బుకు అమ్ముడుపోయాడని కెటిఆర్, రేవంత్‌రెడ్డి ఆరోపణలను ఈ సందర్భంగా గుర్తుచేసి, ఏ దేవుని వద్ద అయినాప్రమాణానికి సిద్ధమా?అని సవాల్‌విసిరారు. శ్రీవేంకటేశ్వరస్వామి సాక్షిగా 55ఏళ్ళ రాజకీయ జీవితంలో రాజకీయాల్లో తాను అమ్ముడుపోయే వ్యక్తిని కాదని అన్నారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా ఉద్యమం చేశానని, మునుగోడు ఎన్నికల్లో కెసిఆర్ వేలకోట్లు ఖర్చుపెట్టి అక్రమాలకు తెరలేపాడన్నారు. నియంతపాలన పోవాలని, కెసిఆర్‌ను ఇంటికి పంపేవరకు, బిఆర్‌ఎస్‌కు బొందపెట్టే వరకు తన పోరాటం సాగుతుందని ఆయన స్పష్టంచేశారు.

# వీధికుక్కల దాడిలో మరణించిన బాలుని కుటుంబానికి ఎఎన్‌యు ఆర్థిక సాయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 4,ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని అంబర్‌పేట 6వ నెంబర్ చౌరాస్తా వద్ద కొద్దిరోజులక్రితం జరిగిన వీధి కుక్కల దాడిలో నాలుగేళ్ళ చిన్నారి ప్రదీప్ ప్రాణాలు కోల్పోయిన ఘటన అందర్ని కంటతడి పెట్టిస్తుంది.బాలుడి తండ్రి బతుకుదెరువుకు నాలుగేళ్ళ క్రితం నిజామాబాద్ జిల్లానుండి హైదరాబాద్ వచ్చి వాచ్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తునాడు.ఈ ఘటనపై దర్శకులు రామ్‌గోపాల్‌వర్మ స్పందించిన తీరుతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కొందరు ఆచార్యులు మేము సైతం అంటూ బాలుడి కుటుంబానికి శనివారం రూ.1.10లక్షల ఆర్థిక సాయాన్ని ఉపకులపతి చేతుల మీదుగా బాలుడి కుటుంబ బ్యాంకు ఖాతాకు నగదు జమ చేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి మాట్లాడుతూ ప్రతి మనిషి మానవత్వాన్ని కలిగి ఉండాలన్నారు.ఆచార్యులు రాజశేఖర్, మధుబాబు, నాగరాజు, ఉదయ్‌కుమార్‌లు ఒక్కొక్కరూ రూ.10వేలు, ఆచార్యులు వరప్రసాద్ మూర్తి, సునతీ, హరిబాబు, సంధ్య, చెన్నారెడ్డి, సిద్దయ్య, ప్రమీలారాణి, నాగరాజు,ప్రకాశరావు, నరసారెడ్డి సోమశేఖర్ అబ్రహం లింకన్, శ్రీనివాసరెడ్డి, నాగకిషోర్‌రెడ్డి,ఒక్కొక్కరు రూ.5వేలు చొప్పున నగదుని మొత్తంగా రూ.1.10 లక్షలను ప్రదీప్‌కుటుంబానికి ఆర్థికసాయాన్ని అందించారు.రామ్‌గోపాల్ వర్మ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం చేసిన ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో తన ట్విట్టర్ ద్వారా తెలిపి అభినందించారు.

# రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి అలంకారంలో దర్శనం

**తిరుమల, మార్చి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు..... కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాల్లో రెండవరోజు శనివారం రాత్రి రుక్మిణీసమేత శ్రీకృష్ణుని అలంకారంలో తెప్పపై విహరించి భక్తులను కటాక్షించారు. నందనందనా ....మాదవా...మధుసూదనా అంటూ భక్తులు రెండు చేతులా నమస్కరించి స్వామివారి తెప్పలను వీక్షించారు.

సాయంత్రం 6గంటలకు ఉత్సవ మూర్తులు ఆలయం వద్దనుంచి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ,ఛత్రచామరలతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు.

రాత్రి 7గంటలకు తెప్పపై ఆశీనులైన ఉత్సవ మూర్తికి ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ కర్పూర హారతులు అందుకున్నారు. మూడుప్రదక్షిణలు పుష్కరిణిలో విహరించారు.ఈ తెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విజిఒ గిరిధర్, బాలిరెడ్డి, గృహస్థభక్తులు పాల్గొన్నారు.



## ఎస్వీ ఆయుర్వేద విద్యార్థినికి ఉత్తమ శోధపత్రం పురస్కారం

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లోని రాష్ట్రీయ ఆయుర్వేద సంస్థాన్ మానిత విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 23నుంచి 25వరకు జరిగిన ఆయుర్వేద ఔషదోత్పత్తి శాస్త్రానికి సంబంధించి అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో తిరుపతి ఎస్వీ ఆయుర్వేద కళాశాల విద్యార్థిని డాక్టర్ టి.సిరిగీతకు ఉత్తమశోధపత్రం పురస్కారంలభించింది ఆయుర్వేద కళాశాలలోని రసశాస్త్ర భైషజ్యకల్పన విభాగానికి చెందిన పిజిరెండో సంవత్సరం విద్యార్థిని డాక్టర్ టి,సిరిగీత ఈ సదస్సులో పాలొన్నారు. "కోవిడ్ 19 మహమ్మారి నివారణకు ఆయుర్వేద ఔషధాలు" అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించారు.ఇందులో ఆయుర్వేద ఔషధ తయారీ రంగానికి ఉజ్జ్వలమైన భవిష్యత్తు ఉందని తెలియజేశారు. ఆయుర్వేద నిష్ణాతుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.

# ముక్కంటీశుని ఆలయం శివనామస్మరణతో పునీతం



### రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి, మార్చి 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక శనిత్రయోదశిసందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తరువాత శ్రీకాళహస్తీశ్వరాలయం లో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాక ఒక్క సారిగా శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**
దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిటకిట లాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. సోమవారం సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**నిబంధనలతో చిక్కులు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు ఆలయంలో రోజుకొక నిబంధనలతో సతమతమౌతున్నారు.ఈ నేపథ్యంలో శనివారం గతంలోకన్నా కొత్త నిబంధనలు రూపుదిద్దుకున్నాయి. ముఖ్యంగా అంతరాలయ దర్శనానికి ఆంక్షలు. సెల్‌ఫోన్లు తీసుకురాకూడదనే నిబంధనలతో ఇక్కట్లు పడ్డారు. ఇక పిఆర్ఓ కార్యాలయం నుంచి కొందరు విఐపిల ముసుగులో అంతరాలయ దర్శనానికి తీసుకెళ్లటంతో భక్తుల్లో అసహనం చోటు చేసుకుంది.

# ఎపికి సిఎం జగనే బ్రాండ్ అంబాసిడర్

## వైఎస్సార్సీ రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతు నాయక్



**సచివాయలయం, మార్చి4, ప్రభాతవార్త:** ఎపి ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఈ రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ అని వైఎస్సార్సీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు మేరాజోత్ హనుమంతు నాయక్ అభివర్ణించారు. విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులను ఉద్దేశించి హనుమంతు నాయక్ శనివారం అమరావతి సచివాలయం వద్ద మాట్లాడారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎపికి బ్రాండ్ అంబాసిడర్.. ఈ భారీ పెట్టుబడులు ఆయన ఛరిష్మాతోనే వచ్చాయన్నారు. త్వరలో రాష్ట్ర ముఖచిత్రం మారబోతుందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడులు గతంలో వచ్చిన దాఖలాలు లేవన్నారు. దీని ద్వారా కొత్త పరి శ్రమలు ఏర్పాటై యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. అంబానీ, అదాని, జిందాల్, ఒబెరాయ్, జీఎంఆర్, వంటి పారి శ్రామిక ప్రముఖులు చూపుతున్న శ్రద్ధ, అందిస్తున్న సహ కారంపై ప్రశంసలు కురిపించడాన్ని తెలుగు ప్రజలంతా చూశారన్నారు. ఇంత పెద్ద ఎత్తున సదస్సు విజయవంతంగా జరిగినా టిడిపి విమర్శలు చేస్తుందని.. విశాఖ సదస్సుకు వచ్చిన పారిశ్రామిక ప్రముఖులను ఎప్పుడైనా చూశారా అని ఎద్దేవా చేశారు. సిఎం జగన్ నాయకత్వాన్ని పారిశ్రామికవేత్తలు విశ్వసిస్తున్నారని అందుకే పెట్టుబడులవరద వచ్చిందన్నారు.

రాష్ట్రంలో 146 గ్రామాల్లో బోర్లు వేయవద్దని హెచ్చరిందింది. బోర్లు వేసేందుకు నిషేదాజ్ఞలు అమలు చేయాలని కేంద్ర నీటి వనరుల విభాగం రాష్ట్రాన్ని ఆదేశించి. 10-02-2023న జి.ఓ.ఎం.హెచ్. 7 ప్రకారం రాష్ట్రంలోనిఅనంతపురం జిల్లాలో12 గ్రామాలు, చిత్తూరు జిల్లాలో 6 గ్రామాలు, శ్రీ సత్యసాయి జిల్లాలో 46 గ్రామాలు, ప్రకాశం జిల్లాలో 53, కడప జిల్లాలో 15 గ్రామాలు, పల్నాడులో 14 గ్రామాలు చేర్చారు. ఈ గ్రామాలో నీటి వనరులు భారీగా తోడేయడంతో ఈ పరిస్థితి తలె త్తింది.ఇకపోతే గ్రామీణ నీటిసరఫరా వ్యవస్థ ను పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనాఉంది.నిధుల కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గత ఏడాది జూన్‌నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ నీటి సరఫరా పనులకు బిల్లులు



నిలిపివేశారు. నీటి పథకాల నిర్వహణకు నిధులు విడుదల చేయని పరిస్థితి ఫలితంగా గుత్తేదారులు పనులను నిలిపివేశారు.పథకాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.దీంతో పల్లెగొంతు ఎండిపోయే పరి స్థితి ఏర్పడింది. దీనివల్ల గత నెలలో ప్రభుత్వం వేసవిలో నీటిసమస్య తలెత్తకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. జిల్లాల నుంచి ప్రతిపాదనలను తెప్పించుకోంది. అయినా వందల నివాస ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాల్సి వచ్చిం ది. వేలకోట్ల నిధులు బడ్జెట్‌లో కెటాయింపులుంటే ప్రయోజనం ఏముంది.నిధులు విడుదల చేయకపోతే ఎన్నివేలకోట్లు కేటాయింపుతో ఒరిగేదేముంది.అందుకే గ్రామీణ నీటిసరఫరాకు అత్యవసర నిధిని కేటాయించాల్సిన పరిస్థితి ఉంది.

# ఇంకా జలం కోసం జనం పరుగులు

**మంజుల రఘునాథ**

ఎప్పుడో దశాబ్దానికి ఒక్క సారి భారీ వర్షాలు కురిసిన రోజుల్లో మినహాయిస్తే మిగిలిన కాలమంతా మంచి నీటి కోసం రాయలసీమ వాసులకు భగీరథ ప్రయత్నం తప్పడం లేదు. నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మోక్షం ఎప్పుడు లభిస్తోందనని పల్లె వాసులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. రతనాల సీమలోని ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలు నిత్యం క్షామం, నీటి సమస్యతో సతమతమవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా కడప, అనంతపురం జిల్లాల్లో కరవు ఛాయలు ఎక్కువగా కనిపిస్తాయి. గత ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా భూగర్భజలాలు కొంత మేరకు పెరగడంతో నీటి సమస్య కొంత మేరకు తగ్గింది. గతంలో వేసవి సమయం ఆసన్నమైందంటే గ్రామీణ ప్రాంత ప్రజలు బాగా ఇబ్బంది పడేవారు. అనేక పల్లెలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేవారు. రెండేళ్లుగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పెద్దగా అవసరం రాలేదు. అయితే బోర్లు వేయాలంటే కనీసం 800 నుండి 1200 అడుగుల మేరకు డ్రిల్ చేయాల్సి ఉంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలో 1800 వందల అడుగుల మేరకు గతంలో బోర్లు వేయాల్సి వచ్చేది. ఇదే నియోజకవర్గంలోని చక్రాయపేట మండలంలో నేటికి 1400 అడుగులు పైబడి డ్రిల్ చేస్తే తప్పా నీరు పడడంలేదు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించి ఒక బోరు, మోటర్‌కు రూ.5 లక్షల మేరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. రాయలసీమ ప్రాంతంలో నిర్మించిన హంద్రీ నీవా, గాలేరి నగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టుల వల్ల నీటి లభ్యత గతం కంటే సమృద్ధిగా ఉంది. హంద్రీనీవా ప్రాజెక్టుల పనులుమాత్రం ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ నీటి సరఫరా కోసం వేల కోట్ల రూపాయల నిధులు, కేటాయింపులు చేస్తున్నాయి. బడ్జెట్‌లో ప్రజలకు ఇంటింటికి నీరు అందించేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా కనిపిస్తున్నాయి. మరో వైపు గ్రామాల్లో నీటి పథకాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారి మరమ్మతులకు వేచి చూడాల్సిన దయనీయ పరిస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా గత మూడేళ్లలో బడ్జెట్ గణాంకాలను పరిశీలిస్తే ఇంకా గ్రామాల్లో నీటి సమస్య ఉందా అన్న అనుమానులు వ్యక్తం చేసే పరిస్థితి ఉంది. అయితే వాస్తవంగా ఖర్చు చేస్తున్న నిధులను పరిశీలిస్తే దారుణంగా ఉంది. ఒక వైపు కేటాయింపులు, మరోవైపు నిధులు విడుదల కాని పరిస్థితులను, క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న అధికారులను ఇబ్బందులను పెడుతున్నాయి. రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం



జల జీవన్ మిషన్ ద్వారా భారీగా నిధులు కేటాయిస్తోంది. కేంద్రం కేటాయించే నిధులకు మ్యాచింగ్ గ్రాంట్‌గా రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం నిధులను ఖర్చు చేయాల్సి ఉంది. ప్రస్తుతం కేంద్రం జల జీవన్ మిషన్, నాబార్డు, ఫైనాన్స్ కమిషన్ నిధులను మంజూరు చేస్తోంది. ఇవి కాక ప్రపంచ బ్యాంకు నిధులు కూడా మంజూరు అవుతున్నాయి. స్టేట్ ప్లాన్ క్రింద రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక కేటాయింపులు చేస్తోంది. 2019-20 సంవత్సరానికి గ్రామీణ నీటిసరఫరాకు 982.36 కోట్లు 2020-21లో 1194 కోట్లు, 2021-22లో 2690 కోట్లు గ్రామీణ నీటి సరఫరాకు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. 2021-22లో జల జీవన్ మిషన్ పథకం కింద 3122 కోట్లు నిధులు కేటాయించారు. ఈ గణాంకాలను పరిశీలిస్తే పల్లెలో బ్రహ్మాండంగా నీటి సరఫరా చేయవచ్చునను కుంటారు. అయితే నీటికి గ్రామీణ ప్రాంతాల్లో ఆయా జిల్లాల పరిధిలోని నదుల్లో బృహత్తర నీటి పథకాలను ఏర్పాటు చేసి నీటి సరఫరా చేస్తున్నారు. కడప జిల్లాలో పెన్నా, చిత్రావతి, బాహూదా నది జలాలను వందలాది గ్రామాలకు నీటి సరఫరా చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి, జెసి నాగిరెడ్డి, శ్రీరామరెడ్డి నీటి పథకాలను చిత్రావతి, గండికోట రిజర్వాయర్ నుంచి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇవి కాకుండా భూగర్జ జలాల ఆధారంగా బోర్లు వేసి నీటి సరఫరా చేస్తున్నారు. అయితే బోర్లద్వారా కాని నదీ జలాలను కాని ప్రజలకు అవసరమైన మేరకు నీటిని సరఫరా చేయలేని పరిస్థితి నెలకోంది. పంచాయితీల్లోను, మున్సిపాల్టీల్లోను మూడు, నాలుగు గంటలు కూడా నీటిని సరఫరా చేయలేకున్నారు. ఫలితంగా ప్రజలు సొంతంగా బోర్లు వేసుకొని అవసరం తీర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నదీ జలాలను ప్రజలకు అవసరమైన మేర అందిస్తే బోర్ల మీద ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఈ పరిస్థితి లేకపోవడం వల్లె తాగునీరు, అటు వ్యవసాయం కోసం ఇష్టారాజ్యంగా సబ్‌మెర్సిబుల్ బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలను అమాంతంగా వాడేస్తున్నారు.ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రమాదఘంటికలను మోగిస్తున్నాయి. ఉదారహణకు ఉమ్మడి కడప జిల్లాలోని రాజంపేట, పెనగలూరు మండలాల్లో 800 నుంచి 1200 అడుగుల లోతున బోర్లు వేస్తేగాని నీరు పడే పరిస్థితిలేదు.అంటే గంగ పాతాళంచేరింది. పైకితీసుకురావడం భారంగా మారిపోయింది. ఈ పరిస్థితులను పరిశీలించిన కేంద్రంరాష్ట్రంలో 146 గ్రామాల్లో బోర్లు వేయవద్దని హెచ్చరిందింది. బోర్లు వేసేందుకు నిషేదాజ్ఞలు అమలు చేయాలని కేంద్ర నీటి వనరుల విభాగంరాష్ట్రాన్ని ఆదేశించి. 10-02-2023న జి.ఓ.ఎం.హెచ్. 7 ప్రకారం రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలో12 గ్రామాలు, చిత్తూరు జిల్లాలో 6 గ్రామాలు, శ్రీ సత్యసాయిజిల్లాలో 46గ్రామాలు, ప్రకాశం జిల్లాలో53,కడప జిల్లాలో 15 గ్రామాలు, పల్నాడులో 14 గ్రామాలు చేర్చారు. ఈ గ్రామాలో నీటివనరులు భారీగా తోడేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది.ఇకపోతే గ్రామీణ నీటిసరఫరా వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసం ఎంతైనాఉంది. నిధుల కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత ఏడాది జూన్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ నీటి సరఫరా పనులకు బిల్లులు నిలిపివేశారు. నీటి పథకాల నిర్వహణకు నిధులు విడుదల చేయని పరిస్థితి ఫలితంగా గుత్తేదారులు పనులను నిలిపివేశారు.పథకాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో పల్లెగొంతు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల గతనెలలో ప్రభుత్వం వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధంచేసింది.జిల్లాల నుంచి ప్రతిపాదనలను తెప్పించుకోంది.అయినా వందల నివాస ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాల్సి వచ్చిం ది. వేలకోట్ల నిధులు బడ్జెట్‌లో కెటాయింపులుంటే ప్రయోజ నం ఏముంది. నిధులు విడుదల చేయకపోతే ఎన్ని వేలకోట్లు కేటాయింపుతో ఒరిగేదిముంది.అందుకే గ్రామీణ నీటి సరఫరాకు అత్యవసర నిధిని కేటాయించాల్సిన పరిస్థితి ఉంది. ●

# ఓడినా.. గెలుపేనా!

మేఘాలయ

**ఎ.వి.వి ప్రసాద్**

ఈశాన్య ఫలితాలు బిజెపికి శుభసూచకంగానే ఉన్నాయని చెప్పవచ్చు. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ చిన్నరాష్ట్రాలే అయినా, అసెంబ్లీ సీట్లు తక్కువగా ఉన్నవే అయినా బిజెపికిమాత్రం పెద్ద ఆశలే కలిగించాయి. అదే సమయంలో ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకోనడంలో కాంగ్రెస్ వైఫల్యం కూడామరోసారి బహిర్గతమైంది. కాంగ్రెస్ ఆ వైఫల్యమే బిజెపి ఫలితాలను మెరుగుపరచడానికి చాలావరకు కారణమవుతున్నదని కూడా చెప్పవచ్చు. త్రిపురలో బిజెపి సాధించిన ఘన విజయం ఊహించినదేకానీ, మిగిలిన రెండు రాష్ట్రాలలోను గట్టెక్కగలిగినా సొంతబలం తగినంతగా పెరగకపోవడం ఆ పార్టీ నేతలను ఆలోచింపచేస్తోంది. గతంలో ఈశాన్యరాష్ట్రాలు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండేవి. అయితే మిగిలిన కాంగ్రెస్ కంచుకోటల్లో వచ్చిన మార్పే ఈశాన్యంలోను కనిపిస్తోంది. గిరిజన జనాభా,క్రైస్తవులు ఎక్కువగాఉండే ఈశాన్యరాష్ట్రాలలో కాంగ్రెస్‌కు తగినంత ఊతం లభించడానికి ఏదైతే వ్యూహం అనుసరించిందో, అదేబాటలో బిజెపి కూడా సాగడం మొదలుపెట్టింది. మిగిలిన రాష్ట్రాలలో అనుసరించే విధానం కంటె భిన్నమైన విధానం ఈశాన్య రాష్ట్రాలలో అనుసరిస్తూ మొత్తానికి ఓట్లబలం,తద్వారా సీట్ల బలం బాగా పెంచుకొని అక్కడా ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. త్రిపురలో స్థానిక 'పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర' (ఐపిఎఫ్‌టి) తో కూటమిగా ఏర్పడి బిజెపి వరుసగా రెండోసారి అధికారాన్ని చేజిక్కించుకొంది. మొత్తం 60 సీట్లుండగా, గురువారం (2,మార్చి) ప్రకటించిన ఫలితాలలో 33సీట్లు సాధించి త్రిపురలో తిరుగులేదని నిరూపించింది. ప్రద్యోత్ కిశోర్ దేవ్‌వర్మ నేతృత్వంలోని తిప్రామోథాపార్టీ (టిఎంపి) 13స్థానాలు గెలుచుకొంది. వామపక్షాలు కాంగ్రెస్ కూటమికి 14 స్థానాలు లభించాయి. జాతీయ పార్టీగా ఎదుగుతున్నానంటూ 28సీట్లలో పోటీచేసిన మమతాబెనర్జీ తృణమూల్ కాంగ్రెస్‌కు ఒక్కసీటు కూడా లభించకపోవడం ఒక విశేషమైతే, తిప్రామోథా పార్టీ ఈఎన్నికల్లో గణనీయంగా పుంజుకోవడం మరోవిశేషం.పలుఆరోపణల కారణంగా ఎన్నికలకు కొన్ని నెలల ముందు ముఖ్యమంత్రిగాఉన్న విప్లవ్‌దేవ్ వర్మను తొలగించి,ఆ స్థానంలో వివాదరహితుడైన మాణిక్ సాహాను నియమించింది. సాహాకూడా బిజెపి విజయానికి చాలా శ్రమించినా, అత్తెసరు సీట్లు మాత్రమే సాధించగలిగారు. మిత్రపక్షమైన ఐపిఎఫ్‌టితో కలిసి గత ఎన్నికల్లో 43 స్థానాలు సాధించిన బిజెపి ఈ ఎన్నికల్లో పదిసీట్లను కోల్పోయింది. గత ఎన్నికల్లో 59 సీట్లలో పోటీ చేసి ఒక్క సీటును కూడా సాధించలేకపోయిన కాంగ్రెస్ ఈసారి మూడుసీట్లను సాధించడం కొంతలో కొంత ఆపార్టీకి ఊరటకలిగించింది. 2018 ఎన్నికల్లో సొంతంగా 36 సీట్లను సాధించి అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి కూడా అదే ఫలితాన్ని సాధిస్తామని చెప్పింది కానీ,మిత్రపక్షంసాయంతో మాత్రమే అధికారం చేపట్టగలిగింది. ఈసారి మొత్తం 55 స్థానాలకు పోటీ చేయగా, వాటిలో 32 సీట్లు మాత్రమే బిజెపికి లభించాయి. ఒక్కసీటు ఐఎఫ్‌టిపికి లభించింది. మిత్రపక్షం అండలేకపోయినా అధికారంలోకి రాగల సీట్లు వచ్చినా అవి గతంలోకంటె తగ్గడం గమనించవలసిన అంశం.బిజెపి కూటమికి41.2శాతం ఓట్లు రాగా, కాంగ్రెస్ ప్లస్ లెఫ్ట్ కూటమికి 36.3 శాతం ఓట్లు లభించాయి. గట్టిపోటీ ఇచ్చిన టిఎంపికి ఓట్లశాతం 20దాటడం గమనించవలసిన అంశం. మొత్తం మీద బిజెపికి అధికారం మళ్లీ లభించినా, అసెంబ్లీలో దాదాపు పదిసీట్ల బలం తగ్గిపోవడం ఆ పార్టీనేతలలో ఆందోళన కలిగిస్తున్న విషయం. ఇక మేఘాలయలో పరిస్థితి ఇందుకు పూర్తిభిన్నంగా కనిపిస్తుంది.అక్కడి ఓటర్లు ఏపార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వకుండా హంగ్ అసెంబ్లీని సృష్టించారు. అయితే కూటమి ఏర్పడి బిజెపికి అనుకూల ఫలితం లభించే సూచనలే కనిపిస్తున్నాయి. ఒంటరిగా పోటీ చేసిన బిజెపికి లభించిన సీట్లు రెండుమాత్రమే. అసెంబ్లీలోని 60 సీట్లలో 59 సీట్లకు ఎన్నికలు జరుగగా, అధికార నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి)కి 26సీట్లు లభించాయి. గాని అధికారానికి ఆమడదూరంలోనే ఉండిపోయింది.అయితే గతఎన్నికలకంటె ఎన్‌పిపికి ఆరుసీట్లు ఎక్కువగా లభించడం గమనించవలసిన అంశం.సీట్లు పెంచుకోగలిగింది కానీ సొంతంగా అధికారంలోకివచ్చే అవకాశం పొందలేకపోయింది.ఇక్కడ ఎన్‌పిపికి బిజెపి మద్దతు లభించే అవకాశంఉంది.మరికొన్ని చిన్నపార్టీల మద్దతుతో తిరిగి సంగ్మాయే ముఖ్యమంత్రి కూడా కావచ్చు.కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఎన్నికలఫలితాల అనంతరం చేసిన ప్రకటనను చూస్తే, ఎన్‌పిపి, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకివస్తుందనే విషయం స్పష్టమవుతుంది.ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాలలో ఎక్కువ నష్టం బిజెపికి మేఘాలయలోనే జరిగినట్లు కూడా స్పష్టమవుతుంది. అయితే సంకీర్ణంలో చోటు సాధించి అధికారయోగం దక్కించుకొంటోంది. త్రిపురలో పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చిన బిజెపి నాగాలాండ్‌లో కూడా మళ్లీ అధికారం చేజిక్కించుకొంటోంది. ఎన్‌డిపిపితో కలిసి 2018లో ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లుగానే, ఈసారి కూడా అధికారంలోకి వస్తోంది. రాష్ట్రంలోని మొత్తం 60సీట్లలో బిజెపికి 12 మాత్రమే వచ్చినా, మిత్రపక్షమైన ఎన్‌డిపిపికి 25 సీట్లు రావడంతో మొత్తం 37 సీట్లతో కూటమి ప్రభుత్వం ఏర్పాటవుతోంది. అయితే కాంగ్రెస్‌కు గత ఎన్నికల్లో ఏమీ లభించనట్లే, ఈ ఎన్నికల్లో కూడా ఒక్కసీటయినా లభించకపోవడం గమనించవలసిన అంశం. ఏదిఏమైనా కొత్త సంవత్సరంలో తొలుత జరిగిన మూడు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క త్రిపుర బిజెపికి ఘనవిజయం సాధించినా, మిగిలిన రెండు రాష్ట్రాలు గట్టి దెబ్బకొట్టాయి. అయితే అధికార యోగం మాత్రం బిజెపికే లభించడం ఆపార్టీకి శుభసూచకం. రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఒక మంచి శకునం అని చెప్పవచ్చు. ●



కమలం

# ఈ జైలుకు వెళ్లిన ఖైదీలకు నరకమే!

ఎల్‌సాల్వడార్

**గన్ని మోహన్**

యుద్ధనేరాలకు పాల్పడిన ఖైదీలు, విద్రోహ చర్యలకు పాల్పడుతున్న ఖైదీలపై పాలక ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపడం సహజం. హిట్లర్, స్టాలిన్‌ల కాలంలోనే కాదు అంతకు ముందునుంచి కూడా వారిని అత్యంత క్రూరంగా హింసించి మరీ జైళ్లకు తరలించేవారు. దేశవిద్రోహక చర్యలకు పాల్పడేవారిని గ్వాటెమలా జైలుకు తరలిస్తారని అప్పట్లో ప్రముఖంగా చెపుతుంటే వింతగా అనిపించేది. అదే భారత్‌లో అయితే అండమాన్ జైలుకు పంపించాల్సిందే అని ఇప్పటికీ చెపుతుంటారు. వీటన్నింటికంటే కొత్త తరహాలో ఇపుడు మధ్య అమెరికాలోని ఒక అతిచిన్నదేశం ఎల్‌సాల్వడార్‌లో ప్రారంభించిన జైలు విధివిధానాలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. అనుమానితులుగా భావించిన వారందరినీ, ప్రభుత్వంపై కుట్రలు చేసి తిరుగుబాటుకు యత్నించేవారు, ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలున్న వారందరినీ అరెస్టు చేస్తారు. వారికి గుండుగీసి పచ్చబొట్టు వేసి, కాళ్లు,చేతులకు గొలుసులువేసి మరీ ఈ కొత్త జైలుకు తరలిస్తున్నారు. కొత్తగా నిర్మించిన ఈ జైలులో 40వేల మందికిపైగా ఖైదీలను తరలించవచ్చని ఆ దేశం చెపుతోంది, ఇటీవలే ఈ కొత్త జైలుకు రెండు వేలమంది ఖైదీలను తరలించారు. హత్యలు, ఇతర నేరాలు పెరిగిపోవడంతో అత్యవసర పరిస్థితిని విధించిన దేశ అధ్యక్షుడు నేరముఠాలతో సంబంధం ఉన్న వేలాదిమందిని చుట్టుముట్టి అరెస్టులు చేసి ఈ కొత్త జైలుకు తరలిస్తున్నారు. వేలాదిమంది చెప్పుల్లేకుండా కాళ్లకు చేతులకు గొలుసులతో ఒంటిపై పచ్చబొట్లతో నడుస్తున్న ఫోటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎల్‌సాల్వాడార్ రాజధాని సాన్‌సల్వాడార్‌కు ఆగ్నేయంగా 74 కిలోమీటర్ల దూరంలో ఉన్న టెకోలుకాలో ఈ జైలును నిర్మించారు. నేరాలను అరికట్టి, స్వేచ్ఛాయుత జీవనం కోసమే తమ కృషి అని చెపుతున్న సాల్వాడార్ పాలకులు భారీఎత్తున ఎనిమిది అతిపెద్ద భవంతులను నిర్మించారు. ఒక్కొక్క భవనంలోను 32 పెద్ద గదులు ఏర్పాటు చేసారు. ఒక్కోగది వందచరపు మీటర్ల వైశాల్యంతో ఉంటూ కనీసం వందమందిని ఈ గదిలో నిర్బంధించే వీలుంటుంది. ఖైదీలకు శిక్ష విలువ తెలియాలనో ఏమోకానీ ఒక్కోగదికి కేవలం రెండు టాయిలెట్లు, రెండుసింకులు మాత్రమే ఏర్పాటుచేసారు. అధ్యక్షుడు నాయిబ్ బుకేలే మాట్లాడుతూ ఈ జైలే వారికి కొత్తఇల్లు అని దశాబ్దాల పాటు ఇక ఇక్కడే వారుంటారని, ఇకపై వారు ఎక్కడా నేరాలు చేయలేరని వెల్లడించడంచూస్తే దేశంలో పెచ్చు మీరిపోయిన శాంతిభద్రతల కట్టడికి ఇంతకంటే మంచి మార్గం మరోటి ఉండదనే భావించినట్లు తెలుస్తోంది. ఏడుమధ్య అమెరికా దేశాల్లో అతిచిన్న దేశంగా భావిస్తున్న ఎల్ సాల్వాడార్ వాస్తవానికి వ్యవసాయాధారిత దేశం, కాఫీ ఎగుమతులు ఎక్కువ జరుగుతాయి. రానురాను సేవలరంగం కూడా వృద్ధి చెందిన ఆర్థికవృద్ధిని పెంచుతూవస్తోంది. 1990 నుంచి ఎల్‌సాల్వాడార్‌లో బయటి శక్తుల ప్రవేశం పెరిగి అంతర్యుద్ధానికి దారితీసింది. మిలిటరీ రాజకీయం కంటే పైచేయి సాధించింది. అమెరికా ఆధీనంలోని సాల్వాడార్ సాయుధ శక్తులు దశాబ్దాలపాటు అణిచి వేత పాలననే కొనసాగించాయి. ఐక్యరాజ్యసమితి 1992లో చొరవచూపించిన శాంతి ఒప్పందంతో ఎల్‌సాల్వాడార్ తిరిగిఅంతర్జాతీయ దృష్టిలో పడింది. మిలిటరీని రాజకీయ వ్యవహారాల నుంచి దూరం పెట్టడంతోనే సమస్యలు మొత్తం పరిష్కారం అయ్యాయని చెపుతుంటారు.1998లో మిచ్ ఉప్పెన, 2001లో భారీ భూకంపం రావడంతో జీవనభృతి కొరవడి నేరాలు పెరిగిపోయాయి. సామాజిక అసమానతలు పెరిగాయి.దీనితో హత్యలు, నేరాలు ఘోరాలు మితిమీరాయి. వీటన్నింటినీ కట్టడిచేసేందుకే ఇపుడు ఈకొత్తజైలు నిర్మించి నేరస్తులందరినీ ఈ జైలుకు తరలిస్తున్నారు. ఉత్తరం,తూర్పు హోండురాస్, దక్షిణంవైపున పసిఫిక్ మహాసముద్రం, వాయవ్యం వైపున గ్వాటెమాలా ప్రాంతాలు హద్దులుగా ఉన్న ఈ దేశంలో స్పానిష్ అధికారభాషగా కొనసాగుతోంది. సగానికిపైగా జనాభా రోమన్‌క్యాథలిక్కులే. అయితే బయటిశక్తుల ప్రమేయంలో విచ్ఛిన్నకర శక్తులు పెరిగిపోయి దేశంలో అంతర్గత సమస్యలను పెంచేసారు. దీనితో ఇక విధిలేకనే ఈ కొత్తతరహా వ్యూహంతో దేశ అధ్యక్షుడు బుకేలే ఈ జైలుకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. దేశంలో పెరిగిపోతున్న అరాచక శక్తులపై గత ఏడాది మార్చిలోనే అధ్యక్షుడు యుద్ధం ప్రకటించారు. ముఠాలు,కిరాయి హంతకులు, ఉగ్రనేరాలపై ఉక్కుపాదం మోపారు. వీటిలోభాగంగా అధికారులు, పోలీసులకుఅత్యవసర అధికారాలు దఖలుపరిచారు.భద్రతా బలగాలకు అనుమానం వస్తే చాలు ఈ అధికారాలతో ఎవరినైనా ఎలాంటి వారంట్‌లేకుండా అరెస్టుచేస్తారు. గత ఏడాది ప్రకటించినప్పటినుంచి ఇప్పటివరకూ 64 వేలమందిని అరెస్టుచేసినట్లు తెలుస్తోంది. ఎంఎస్13, బారియో 18 వంటి నేరముఠాలు ఈ దేశంలో వేలాది హత్యలు, దోపిడీలు, డ్రగ్స్‌సరఫరా వంటి నేరాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌లను పూర్తిగా లేకుండాచేయడంకోసమే ఎల్‌సాల్వాడార్ ప్రభుత్వం ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని తెలుస్తోంది. అయితే బుకేలే ప్రభుత్వం అమలుచేస్తున్న ఈ అణచివేత వ్యవస్థలో అమాయకులు కూడా అరెస్టు అవుతున్నట్లు మానవ హక్కుల సంస్థలు ఆరోపిస్తున్నాయి.ఎంతోమందిని క్రూరంగా, అమానుషంగా, అవమానకరంగా హింసించారని సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. అయితే ఎల్ సాల్వాడార్ దేశంలోప్రజలనుంచి మాత్రం అధ్యక్షుడు బుకేలేకు మంచి ఆదరణలభిస్తోంది. దశాబ్దాల తరబడి నలిగిపోయిన వ్యవస్థనుంచి తమను కాపాడేందుకు వచ్చిన కొత్త కార్యాచరణగా వారుపేర్కొంటున్నారు. మొత్తంగా చూస్తే ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆనాటి బ్రిటిష్ కాలంనాటి నిరంకుశ శిక్షా విధానాలు మళ్లీ ఇపుడు ఈ చిన్నదేశాల్లో అమలుకు వచ్చాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ●




ఖైదీలు ఎల్‌సాల్వడార్

# విద్యార్థుల ఊపిరితీస్తున్న ర్యాగింగ్?

**నీలం సంపత్**

ఓ ఇరవైముప్పయి ఏళ్ల క్రితం కూడా ఇంటర్మీడియేట్ స్థాయి నుండి డిగ్రీ, ప్రొఫెషనల్ డిగ్రీలైన మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలతోపాటు విశ్వవిద్యాలయాలలో నూతన విద్యార్థులను ఆహ్వానిస్తూ ఫ్రెషర్స్ పార్టీలు జరిగేవి. సదరు పార్టీలు కొత్త విద్యార్థులకు విద్యాసంస్థను దాని గొప్పతనాన్ని,ఫ్యాకల్టీ ప్రత్యేక విద్యార్హతలనూ,విశేష అనుభవాన్ని, సామర్థ్యాలను, సీనియర్లు సాధించిన విజయాలను, జూనియర్లకు తెలియచేయడం ద్వారా వారిలో ఓ ఉత్తేజాన్ని ప్రేరణగా అందించేవి. తద్వారా కొత్త విద్యాసంస్థల్లో, కొత్త వాతావరణంలో సీనియర్ విద్యార్థుల మధ్య ఎలాంటి బెరుకు లేకుండా తమ విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ విజయతీరాలకు చేరేవారు. కాలం మారింది. కార్పొరేట్ విద్యాసంస్థలు పట్టుగొడుగుల్లా పుట్టుకు రావడంతోపాటు పాశ్చాత్య నాగరికత తాలూకు విషసంస్కృతి జడలు విప్పుతూ విద్యాసంస్థల్లో ఫ్రెషర్స్ పార్టీల పేరుతో ర్యాగింగ్ ముసుగులో అత్యంత హేయమైన వికృత చేష్టలతో నూతన విద్యార్థులను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తున్న నేపథ్యంలో సున్నితమైన మనస్తత్వం గల విద్యార్థులు ఆ అవమానాలను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోని వివిధ మెడికల్, ఇంజినీరింగ్, ఇతర ఉన్నత వృత్తివిద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలలో పుంఖానుపుంఖాలుగా ర్యాగింగ్ సంఘటనలు జరిగి విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న దురదృష్టకరమైన పరిణామాన్ని పరిగణనలోకి తీసుకున్న మావన వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి 2009వ సంవత్సరంలోనే విద్యాసంస్థలలో ర్యాగింగ్‌ని ఓ అమానవీయవికృత చర్యగా గుర్తించి దానిని నిషేధిస్తూ చట్టాన్ని జారీ చేయడం గమనార్హం. సదరు చట్టాన్ని మరింత పదునుపెడుతూ 2011, 2016, 2021లలో అదనపు సవరణలను చేర్చడంబహిరంగ రహస్యమే. ఈ చట్టం ప్రకారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రత్యేక నిబంధనావళిని రూపొందించింది. దాని ప్రకారం అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు తప్పనిసరిగా చేయాల్సిందే. కళాశాల ప్రిన్సిపాల్ నేతృత్వంలో ఏర్పాటు చేసే ఈ కమిటీలో సీనియర్, జూనియర్ విద్యార్థి ప్రతినిధులతోపాటు స్థానిక పోలీసు అధికారి, తల్లిదండ్రుల ప్రతినిధులతోపాటు యన్.జి.ఓ ప్రతినిధి, స్థానిక మీడియా ప్రతినిధి, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ప్రతినిధులు సభ్యులుగా కొనసాగుతారు. విద్యాసంస్థల్లో అందరికీ కనపడే విధంగా ఈ కమిటీ సభ్యుల వివరాలు ప్రకటించాల్సి ఉంటుంది. ర్యాగింగ్ బాధితుల సౌకర్యార్థం యూ.జి.సి ఇరవైనాలుగు గంటలూ అందుబాటులో ఉండే టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌తోపాటు ఈమెయిల్‌ని సమకూర్చడం గమనార్హం.వాటితోపాటు ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులపై చట్టరీత్యా తీసుకునే చర్యల వివరాలను సైతం బహిరంగ నోటీస్ ద్వారా విద్యార్థులకు తెలియచేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా అడ్మిషన్ల సమయంలో నూతన విద్యార్థులు విద్యాసంస్థల్లోకి ప్రవేశించేటప్పుడు ఈ కమిటీ పీరియాడికల్‌గా సమావేశాలు జరుపుతూ ర్యాగింగ్ జరగకుండా విద్యార్థులకు కౌన్సిలింగ్ రూపంలో తగు చర్యలు తీసుకోవాలి. కాని ఆచరణలో ఈ చట్టస్ఫూర్తికి తిలోదకాలిస్తూ యాంటీ ర్యాగింగ్ కమిటీలు కళాశాలల్లో రికార్డులకు, గోడలకు పోస్టర్లకే పరిమితమవుతున్నాయి. అడ్మిషన్ల సమయంలో నేను ర్యాగింగ్‌కి పాల్పడను అని విద్యార్థులు ఇచ్చిన ప్రమాణ పత్రాలు కాగితాలుగానే మిగిలిపోతున్నాయి. మరోవైపు ఈ విషసంస్కృతి అనునిత్యం అనేక విద్యాసంస్థల్లో విలయతాండవం చేస్తున్నా సదరు సంఘటనల్లో నేరస్తులను గుర్తించి చట్టపరంగా ఉన్నత విద్యాశాఖ అధికారులకు, పోలీసుల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యతను విద్యాసంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు చేపట్టడం లేదు. మరోవైపు బాసర ఐఐటి లాంటి శాస్త్ర సాంకేతిక విజ్ఞాన సంస్థలో అసలు పోలీసులు క్యాంపస్‌లో ప్రవేశించడానికే వీల్లేదనే విద్యార్థుల వైఖరి కూడా ర్యాగింగ్ ఉధృతిని పెంచుతుందనే సత్యాన్ని విస్మరించరాదు. ఇలాంటి ధోరణుల ఫలితంగా దేశవ్యాప్తంగా వేలాదివిద్యాసంస్థలలో పెద్ద సంఖ్యలో ర్యాగింగ్ జరుగుతున్నా కేవలం వందల సంఖ్యలో నేరాల రిపోర్టు జరుగుతుండడం ఒక ఎత్తైతే నమోదైన కేసులు సైతం చార్జ్‌షీట్ వరకు వెళ్లకుండా రాజకీయ ఒత్తిళ్లతో, ఉన్నత విద్యాశాఖ అధికారుల ఉదాసీనతతో సాధారణ హెచ్చరికలతో రాజీవైపు మళ్లిస్తున్న వైనం ఈ సమస్యకు ఆజ్యంపోస్తోంది.



అత్యున్నత నైతిక విలువలతో,ఉక్కు క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ తమ తల్లిదండ్రుల కలలను నిజం చేసే క్రమంలో తాము ఎంపిక చేసుకున్న రంగంలో తమను తాము విజేతలుగా ఆవిష్కరించుకోవాల్సిన యువత చెడుసావాసంతో ర్యాగింగ్ పేరుతో వికృతచేష్టలకు పాల్పడుతూ తోటి విద్యార్థుల బలవన్మరణాలకు కారణంగా మారడానికి కారకులెవరు? తోటి విద్యార్థులను ప్రేమించే తత్వాన్ని అలవరచలేని విద్యాప్రణాళికవైఫల్యమా? విద్యాసంస్థల యాజమాన్యాలు,నిర్వాహకుల పర్యవేక్షణలోపమా? ప్రభుత్వాల నిర్లక్ష్యమా? వినోదం పేరుతో ర్యాగింగ్ సంఘటనలను తమచిత్రాల్లో నింపి విద్యార్థుల బుర్రలను విషతుల్యం చేస్తూ వారిని సదరు దురదృష్టకరమైన చర్యల పట్ల ఆకర్షితులయ్యేలా చేస్తున్న సినిమాలదా? సీరియళ్లదా? అశ్లీలాన్ని హింసను యువతకు అలవాటు చేస్తున్న దృశ్య,శ్రవణ మాధ్యమాలదా? సాంఘిక పర్యావరణానిదా? రాజకీయ అధికారంతో,డబ్బు అహంకారంతో ర్యాగింగ్ క్రీడకు పాల్పడుతున్న తమ పిల్లలను కట్టడి చేయలేని కొంత మంది సంపన్న వర్గాల తల్లిదండ్రులదా? ఇలా ఎందుకు జరుగుతోందనే ప్రశ్న జవాబులేని ప్రశ్నగా మిగిలిపోతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. సహనానికి, సహకారానికి, సంఘజీవనానికి, త్యాగానికీ, శాశ్వత చిరునామాగా నిలిచే యువతలో రాక్షసస్వభావాన్ని నింపుతున్న శక్తులెవరు?ర్యాగింగ్ సంఘటనలు జరిగినప్పుడు బాధితుల తల్లిదండ్రులు ఏడ్వడం సమాజం వారికి సానుభూతిని ప్రకటించినంత మాత్రాన ఈ సమస్య ఎలా పరిష్కారమవుతుంది? కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రుల, కుటుంబ సభ్యుల ఇంటర్వ్యూలతో బ్రేకింగ్ న్యూస్ ప్రసారంతో ఈ సమస్య ఎలా పరిష్కారమవుతుందో బోధపడడం లేదు. పదిహేనేళ్లుగా ర్యాగింగ్ కొనసాగుతూనే ఉంది. ఎయిమ్స్ లాంటి మెడికల్, నిట్, జేయన్‌టియు,ఐఐటి లాంటి ఇంజినీరింగ్, ఐఐయమ్ లాంటి మేనేజ్‌మెంట్ ఉన్నత వృత్తి విద్యాసంస్థల్లో సైతం ర్యాగింగ్ సంఘటనలు రిపీటెడ్‌గా కొనసాగుతున్నా వాటిని గుర్తించి రికార్డు చేసి చర్యల కోసం పైఅధికారులకు పంపకపోవడానికి ప్రధాన కారణం తమ విద్యాసంస్థల ఇమేజ్‌తగ్గి అడ్మిషన్లు రావనే భయమని చెప్పక తప్పదు.ర్యాగింగ్ ఆకృత్యాలను ఉన్నత విద్యాశాఖ వెన్నుదన్నుతో విద్యాసంస్థలు కప్పిపుచ్చుకోగలగడానికి కారణం అవన్నీ డబ్బున్నవాళ్ల యాజమాన్యంలో కొనసాగడం. ప్రభుత్వాలకు,యాజమాన్యాలకు మధ్యవున్న ప్రత్యేక సంబంధం. ఈ క్రమంలో నిన్నటికి నిన్న ఓ ఇంజినీరింగ్ కళాశాలలో ఓ విద్యార్థిపై మరోవిద్యార్థి మిత్రబృందంతో అత్యంత అమానవీయంగా ర్యాగింగ్ చేసిన సంఘటన సోషల్ మీడియాలో వైరలవుతున్న తర్వాత డ్యామేజ్ కంట్రోల్ చర్యల్లో భాగంగా యాజమాన్యం సదరు విద్యార్థిపై ర్యాగింగ్ కేసు పెట్టినప్పటికీ 24 గంటలు గడవకముందే బాధిత విద్యార్థి తననెవరూ ర్యాగింగ్ చేయలేదని అదంతా ఓ స్నేహపూర్వక సంవాదంలోభాగమనే ముక్తాయింపునిచ్చే మరో వీడియో సోషల్ మీడియాలో వైరలవడాన్నిబట్టి ర్యాగింగ్ భూతం మూలాలెక్కడున్నాయో సులభంగానే ఊహించవచ్చు.ఈ దేశంలోని అత్యున్నత విద్యాసంస్థల్లో కొన్ని ఆధిపత్య భావజాల ముష్కరముఠాల నేతృత్వంలో కొనసాగుతున్న అమానవీయ ర్యాగింగ్ సంఘటనలను నిరోధించాలంటే యాంటీర్యాగింగ్ చట్టాలను అన్నివిద్యాసంస్థలు ఎలాంటి రాజకీయ,అధికార ఒత్తిళ్లకు తావులేకుండా అమలుపరచాలి.అందులో భాగంగా ర్యాగింగ్ కమిటీలు,స్క్వాడ్‌లూ, సెల్‌లూ ఏర్పాటు చేయాల్సిందే. ర్యాగింగ్ నేరాన్ని భారత శిక్షాస్మృతిలో చేర్చి నాన్ బెయిలబుల్ నేరంగా పరిగణిస్తూ నేరస్తులను కఠినంగా శిక్షించాల్సిందే. అన్ని విద్యాసంస్థలలో విద్యార్థుల కదలికలను తెలుసుకోవడానికి కళా శాలల్లో లైబ్రరీ, హాస్టళ్లు, ఇతర ముఖ్యప్రదేశాలలో సిసిటివి నిఘాని ఏర్పాటుచేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై చర్యలు, శిక్షల వివరాలతో విస్తృతంగా ప్రచారం చేయాలి. విద్యాసంస్థలో జరిగే ప్రతి ర్యాగింగ్ సంఘటన యాంటీ ర్యాగింగ్ కమిటీ నోటీసులోకి తీసుకురావాల్సిన బాధ్యతను విద్యాసంస్థల నిర్వాహకులు తు.చ తప్పకుండా తీసుకురావడం ద్వారా దానిపై సమగ్రవిచారణ జరిపి నేరస్తులను శిక్షించే బాధ్యతను పోలీసు న్యాయశాఖకు అప్పగించాల్సిందే. ఉన్నత విద్యాసంస్థలు ర్యాగింగ్‌తో తమ ఇమేజ్ పాడైపోతుందనే స్వార్థంతో,ఫలితంగా అడ్మిషన్లు తగ్గిపోతాయనే భయంతో, మరోవైపు తమసంస్థ అవసరాలకోసం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతూ స్వల్ప కాలిక సస్పెన్షన్లూ,హెచ్చరికలూ,రాజీ బేరాలతో పొద్దుగడిపితే ఈ ర్యాగింగ్ రావణకాష్టం మండుతూనే ఉంటుంది. ఆ మంటల్లో ఉన్నత విద్యాభ్యాసంతో మహోన్నతమైన భవిష్యత్తును నిర్మించు కుంటామని కలలగంటూ క్యాంపస్‌లోకి వచ్చిన విద్యార్థులు మాడిమసైపోకతప్పదు. ఆ మారణహోమాన్ని ఆపడానికి ప్రభుత్వాలు, ఉన్నత విద్యాశాఖ, న్యాయవ్యవస్థ, పోలీసులు సమీకృత న్యాయాత్మక చర్యలు తీసుకోవాలి. ●

## తాతాజీకి శుభాకాంక్షలు
# తెల్పిన మాదిగ ఉద్యోగులు



**అమలాపురం టౌన్, మార్చి 04 ప్రభాతవార్త :** కల్వకొలను తాతాజీ చాంబర్ ఆఫ్ కామర్స్ అద్యక్షు లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్బంగా డా. బాబూ జగజ్జీవన్ రాం ఉద్యోగుల సంఘం సభ్యులు వారి స్వగృహం లో మర్యాదపూ ర్వకంగా కలసి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర

తరువాయి 6లో..



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## పదవ తరగతి పరీక్షలు
# పగడ్బందీగా
## నిర్వహించేందుకు చర్యలు
- డీఈఓ కమలకుమారి



**అంబాజీపేట,మార్చి 04, ప్రభాతవార్త :** ఏప్రిల్ 3 నుండి17 తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం. కమలకుమారి తెలిపారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక విలేకరులతో శనివారం ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని 111 పరీక్షా కేంద్రాలలో 374 హైస్కూళ్ల నుండి 20,987 మంది పదవ తరగతి విద్యార్థులు హాజరు కానున్నట్లు చెప్పారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు

తరువాయి 6లో..

## ఏజెన్సీలో పాఠశాలలను పరిశీలించిన
## రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి
# ప్రవీణ్ ప్రకాష్

**రంపచోడవరం మార్చి 4, ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని అన్ని పాఠశాలలలో ఒకే విధమైన సిలబస్ ప్రవేశపెట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు, శనివారం మారేడుమిల్లి మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, కస్తూరిబా బాలికలస్కూలు. పందిరి మామిడి కోట మండల పరిషత్ పాఠశాలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆయన తో పాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే. రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ ఈ పరిశీలన లో పాల్గొన్నారు. ముందుగా మారేడుమిల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ను పరిశీలించారు ఈ హైస్కూల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ఆరా తీశారు. ఏజెన్సీలోని విద్యార్థులకు నష్టం జరగకుండా విద్య అభివృద్ధి చేసే బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై

- మిగతా 6లో..



## ఘనంగా వెంకటేశ్వరస్వామి
# కల్యాణం

**ముత్యాలతలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గొల్లపల్లి దంపతులు**



**యానాం మార్చి 4,ప్రభాత వార్త :**
యానాం లో కొలువైన శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి కల్యాణ మహోత్సవం శనివారం వందలాదిమంది భక్తజనసందోహం మధ్య కనులపండువగా జరిగింది.చరిత్రత్మక రెడ్డిరాజుల కాలం నాటి మీసాలవెంకన్న బాలాలయం ఆవరణలో ఉదయం 9.45 నుంచి దివ్యకల్యాణ మహోత్సవం ప్రారంభమయ్యింది.

- మిగతా 6లో..



# రైతులకు సాగునీరు తక్షణమే అందించాలి
- కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ డిమాండ్

**కొత్తపేట,మార్చి 04, ప్రభాతవార్త :** కొత్తపేట పరిసర ప్రాంతాలలో కొన్నిచోట్ల సాగునీరు అందక పంట పొలాలు బీటలు వారుతున్నాయని, ప్రభుత్వం ముందుగానే గ్రహించి ప్రణాళిక చర్యలు చేపట్టకపోవడం వలన రైతులకు కష్టాలు ఏర్పడ్డాయని రాష్ట్ర రైతు టిడిపి ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ విమర్శించారు. రైతులు పడుతున్న ఇబ్బందులను పంట పొలాలను పరిశీలించాలన్న కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బండారు

తరువాయి 6లో..

## సోషల్ మీడియా వద్దు..
# వాస్తవజీవితమే ముద్దు

- మల్టీనేషనల్ కంపెనీల్లో 2300 ఉద్యోగాలు సాధించిన ఆదిత్య విద్యార్థులు
- ఎచీవర్స్ డే సమావేశంలో ఆదిత్య వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి



**గండేపల్లి మార్చి 4 (ప్రభాతవార్త) :** సోషల్ మీడియాకు దూరంగా ఉండి, వాస్తవ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని అప్పుడే జీవితం సుఖసంతోషాలతో పాటు ఉన్నతంగా తీర్చి దిద్దబడుతుందని ఎచీవర్స్ డే సమావేశంలో విద్యార్థులకు తల్లిదండ్రులకు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి సూచించారు. గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలల ప్రాంగణంలో 2022-23 విద్యా సంవత్సరంలో ఫైనల్ ఇయర్ చదువుతూ వివిధ కంపెనీ లలో ఉద్యోగాలు పొందిన 2300 మంది విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన

తరువాయి 6లో..

## టిడిపి నేత వరుపుల రాజా
# హఠాన్మరణం..

**కాకినాడ అపోలో లో చికిత్స పొందుతూ గుండెపోటు తో మృతి**



**కాకినాడ బ్యూరో, మార్చి 04, ప్రభాత వార్త:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వరుపుల రాజా (46) గుండెపోటుతో మృతి చెందారు. నిన్న తీవ్ర అస్వస్థకు గురైన వరుపుల రాజా ను కాకినాడ అపోలో ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. శనివారం రాత్రి ఆయన గుండెపోటు తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. తెలుగుదేశం ప్రభుత్వ హాయాం లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ అధ్యక్షునిగా రాజా పనిచేశారు. వరుపుల రాజా అసలు పేరు జోగిరాజు కాగా అందరూ ఆయన్ను రాజా అని పిలుస్తుంటారు. 2004 లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన రాజా గతంలో ఆఫ్కాబ్ వైస్ చైర్మన్ గా కూడా

తరువాయి 6లో..

# త్రాగునీటి ఎద్దడిపై ప్రశ్నల వర్షం
- ఎంఈఓ తీరుపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం



**అమలాపురం రూరల్, మార్చి 4, (ప్రభాతవార్త):**
వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడిపై తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలంటూ ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై ప్రజాప్రతినిధులు ప్రశ్నల వర్షం కురిపించారు. బండారులంక హైస్కూల్ కు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయుల సమాచారాన్ని ప్రజా ప్రతినిధులకు చెప్పాల్సిన అవసరం లేదన్నట్లుగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడడంతో ఆయన తీరుపై పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో ఇటు ఎంపీపీ అటు జడ్పీటీసీ ఇంకోవైపు ఎంపీడీవో లు కల్పించుకుని సమస్యకు పరిష్కారం చూపారు. అమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల పరిషత్ సర్వ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ కుడుపూడి

తరువాయి 6లో..

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**అల్లవరం, మార్చి 04, ప్రభాతవార్త** : చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండడం ద్వారా సమాజంలో వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు న్యాయ సహాయం తోబాటు సత్వర పరిష్కారం పొందగలుగుతారని అమలాపురం సీనియర్ సివిల్ జడ్జ్ కె.శైలజ అన్నారు. అల్ల వరం మండల మహిళా సమాఖ్య భవనంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జడ్జ్ శైలజ మహిళల హక్కులు, చిన్నారుల పై లైంగిక వేధింపులు, గృహహింస, ఆస్తిహక్కులు తదితర అంశాలపై డ్వాక్రా మహిళలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లుకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి.సరోవర్, తహసీల్దార్ ఎన్.ఎస్ఎస్ ప్రసాద్, ఏపీఎం సయ్యద్ హుస్సేన్, న్యాయవాదులు కేవీవీ శ్రీనివాసరావు, కళా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రదోషం అత్యంత శుభప్రదం

**కొత్తపేట మార్చి04 ప్రభాతవార్త** : మందపల్లి గ్రామం మందేశ్వర శనీశ్వర ఆలయానికి శనిత్రయోదసి (ప్రదోషం) సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో ఆలయాన్ని దర్శించి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా మాట్లాడుతూ శనివారం త్రయోదశి తిథి కలిసి రావడం చాలా విశేషమని అందులో ప్రదోష కాలంలో అభిషేకం చేసుకోవడం ద్వారా సత్వర ఫలితాలు భక్తులు పొందవచ్చని తెలిపారు మరియు ఆలయానికి అన్ని మార్గాల నుండి టిక్కెట్లు మరియు పరోక్ష సేవలు ద్వారా 4,13,878 రూ అన్నదానం ద్వారా 12777 రూ వచ్చినట్లు తెలిపారు.

## విధ్యుత్ షార్ట్ షర్క్యూట్తో తాటాకిల్లు దగ్ధం

**శంఖవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** : మండలంలోని ఉప ప్రణాళికా ప్రాంతమైన పెద మల్లాపురం గ్రామంలో విధ్యుత్ షార్ట్ షర్క్యూట్ సంభవించి ఒక తాటాకిల్లు దగ్ధం కావడంతో రెండు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... పెద మల్లాపురం గ్రామానికి చెందిన బత్తిన సింహాచలం, కండిపల్లి అచ్చియ్యమ్మ కుటుంబాలు ఒకే తాటాకింటిలో నివశిస్తున్నారు. శుక్రవారం రాత్రి సమయంలో విధ్యుత్ షార్ట్ షర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగి ఇంటికి మంటలు అంటుకున్నాయి. దీనితో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కట్టుబట్టలతో సింహాచలం, అచ్చియ్యమ్మ కుటుంబాలు బయట పడగా, ఇంటిలోని ఆహార ధాన్యాలు, నగదు, దుస్తులు, వెండి, బంగారం, టివి పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు 1లక్ష 70వేల రూపాయుల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత కుటుంబాలు వాపోయాయి. ప్రభుత్వం తమకు తక్షణమే సహాయమందించి ఆదుకోవాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.




## పదవ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు

19,084, ప్రైవేట్ విద్యార్థులు 1,883 మంది విద్యార్థులు ఉన్నారన్నారు.జిల్లా నుండి ప్రభుత్వ పాఠశాలల నుండి బాలురు 10,888, బాలికలు 10,099 మంది, ప్రైవేటు పాఠశాలల నుండి బాలురు 1062, బాలికలు 821 మంది పరీక్షకు హజరవుతారన్నారు. బీలో 61, సీలో 55 పరీక్షా కేంద్రాలను నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9.30 నిమషాలకు ప్రారంభమై మధ్యహ్నం 12.45 నిమిషాల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షకు హజరయ్యే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందుగా చేరుకోవాలన్నారు. పది పరీక్షలు జరిగే కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. విద్యార్థులు పరీక్ష రాసేందుకు వీలుగా టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. పది పరీక్షల్లో నూటికి నూరు శాతం మార్కులు సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## టిడిపి నేత వరుపుల రాజా హఠాన్మరణం..

పనిచేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా పనిచేశారు. వరుపుల రాజా రాజకీయ జీవితం తెలుగుదేశం పార్టీ తో ప్రారంభమైంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి టీడీపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.వరుపుల రాజా 1977లో జన్మించారు. రాజా 1997లో ఆంధ్రా యూనివర్శిటీలో బి.కామ్ విద్యను పూర్తి చేశారు.

**వరుపుల రాజా మృతికి టీడీపీ అధినేత చంద్రబాబు సంతాపం..**

టీడీపీ నేత, ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇన్?చార్జ్ వరుపుల రాజా మృతి పై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గుండెపోటుతో రాజా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాజా మృతి పార్టీ కి తీరని లోటని అన్నారు. రాజా కుటుంబ సభ్యులకు చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తాతాజీకి శుభాకాంక్షలు తెల్పిన మాదిగ ఉద్యోగులు

ఉపాధ్యక్షుడు శ్రీ మడికి శ్రీరాములు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి శ్రీ తెన్నేటి రాజబాబు, డా. బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు శ్రీ మడికి సత్యనారాయణ మరియు సభ్యులు శ్రీ ఉందుర్తి సతీష్, శ్రీనివాసు మొదలగువారు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఏజెన్సీలో పాఠశాలలను పరిశీలించిన రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

మొదటి పేజీ తరువాయి

ఉందని కార్యదర్శి పేర్కొన్నారు. ఏజెన్సీలోని అన్ని పాఠశాలలకు ఐటీడీఏ సింగల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా పనిచేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో సుమారు 8 లక్షల మంది ప్రైవేట్ గవర్నమెంట్ పాఠశాలలలో విద్యార్థులు కలరని అదేవిధంగా ప్రభుత్వ నిబంధన ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థులు సుమారు నాలుగు లక్షల 8వేల మంది విద్యార్థులు కలరని ఆయన అన్నారు అదేవిధంగా విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు యూనిట్ టెస్టు రాసింది లేనిది ఒక్కొక్క విద్యార్థినీ ఆయన అడిగి తెలుసుకున్నారు . అనంతరం కస్తూరిబా బాలికల స్కూల్లో పరిశీలించారు. గత సంవత్సరం జూన్ నెల నుండి ఇంగ్లీష్ సబ్జెక్ట్ కు ఉపాధ్యాయులు లేరని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి అమరావతిలోని సంబంధిత అధికారితో మాట్లాడి వెంటనే ఇంగ్లీషు సబ్జెక్టు సంబంధించిన ఉపాధ్యాయుని నియమించాలని ఆయన ఆదేశించారు. పాఠశాలలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పందిరి మామిడి కోట గ్రామంలో మండల పరిషత్ పాఠశాలను పరిశీలించారు విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలలో యూనిట్లు సరిగా నిర్వహించనందుకు అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన గుడ్లు కొద్దిగా నిల్వ ఉన్న కారణంగా కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు. జూనియర్ కళాశాల ప్రాంగణంలో నాడు నేడు పథకం ద్వారా 16 లక్షల 50 వేల రూపాయలతో నిర్మిస్తున్న మరుగుదొడ్లను విద్యాశాఖ కార్యదర్శి పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రంపచోడవరం ఏపీఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఐ శారదా దేవి జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్ సూపర్డెంట్ ఆఫ్ ఇంజినీర్ నరసింహమూర్తి. జి సి డి ఓ సూర్య కుమారి. డి వి ఇ ఓ యన్. బెన్న స్వామి ఎడబ్ల్యుఓ రామ తులసి. మండల విద్యాశాఖ అధికారులు తాతబ్బాయి దొర తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వద్దు..వాస్తవజీవితమే ముద్దు

సమావేశంలో ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ మాట్లాడుతూ విజేతలకు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ ఆర్థిక క్రమశిక్షణ అవసరమని మీ విజ్ఞానాన్ని మరింతగా పెంచుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహిచాలని సూచించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని వాస్తవ జీవితంలో జీవించాలని విద్యార్థులకు బోధించారు.ఈవిద్యాసంవత్సరానికి ఇప్పటి వరకు 100కు పైగా కంపెనీల ప్రాంగణ ఎంపికలలో (2300ం) ఉద్యోగాలు పొందారని, ఇవి ఇంకా కొనసాగుతున్నాయని, ఇప్పటి వరకు 30 లక్షలు,18.36 లక్షలు,17లక్షలు,15లక్షలు వంటి అత్యుత్తమ వార్షిక ఆదాయాలతో ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారని 10లక్షలు ఆపై వార్షిక వేతనంతో ఉద్యోగం పొందినవారు 100కు పైగా ఉన్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలనే కృతనిశ్చయంతో మా సంపూర్ణ కృషి సల్పుతున్నామని అన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నూతన టెక్నాలజీని అందిస్తూ మా పట్ల వ్యక్తిగత శ్రద్ధతో ప్రణాళికా బద్దంగా మమ్మలను తీర్చిదిద్దిన వైనం మేము ఈ రోజు మంచి కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం సాధించేలా చేసిందని అందుకు ముఖ్యంగా ఆదిత్య అధినేత డా. ఎన్. శేషారెడ్డి, వైస్ చైర్మన్ డా. ఎన్. సతీష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నామని ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.మేడపాటి శ్రీనివాసరెడ్డి, డా. డోలా సంజయ్.ఎస్, డా.ఆదిరెడ్డి రమేష్, డీన్స్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు విధ్యార్థినీ, విధ్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతిక నైపుణ్యం ప్రదర్శించడానికే స్ట్రైడ్స్-2023

### ప్రగతి చైర్మన్ పరుచూరి కృష్ణారావు






**గండేపల్లి మార్చి 4 (ప్రభాతవార్త)** : ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల సాంకేతిక ఆవిష్కరణలు "స్ట్రైడ్స్ 2023" ఘనంగా నిర్వహించారు. రెండు రోజులుగా నిర్వహి స్తున్న "స్ట్రైడ్స్ 2023" లో భాగంగా ఇ.సి.ఇ విభాగం "ఇ-జైవ్ 2023", సి.ఎస్.ఎమ్ విభాగం "ఇ-ఆరిఫ్యాక్ట్ 2023", ఐ.టి విభాగం "ఎమిట్రిక్స్ 2023", సి.ఎస్.డి విభాగం "ఇ-డాటమ్ 2023" సివిల్ విభాగం "ఎలెవెర్ 2023" ఇ.ఇ.ఇ విభాగం "ఎక్స్ 2023" మెకానికల్ విభాగం "ఎరుడైట్ 2021" సి.ఎస్.ఇ విభాగం "ఎం ప్రోజైన్ 2023" లునిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థులు యొక్క సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో ప్రయోగాత్మక పరిజ్ఞానం విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందిచడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ సందర్భంగా వివిద విభాగాల విభాగాధిపతులు మాట్లాడుతూ స్ప్రైడ్స్ 2023 లో మొత్తం 5643 మంది విద్యార్థులు రిజిష్టరు అయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం.వి.హరనాధబాబు, డైరక్టర్ డాక్టర్ ఎస్.శంభు ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఈవెంట్ కో-ఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరిచేలకు సాగు నీరు అందించేందుకు చర్యలు

### ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వరరావు

**అంబాజీపేట,మార్చి 04, ప్రభాతవార్త** : అంబాజీపేట, పి.గన్నవరం మండలాలలోని శివారు ప్రాంతంలోని వరి చేలకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకున్నామని ఇరిగేషన్ డీఈ ఎ.వెంకటేశ్వరరావు అన్నారు. మాచవరం, ఇసుకపూడి గ్రామాల్లో సాగునీరు అందని పంట భూములను ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వరరావు, జేఈ డి.సుందర్ సింగ్ లు శనివారం పరిశీలించారు. ఈ రెండు గ్రామాల్లో సాగునీరందని 100 ఎకరాలకు ఆయిల్ ఇంజన్ ద్వారా తడులు పెట్టుకునేందుకు ఎకరానికి 5 లీటర్లు చొప్పున ఆయిల్ ను కొనుగోలు చేసేందుకు అవసరమయ్యే నగదును రైతులకు పంపిణీ చేసినట్లు డీఈ, జేఈలు వివరించారు. 36 గంటల వంతుల వారీ విధానం వల్ల శివారు ప్రాంత భూములకు సాగు నీరు అందక వరి చేలు ఎండిపోతున్న కారణంగా వంతువారీ విధానాన్ని 72 గంటలు



ఇచ్చేలా కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి ఉన్నతాధికారులతో చర్చించారన్నారు. చిరతపూడి, ఇసుకపూడి, నరేంద్రపురం, మాచవరం, కుందాలపల్లి, పలివెల,అవిడి,దాకేరు ప్రాంతాలన్నింటికి సాగు నీరు అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. శివారు ప్రాంత భూములకు సాగు నీరు అందనట్లయితే ఆయా ఆ ప్రాంతాలను పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. వీరి వెంట ఇరిగేషన్ సిబ్బంది ప్రసాద్, వీఆర్వో దొర తదితరులు పాల్గొన్నారు.

## సలాది విగ్రహ మార్పు పై అభిమానుల ఆగ్రహం

**కొత్తపేట మార్చ్04 ప్రభాతవార్త** :
స్థానిక సంతోష్ నగర్ వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన దివంగత కాపు నాయకుడు సలాది స్వామి నాయుడు విగ్రహాన్ని అక్కడ నుంచి మార్చి మరో ప్రాంతం ఏర్పాటు చేయడంపై అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న సలాది అభిమానులు ఘటనా ప్రాంతానికి చేరుకుని విగ్రహాన్ని ఎవరు మార్చారు అనేదానిపై తీశారు వెంటనే విషయాన్ని పోలీసులకు సమాచారాన్ని అందించారు దీంతో ఘటన ప్రాంతాన్ని చేరుకున్న పోలీసులు విగ్రహం మార్చిన వారిని అదుపులో తీసుకున్నారు అయితే విగ్రహాన్ని తిరిగి పాత ప్రాంతంలోని ఉంచాలని అక్కడ పార్కుగా మార్పు చేయాలని అభిమానులు నిర్ణయించారు వెంటనే పాత ప్రాంతాల నుంచి కొత్త ప్రాంతంలో ఉంచిన విగ్రహాన్ని తిరిగి యధా స్థానంలో ఉంచారు దీంతో వివాదం సద్దుమణిగింది ఈ కార్యక్రమంలో సలాది స్వామి నాయుడు కుమారుల తోపాటు నాయకులు ముత్యాల వీరభద్రరావు కంఠంశెట్టి శ్రీనివాస్ సలాది చిన్ని ముద్రగడ సుబ్బారావు పేపకాయల బ్రహ్మానందం కంఠంశెట్టి చంటి పాయసం సతీష్ చోడపనీడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగావెంకటేశ్వరస్వామి కల్యాణం

ఈ సందర్భంగా కరకుదురు వాస్తవ్యులు గోపాలాచార్యులు పర్యవేక్షణలో చింతా వెంకటసుబ్బారావు కుమారుల ఆద్వర్యం లో కల్యాణం జరిగింది. కల్యాణంలో యానాం ప్రజల తరపున ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్. లక్ష్మీస్నేహ దంపతు లచే ముత్యాల తలంబ్రాలు, మంగళసూత్రములు స్వామివారికి సమర్పించారు. ఆదేవిధంగా పుదుచ్చేరి ప్రభుత్వం తరపున ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, డిప్యూటీ తహిశీల్దార్ సత్యనారాయణన్ స్వామివారికి పట్టు పీతాంబ రములు. సువర్ణయజ్ఞోపవీతము సమర్పించారు. కల్యాణంకు యానాం. పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు అధికసంఖ్యలో తరలివచ్చారు. ముత్తైదువులకు పసుపు, కుంకుమలు సమర్పించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రఘునాయగం, ఎస్సై శేరు నూకరాజు, ఇన్చార్జి మున్సిపల్ కమీషనర్ కె రామ కృష్ణ, అర్చకులు పెద్దింటి లక్ష్మణాచార్యులు, వినోదాచార్యులు, నరసింహాచార్యులు, సాయిరామకృష్ణ చార్యులు. రాజ గోపాలాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు తక్షణమే అందించాలి

సత్యానందరావు సూచన మేరకు శనివారం కొత్తపేట మండలం పలివెల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు వద్దకు వెళ్లి పంట పొలాలును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ వరి చేలలో దిగితే కాలికి మట్టి కూడా అంటని పరిస్థితి ఉందని, సాగునీరు అందక పంట పొలాల భూములు పాడి భారీ పోవటం చరిత్రలో ఎన్నడూ చూడలేదని ఆ ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవ చేశారు. సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వల్లే ఈ పరిస్థితులు దాపరిస్తున్నాయని ప్రభుత్వ పనితీరును తప్పు పట్టారు. కనీసం లాకులకు మరమ్మత్తులు చేపట్టలేని దయనీయ పరిస్థితి ప్రభుత్వం కనబరుస్తుందన్నారు. వర్షాలు అధికంగా కురిసినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా ఈ పరిస్తితి తలెత్తింది అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగునీటి ఎద్దడిపై ప్రశ్నల వర్షం

భాగ్యలక్ష్మిబాబు అధ్యక్షత వహించారు. త్రాగునీటి సమస్యపై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చినబాబు మాట్లాడుతుండగా సాకుర్రు గ్రామ సర్పంచ్ గుత్తుల చిరంజీవిరావు కల్పించుకున్నారు. తమ గ్రామంలో మంచినీటి సమస్య చాలా ఎక్కువ ఉందని, గ్రామంలోకి వెళుతుంటే ప్రజలు నిలదీస్తున్నారంటూ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అయితే ఎలా అంటూ ఏఈని ప్రశ్నించారు. మండలం నుండి ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలంటూ ఆయన డిమాండ్ చేశారు. పేరూరు, తాండవపల్లి, చిందాడగరువు, రోళ్లపాలెం గ్రామాల్లో సాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలంటూ ఏఈ రెహమాన్ కు ఎంపీపీ భాగ్యలక్ష్మి సూచించారు. సమనస లాకులు ప్రమాద భరితంగా ఉన్న పట్టించుకోవడం లేదంటూ మండల కో ఆప్షన్ సభ్యులు మొసలి స్పర్జన్ రాజు సమావేశంలో ప్రస్తావించారు. అక్కడ కొబ్బరిచెట్ల ఆదాయాన్ని ఎవరు పొందుతున్నారంటూ ఏఈని నిలదీశారు. వన్నెచింతలపూడిలో 90 డ్వాక్రా గ్రూపులు ఉంటే ఒకే ఒక్క విఓఎ ఉన్నారంటూ ఆ గ్రామ ఎంపీటీసీ పరమట నాగమణి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ పాలమూరి బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### జిల్లా విద్యాశాఖ అధికారిణి కమలకుమారి

**అంబాజీపేట, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త** : విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేకత శ్రద్ధ తీసుకోవాలని,ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా వ్యవహరించినా శాఖాపరమైన చర్యలు తప్పవని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.కమలకుమారి అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో శు క్రవారం జరిగిన ఖేలో ఇండియా కార్యక్రమంలో జరిగిన ఆపశృతిలో విద్యార్థులు తీవ్ర అస్వస్థత గురి కావడంపై విచారించేందుకు ఆమె శనివారం ఉన్నత పాఠశాలకు వచ్చారు.ఈ సందర్భంగా డీఈవో కమలకుమారి మాట్లాడుతూ ఖేలో ఇండియా కార్యక్రమంలో విద్యార్థులకు నిర్వహించాల్సిన దేహదారుడ్య పరీక్షలు పూర్తి చేసి ఆన్లైన్లో పొందుపరిచేందుకు విద్యార్థినిలను పరీక్షలో భాగంగా మండుటెండలో పరుగు పెట్టించడం దురదుష్టకరమన్నారు. పీఈటీ గర్భిణీ కావడంతో మెటర్నరీ లీవ్లోకి వెళుతున్న నేపథ్యంలో బాలికలకు రన్నింగ్ పోటీలు నిర్వహించి త్వరగా ఆన్లైన్లో నమోదు చేసేందుకు ప్రయత్నించిందన్నారు. ఇకపై ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సకాలంలో విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో కోలుకున్నారని, వారికి రెండు రోజులు పూర్తి విశ్రాంతి ఇచ్చామన్నారు. 10వ తరగతి వెళ్లే విద్యార్థులు ఎక్కువ సమయంలో ఎండలో తిరగనివ్వకుండా నియంత్రించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. డీఈఓతో పాటు జిల్లా కామన్ పరీక్షా బోర్డు కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీర హనుమంతరావు,సీఎంఓ బీవీవీ.సుబ్రహ్మణ్యం, ఎంఈఓలు జె. వెంకట కనకదుర్గ, డి. రమణశ్రీలు పాల్గొన్నారు.



## టోల్ ఫీజు వసూళ్ళు చేయడాన్ని తక్షణమే నిలుపుదల చేయాలి

**ముమ్మిడివరంమార్చి 04 ప్రభాతవార్త :** అన్నంపల్లి గ్రామం వద్ద ఏర్పాటుచేసిన టోల్గేట్ వద్ద టోల్ పీజు వసూలు చేయడం తక్షణమే ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని ఎదుర్లంక నుండి చించినాడ బ్రిడ్జ్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం అనేక సంవత్సరాలుగా జరుగుతుందని అది నేటికీ పూర్తి కాలేదని బట్నవెల్లి నుండి వై జంక్షన్ నిర్మాణ పనులు ఇంకా జరుగుతున్నాయని కామనగరువువద్ద బిడ్జినిర్మాణ పనులు పూర్తికాలేదని పాస్టర్లపూడి నుండి చించినాడ వరకు నిర్మాణ పనులు ప్రాథమిక దశలోనే ఉన్నాయని పనులు పూర్తికాకుండా టోల్ ఫీజును ప్రజలపై భారంమోపుతూ వసూలు చేయడం అన్యాయమని తక్షణం టోల్ పీజును వసూలు చేయడానికి ఆపాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది రోజురోజుకు ప్రజల పైన ఏదో రూపంలో భారాలు వేసే ప్రయత్నం తప్ప ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించే ఆలోచన లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లకు లేవన్నారు. ఎదురులంక నుండి చించినాడ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో అయిన తర్వాత మాత్రమే నామమాత్రపు టోల్గేట్ ఫీజులు వసూలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అప్పుటి వరకు టోల్గేట్ ఫీజులు వసూలు చేయడాన్ని నిలుపుదల చేయాలని లేకపోతే ప్రత్యక్ష ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్ పి వసంత్ కుమార్ సఖిలేసూర్యనారాయణ పాము బాలయ్య లతోపాటు పలువురు ఉన్నారు.

## నరసన్న సన్నిధిలో వసుధా ఫౌండేషన్ చైర్మెన్



**సఖినేటిపల్లి,మార్చి 4,ప్రభాత వార్త :** అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మి నరసింహస్వామి వారిని శ్రీ వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరా మరాజు శనివారం దర్శించుకున్నారు.వీరికి అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి , వేదాశిర్వచనం మరియు స్వామివారి చిత్రపటం, ప్రసాదములు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ,గుడిమూల సర్పంచ్ దెందుకూరి వెంకట శ్రీహరి రాజు, మాజీ సర్పంచ్ బుజ్జి రాజు, మదురాజు తదితరులు పాల్గొన్నారు.

## వీరబాబు కుటుంబానికి జనసేన భీమా చెక్కు పంపిణీ



**శంఖవరం మార్చి 4 ప్రభాతవార్త :** ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన గాబు వీరబాబు కుటుంబానికి జనసేన భీమా చెక్కును అందజేశారునియోజ కవర్గ జనసేన పార్టీ జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ (కత్తిపూడి బాబీ), జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం ,శంఖవరం మండల అధ్యక్షులు గాబు సుభాష్ వీరి సమక్షంలో జనసేన పార్టీ పిఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా వీరబాబు కుటుంబ సభ్యులకు 5లక్షల రూపాయల జనసేన భీమా చెక్కును జనసేన పార్టీ అందించడం జరిగింది సందర్భంగా బాబి మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలకు అండగానిస్తుందని దేశంలో ఏ రాజకీయ పార్టీ చేపట్టిన విధంగా జనసేన కుటుంబ సభ్యులకు క్రియాశీలక సభ్యత్వం భరోసానిస్తుందని పేర్కొన్నారు

## హై స్కూల్ లైబ్రరీకి లక్ష విరాళం



**సఖినేటిపల్లి,మార్చి 4,ప్రభాత వార్త :** మోరి శ్రీమతి జానా సుబ్బమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైబ్రరీని ఏర్పాటు చేయుటకు జగ్గన్నపేటకు చెందిన కాశిన విజయలక్ష్మి ,తన తల్లిదండ్రులు జానా ఇందిరా దేవి,శంకరయ్య(బాబురావు) జ్ఞాపకార్థం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జానా బాబ్జి,హెచ్ ఎమ్ మద్దాలి వెంకటేశ్వర రావు,ఉపాధ్యాయులు గంగా ప్రసాద్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నంపల్లి టోల్ గేట్ ప్రారంభం

**ముమ్మిడివరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** అన్నం పల్లి టోల్ ప్లాజా ను శనివారం ఉదయం 8 గంటలకు ప్రారంభించారు టోల్ ప్లాజా కాంట్రాక్ట్ సంస్థ మేనేజర్ జై హనుమంతరావు లాంఛన పాయంగా ప్రారంభించారు ఈ టోల్ ప్లాజా పరిధిలో రోడ్డు విస్తరణ పనులు ఇంకా పూర్తి కాకపోయినా ఆకస్మికంగా టోల్ ప్లాజా ప్రారంభించి టోల్ ఫీజు వసూలు చేయడం పట్ల వాహనదారులు తీవ్ర సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు 216 జాతీయ రహదారిలో గురజానాపల్లి నుండి పాసర్లపూడి వరకు 61 కిలోమీటర్ల మేర ఈ టోల్ ప్లాజా పరిధిలోకి వస్తుంది ఎప్పటి వరకు 53. 560 కిలోమీటర్ల మేర రోడ్డు ఆధునీకరణ పనులు పూర్తి అయిన ఇంకా 7.440 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు పూర్తి చేయవలసిఉంది దీనిలో అమలాపురం బైపాస్ రోడ్డు ఇంకా కొన్నిచోట్ల హైవే నుండి ఇంటర్నల్ రోడ్డుకు వెళ్లే చోట అప్రోచ్ రోడ్లు నిర్మాణం జరగవలసి ఉంది ఈ నెల ఒకటో తేదీ నుండి టోల్గేట్ వద్ద ట్రయల్ రన్ నిర్వహించి




నాలుగో తేదీ నుండి ఆకస్మికంగా ఎటువంటి సమాచారం లేకుండా టోల్ గేట్ ప్రారంభించి ఫీజు వసూలు మొదలుపెట్టారు దీంతో వాహనదారులు తీవ్రంగా విమర్శిస్తున్నారు దీనిపై టోల్గేట్ కాంట్రాక్ట్ సంస్థ మేనేజర్ హనుమంతరావు విలేకరుల వివరణ కోరగా టోల్గేట్ పరిధిలో ఇంకా పనులు పూర్తి కావలసి ఉందని మూడు నెలల్లో అవి పూర్తవుతాయని రోడ్డు పనులు పూర్తయిన మేర టోల్ ఫీజు నిర్ణయించి వసూలు చేస్తున్నామని పనులు పూర్తయిన తర్వాత రేట్లు కొంత శాతం పెరగవచ్చు అన్నారు ఈ టోల్గేట్ పరిధిలో 20 కిలోమీటర్లు ఉన్న గ్రామాల సొంత వాహనదారులు అమలాపురం ఆర్టీవో కార్యాలయంలో తమ వాహనాలను రిజిస్ట్రేషన్ చేయించుకుని ఉంటే వారు నెలకు 315 రూపాయలు చెల్లిస్తే ఎన్నిసార్లు అయినా రాకపోకలు సాగించవచ్చన్నారు.

## ఆత్రేయపురంలో ఘనంగా క్రైస్తవ మహాసభలు

• మాపాటి ఫ్రాన్సిస్ సారధ్యంలో





**ఆత్రేయపురం, మర్చి 4( ప్రభాతవార్త ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురం కాలువ రేవులో క్రీస్తుశేషులు మా పాటి వడ్డీయ్య సుమారు 60 సంవత్స రాల క్రితంనెలకొల్పిన పెంతుకోస్తు చర్చిలో మూడు రోజులపా టు మార్చి ఒకటో తేదీ నుండి మూడో తేదీ వరకు సమాచార శాఖ మాజీ జాయింట్ డైరెక్టర్, స్థానిక సంఘ కాపరి మా పాటి ఫ్రాన్సిస్ సారథ్యంలో క్రైస్తవ సభలు అత్యంత కోలాహలంగా జరిగాయి. ఈ మహాసభలలో దైవజనులు అంతర్వేది పాలెం కు చెందిన రెవరెండ్ సామ్యూల్ పిన్ని, శంకరగుప్తమునకు చెందిన రెవరెండ్ జూలియన్ విక్టర్, తాటిపాక కు చెందిన రెవరెండ్ అనిల్ కుమార్, రావులపాలెం కు చెందిన రెవరెండ్ అయిత్ మమ్మీన్ తదితరులు క్రీస్తు బోధనలు, శాంతి సందేశాలను అందించారు. అలాగే గౌరీపట్నం కు చెందిన సువార్త గాయకులు చిన్ని సవరపు ఆలపించిన ఆధ్యాత్మిక గీతాలు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. సంఘ కాపరి,మా పాటి ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలలో అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో శాంతి మాపాటీ, కృప వాత్సల్యం దివ్య తేజస్విని, మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏసుదాసు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం పెంతుకోస్తు చర్చిలో మహాసభలలో క్రైస్తవ సోదరులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సమాచార శాఖ మాజీ జాయింట్ డైరెక్టర్,సంఘ కాపరిమా పాటి ఫ్రాన్సిస్. ఆత్రేయపురం పెంతుకోస్తు చర్చి లో జరిగిన మహాసభలలో పాల్గొన్న క్రైస్తవ సోదరులు, సోదరీమణులు.

## ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందించిన వలంటీర్

**అయినవిల్లి, మార్చి 4 ( ప్రభాత వార్త ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వాలంటీర్ల వ్యవస్థ ప్రశంసలు అందుకుంటోంది. వాలంటీర్లు చేస్తున్న సేవలపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆ వ్యవస్థ పనితీరుకు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన తాజాగా ఘటన మరో ఉదాహరణగా నిలిచింది.అయినవిల్లి మండలం కె.జగన్నాథపురం గ్రామ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న ఉందుర్తి సురేష్ అనే వాలంటీర్ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. ఓ యువకుడి పింఛను ఆగిపోకూడదని ఆ గ్రామ సర్పంచ్ మేడిశెట్టి ఉషా రాణి శ్రీనివాస్ సమకూర్చిన ఖర్చులతో హైదరాబాద్ బయలుదేరి వెళ్ళిన వాలంటీర్ సురేష్ గాంధీ ఆసుపత్రిలో పేగుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతు చికిత్స పొందుతున్న చింతపట్ల దైవ ప్రసాద్ కు ఫించన్ అందజేసారు.వాలంటీరు చూపిన చొరవను పలువురు అధికారులు, స్థానికులు అభినందించారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తనకు వందల కిలోమీటర్లు



దూరం వచ్చి పింఛన్ అందించిన వాలంటీర్‌కు ఆ యువకుడు ధన్యవాదాలు తెలిపారు. పింఛన్‌కు సంబంధించి ప్రభుత్వం తాజా నిబంధనల ప్రకారం ఏ నెల పింఛన్ ఆ నెలలోనే తీసుకోవాలి. ఈ నిబంధన సెప్టెంబరు నుంచే అమల్లోకి వచ్చింది. ఇంతకు ముందు మూడునెలలు పింఛన్ ఒకేసారి తీసుకునే అవకాశం ఉండేది.

## ఇటుక బట్టీల్లో పనిచేయడానికి వచ్చి గంజాయి విక్రయం

### ముగ్గురు వెస్ట్ బెంగాల్ యువకులు అరెస్టు

**రాజమహేంద్రవరం బ్యూరో, మార్చి 04, ప్రభాత వార్త :** ఇటుక బట్టీలలో పనిచేయడానికి వచ్చి గంజాయ విక్రయాల జరుపుతున్న ముగ్గురు వెస్ట్ బెంగాల్ యువకులు పోలీసులకు చిక్కారు. అంబేద్కర్ జిల్లా కోనసీమ జిల్లా ఆలమూరు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జొన్నాడ వద్ద గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం రావడంతో రావులపాలెం సిఐ ఎన్. రజని కుమార్, ఆలమూరు ఎస్సై శివ ప్రసాద్ లు సిబ్బందితో కలసి దాడులు చేసారు. ఆ గ్రామ శివారున అక్రమముగా గంజాయి కలిగి ఉన్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 21 కేజీల గంజాయిని ఆలమూరు తహశీల్దార్ శెట్టి, జొన్నాడ వీఆర్వో వెంకటేశ్వర రావు సమక్షములో స్వాధీనం చేసుకున్నారు. ఈ ముగ్గురు వెస్ట్ బెంగాల్ రాష్ట్రం నుండి ఆలమూరు మండలంలో వివిధ



బట్టీలలో పనులు చేసుకోవడానికి వచ్చారు.అయితే అతిగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గంజాయిని ఈ ప్రాంతానికి తీసుకు వచ్చి అమ్ముతున్నట్లు పోలీసు వివరించారు.

## మినర్వా విద్యార్థుల జాతీయ భద్రత దినోత్సవం అవగాహన ర్యాలీ

**ప్రత్తిపాడు మార్చి 4 ప్రభాతవార్త :** ప్రత్తిపాడు ప్రధాన రహదారిలో సుమారు వందమంది విద్యార్థిని విద్యార్థులు , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కలిసి జాతీయ భద్రతా దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి ముందుగా మినర్వా విద్యా సంస్థల ఫౌండర్ డివిఎస్ రాజు రమేష్ మరియు చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ జాతీయ భద్రత దినోత్సవం గురించి ఆలోచించి మన బాధ్యతలు ఏమిటో తెలుసుకోవాలని తెలియజేసారు. అనంతరం మినర్వా ఎకాడమిక్ డైరెక్టర్ ఆర్.బి చౌదరి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్తిపాడు సిఐ కిషోర్ బాబు మాట్లాడుతూ మినర్వా విద్యాసంస్థల ఆధ్వర్యంలో భద్రతా



దినోత్సవాలు అగ్నిమాపక వారోత్సవాలు ప్రపంచ పర్యావరణ దినోత్సవాలు తప్పనిసరిగా నిర్వహిస్తారని, రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా మానవ తప్పిదాలు వలన జరుగుతున్నవని, వాహనదారులు అతివేగంగా నడపడం, రహదారుల మీద నడిచేవారు చూపే నిర్లక్ష్యం వంటివి ప్రమాదానికి ప్రధాన కారణాలు అవుతాయని తెలియజేసి సిబ్బందితో ర్యాలీలో పాల్గొన్నారు. ప్రతిపాడు అల్లూరి సీతారామరాజు జంక్షన్ లో మానవహారం ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మినర్వా ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఇంచార్జ్ మల్లికార్జున్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వేసవిలో మంచినీటి సమస్య లేకుండా చూడాలి

### ఎండిఓ ఎం గోవింద్

**రౌతులపూడి, మార్చి 4 ( ప్రభాతవార్త) :** వేసవిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు ఎం డి ఓ. ఎం. గోవిందు తెలిపారు. శనివారం ఆయన ఛాంబర్లో కార్యదర్శులతో సమావేశమయ్యారు. శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు మంచినీటి సమస్య పైన చర్చించారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఆదేశించారన్నారు. గ్రామాల్లో ఉన్న చేతిపంపులను తక్షణం అందుబాటులో ఉంచాలన్నారు. మరమ్మతులకు గురైన వాటిని బాగు చేయించాలన్నారు. 26 గ్రామ పంచాయతీలో 271 చేతి పంపులు ఉండగా 56 చేతిపంపులు మరమ్మతులుగా ఉన్నాయన్నారు. వాటికి మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేస్తానని కార్యదర్శులకు ఎం డి ఓ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6 నుండి 10 వరకు, సాయంత్రం మూడు నుండి ఏడు వరకు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ ఏఈ కు సూచించారు. జిఎల్ఆర్ నీటి తొట్టెలు నాసులేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, నీరు నిలవ లేకుండా చర్యలుచేపట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలోని అదనపు మోటార్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆయుష్మాన్ భారత్ లో ఈ కేవైసీ కి వచ్చిన 2329 పేర్లు మూడు రోజుల్లోగా పూర్తిచేసి నివేదిక అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ జే వెంకట్రావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీ బాల బాలాజీ స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి



**మామిడికుదురు.మార్చి04 ప్రభాతవార్త :** అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారిని హైకోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి అర్చకు స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ఎం.కె.టి.నాగవరప్రసాద్ లు న్యాయమూర్తి కి స్వామి వారి చిత్రపటం,లడ్డూ ప్రసాదాలను అందించారు. ఈకార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు కొమ్ముల సూరిబాబు,గూటం శ్రీనివాస్,మద్దాలి తిరుమల సింగరాచార్యులు,జిల్లా సీనియర్ సివిల్ జడ్జి,జూనియర్ జడ్జి,ఆర్డీఓ, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డా.అబ్బాస్ సేవలు మరువలేనివి

**మామిడికుదురు.మార్చి04 ప్రభాతవార్త :** నగరం గ్రామానికి చెందిన డా.అబ్బాస్ సేవలు మరువలేనివని కోనసీమ ఆర్.ఎం.పి.అండ్ పి.ఎం.పి.యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు కంబాల బాబూరావు, ఎం.డి.రఫీ లు పేర్కొన్నారు. ఇటీవల ఇరాక్ దేశం లోని కర్బలా పుణ్య భూమిలో గుండె పోటుతో మృతి చెందిన అబ్బాస్ కుటుంబ సభ్యులను యూనియన్ సభ్య లు శనివారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.సంఘ నాయకులు వై.త్రిమూర్తులు,ఎం.సత్యనారాయణ, జె.అప్పారావు,వై.రఘుప్రసాద్ తో పాటు యూనియన్ సభ్యులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

**సీతానగరం మార్చి 4 ప్రభాతవార్త :** మండలంలో ముగ్గళ్ల గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని తూర్పుగోదావరి జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మట్టాడి వెంకటరమణ కోరారు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న లకు సమస్య పరిష్కారం కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు వెంకటరమణ మాట్లాడుతూ తమ గ్రామంలో మంచినీటి సమస్యను తాత్కాలికంగా కాకుండా త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు సమస్య పరిష్కారం కాకపోతే మంచినీళ్ల బిందులతో రహదారిపై బైఠాయించి నిరసన చేపడుతామన్నారు ఈ కార్యక్రమంలో ముగ్గల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరల పెంపును నిరశిస్తూ సిపిఎం ధర్నా

**అమలాపురం, మార్చి4,ప్రభాతవార్త :** కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ అమలాపురంలో ధర్నా నిర్వహించారు.గృహ వినియో గానికి ఉపయోగించే ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధర రు.50, వాణిజ్య సిలెండర్ రు.350 పెంచడాన్ని సిపిఐ(ఎం) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటి తీవ్రంగా ఖండించింది.ఈ పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గడియార స్తంభం సెంటర్లో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజలు ఎక్కడికక్కడ నిరసనలు వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటి సామాన్య ప్రజలు దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని దీనిపై గ్యాస్ ధరలు రెండు నెలల వ్యవధిలో రెండు సార్లు పెంచడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. మూడేళ్ళ క్రితం వరకు రూ.417 ఉన్న డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్ ధర నేడు రూ.1155కు పెరిగిందని ప్రభుత్వం సబ్సిడీ జమలు రెండు సంవత్సరాల నుండి నిలిపి వేసిందని దుయ్యబట్టారు.ఉపాధి లేక, వేతనాలు చాలక ద్రవ్యోల్బణం పెరిగిపోతున్న నేపథ్యంలో ధరలు




నియంత్రించాల్సిన ప్రభుత్వం మూలిగే నక్కపై తాటి పండులా భారాలు మోపడం గర్హనీయమని విమర్శించారు.వంట గ్యాస్ ధరల పెంపును తక్షణం తగ్గించాలని , సబ్సిడీని పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు.పెంచిన ధర ఉపసంహరించేవరకు ఎక్కడికక్కడ నిరసనలు చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకులు కారెం వెంకటేశ్వరరావు, జి దుర్గాప్రసాద్, పి వసంతకుమార్, టి నాగవరలక్ష్మి, దైవకృప, ఈశ్వరి, అమూల్యా, రమాదేవి ,భువనేస్వేరి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం సామాజిక తనిఖీలు

**కాట్రేనికోన మార్చి4ప్రభాతవార్త:** పంచాయతి రాజ్ నందు 2021-22 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఎనర్జీ ఎస్ పనులకు సామాజిక తనిఖి చేయుటకు ఎస్.ఆర్.పి బి.ఆవులయ్య గారి నేతృత్వంలో టిం ఆదివారం రికార్డులు పరిశీలన చేసి కో ఆర్డినేషన్ మిటింగ్ నిర్వహించి సొమవారం నుండి క్షేత్ర పరిశిలన నిమిత్తం గ్రామ పంచాయతీలకు వెళ్ళెదరని ఏపీవో శ్యామ్ తెలియజేశారు 2021-22 ఆర్థిక సంవత్సరం నకు గాను మండలం నందు వేతనాల రూపంలో రూ. 5,06,64,927/- లు సామాగ్రి రూపంలో రూ.1,94,73,262/- ఖర్చు చేసియున్నామని ఆయన వివరించారు

## రథోత్సవంలో ప్రమాదానికి గురైన వారిని పరామర్శిస్తున్న వీరన్నచౌదరి



**కోరుకొండ మార్చి 4 (ప్రభాతవార్త) :** కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో రధచక్రాలు కాలిపై నుండి వెళ్లిన ఘటనలో గాయపడిన క్షతగాత్రులు కాపవరపు నాగు, కనుపూరు గ్రామానికి చెందిన క్షతగాత్రులను బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ నీరుకొండ.వీరన్న చౌదరి, కాపవరం ఎంపీటీసీ సభ్యులు కాలచర్ల నాగు, కనుబుజ్జి సూర్య చంద్రంలు పరామర్శించారు. శుక్రవారం కోరుకొండరథోత్సవంలో గాయపడిన వారిని స్థానిక ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చొరవతోరాజమహేంద్రవరం సాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. చికిత్స పొందుతున్న క్షతగాత్రులను, వారి కుటుంబాలకు శనివారం పరామర్శకు వెళ్లిన వీరన్న చౌదరి, కలచర్ల నాగు, క్షతగాత్రులకు ధైర్యం చెప్పి, కుటుంబం గురించి ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ధైర్యం చెప్పారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణం పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్, కమీషనర్



**అమలాపురం టౌన్, మార్చి 04 ప్రభాతవార్త :** అమలాపురం పురపాలక సంఘ పరిధిలో గల 10 వార్డ్ నందు 500%ఖు% వాటర్ ట్యాంక్ పనులను పరిశీలించిన అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి సత్యనారాయణ మరియు మున్సిపల్ కమిషనర్ నాయుడు మరియు ప్రజారోగ్య డి ఈ గంగ రాజు గారు, వార్డ్ కౌన్సిలర్ కొల్లాటి వెంకట దుర్గాబాయి మరియు మునిసిపల్ సిబ్బంది.

## వెంకన్న ఆలయ అభివృద్ధి పనులకు దాతల విరాళం హర్షనీయం - చైర్మన్ విరీత దేవి



**అమలాపురం టౌన్, మార్చి 04 ప్రభాతవార్త :** అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులుకు మేము మా వంతు సాయంగా చేస్తామని అమలాపురంపట్టణానికి చెందిన సత్యదేవా ఏజెన్సీస్ అధినేత వేటుకూరిసుబ్బరాజు,కృష్ణంరాజు సోదరులు 40వేలు రూపాయలు విరాళంగా ఇచ్చారు. దీనిని ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు వినియోగించాలని కోరారు. ఈ చెక్ ను శనివారం ఆలయ ధర్మకర్తల సమక్షంలో ఛైర్ పర్సన్ దూడల విరీతదేవికి అందచేసారు. అనంతరం సుబ్బరాజు కృష్ణంరాజు సోదరులకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ నిర్మాణానికి ఇలాంటి దాతల సహకారం మారువలేనిదని దాతలవల్లే అన్నీసౌకర్యాలు కల్పిస్తున్నామని. దాతలు కూడా స్వంచ్చంధంగా ముందుకు వస్తున్నారని విరీతదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోవ్వాల రాజేష్,వైకాపా యువజన అధ్యక్షులు దూడల ఫణి మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు నడింపల్లి వర్మ ,ముంగర ప్రసాద్ ఈఓ డి. సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వన్నెచింతలపూడిలో ఉచిత వైద్య శిబిరం



**అమలాపురం రూరల్, మార్చి 4, (ప్రభాత వార్త):** గ్లోబల్ ఫౌండేషన్, లయన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అమలాపురం కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఈనెల 6వ తేదీన అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామంలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలంటూ క్యాంపు కోఆర్డినేటర్ రాంబాబు కోరారు. స్థానిక క్షత్రియ కమ్యూనిటీ హాల్ ల్లో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ శిబిరంలో గుండె వ్యాధులు, నెఫ్రాలజీ, జనరల్ మెడిసిన్, ఎముకలు, గైనకాలజి, చిన్న పిల్లల వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు.అందువల్ల ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోఆర్డినేటర్ రాంబాబు సూచించారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు, ఈరోజు ఆదాయం 14 లక్షల 18 వేల 300 రూపాయలు





**ఆత్రేయపురం మర్చి 4( ప్రభాత వార్త ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కొనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. బాగా శనివారం రోజు స్వామివారికి 14 లక్షల 18 వేల 300 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆల య ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ వార్థాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకుని గౌతమి గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి క్యూలైన్లలో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజు, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, రొట్టె రాజబాబు, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది ప్రత్యేక ఏర్పాటులో సహాయ సహకారాలు అందించారు. ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు పులిహోర ప్రసాదం అందజేశారు. అలాగే ఆత్రేయపురం ఎస్ఐ సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాడపల్లి గ్రామంలో ట్రాఫిక్ ను నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతలు అదుపు చేశారు.

## ప్రభుత్వభద్రతావైఫల్యమే ప్రమాదానికి కారణం

### బర్ల బాబురావు

**కోరుకొండ మార్చి 4 ( ప్రభాతవార్త) :** కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి రథోత్సవంలో ప్రభుత్వ భద్రతానిర్లక్ష్యమే రథం కింద పడి ఇరువురు కాళ్లు నుజ్జు నుజ్జు అవ్వడానికి ప్రధాన కారణమని, తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రథోత్సవం ముందు రోజు రథం రిపేర్ చేస్తున్న కార్మికులతో తాను భద్రతాపరమైన చర్యలపై వారితో చర్చించడం జరిగిందని,వారు తెలిపిన వివరాలు ప్రకారం ప్రతీ చక్రానికి ఇద్దరం చొప్పునఉంటామని,ఆరు చక్రాలకు 12 మంది ఉంటామని కానీ రథం ఆపడం వరకు మా పనిగా ఉంటుందని,రథంకింద భక్తులు పడకుండా చూడవలసిన బాధ్యత పోలీసు వారిదని స్పష్టంగా చెప్పడం జరిగిందని తెలిపారు.కానీ ప్రమాదం జరిగిన సమయంలో రథం వద్ద పోలీసు వారు ఎవరూ లేరని ప్రజలు ప్రధానంగా ఆరోపిస్తూ ఉన్నారని తెలిపారు.దానికి నిజమనట్టుగా రథం లాగేటప్పుడు చూస్తూ ఉంటే రథం వద్ద ఎటువంటి భద్రత కనిపించలేదన్నారు. దీనికి ప్రధాన కారణం రథోత్సవంలో ప్రజలను శాసించే ప్రజాప్రతినిధులు జిల్లాఅధికారులుపాల్గొనడం వలన పోలీసు సిబ్బంది ఎక్కువ ప్రాముఖ్యత ప్రముఖులకుఇచ్చారనడంలో ఎలాంటి



సందేహం లేదని అన్నారు. దానివల్ల సామాన్య భక్తులు రథం వద్దకు వచ్చి అరటి పళ్ళు గెలలు దేవుడికి సమర్పించాలని పైకి అందిస్తూ ఉంటారు, మరొకవైపు పైనున్న అరటి గెలలు కిందకు ఇస్తూ ఉంటారు, ఈ క్రమంలో పెద్ద ఎత్తున భక్తులు రథం చుట్టూ ఉండటం జరుగుతుంది,కానీ అక్కడ పోలీస్ భద్రత లోపం స్పష్టంగా కనిపించిందని దీనివల్ల సామాన్యుడు రథం కింద పడి కాళ్లు పోగొట్టుకున్న సంఘటన దురదృష్టకరమన్నారు.తక్షణం ప్రభుత్వం స్పందించి గాయపడిన ఇరువురికి పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం చేయాలి ఎందుకంటే జీవితంలో వారు నడిచే పరిస్థితి లేదు కనుక కుటుంబాలకు ఆదరణ ఇరువురు కుటుంబాలను పెద్ద మనసుతో ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు డిమాండ్ చేశారు.

## పంచాయతీల్లో విద్యుత్ సమస్యకు నివారణ చర్యలు

### : విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు, స్తంభాలు ఏర్పాట్లు

**రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త :** రాజవొమ్మంగి మండలంలో గల ఐదు పంచాయతీలలో విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ దృష్టికి సమస్యలను ప్రజలు తేవడంపై విద్యుత్ అధికారులు ఆ సమస్యలను ఇరువురు చెప్పడంతో స్పందించారు. మారేడుబాక పంచాయతీలో గల మారేడుబాక, , మంగంపాడు, వంచంగి, జి. కొత్తపల్లి, రత్నాలపేట గ్రామాలు, చికిలింత పంచాయతీలో గల కరుదేవుపాలెం, చికిలింత, దుర్గానగర్, వాతంగి పంచాయతీలో కొమరాపురం గ్రామాల్లో 33 విద్యుత్ స్తంభాలకు సమస్య ఉన్న చోట గుర్తించి ఏర్పాటు చేశామని రాజవొమ్మంగి జూనియర్ ఇంజనీర్ సురేష్ కుమార్ తెలిపారు. శనివారం అమీనాదాబాద్ పంచాయతీ, అమీనాబాద్ కాలనీ గ్రామంలో రెండు విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు, 8 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారని సర్పంచ్ కించు. వెంకటలక్ష్మి తెలిపారు. చాలాకాలంగా ఈ సమస్య ఉందని నేటికి పరిష్కారమైందని సర్పంచ్ వెంకటలక్ష్మి



అన్నారు. వాతంగిలో కూడా ట్రాన్స్ పార్మర్లు ఏర్పాటు చేస్తామని సురేష్ కుమార్ అన్నారు. తమ సిబ్బంది ఎల్.ఐ వెంకట్రావు, సచివాలయాల గ్రేడ్ - 2 లైన్ మెన్లు బీరబోయిన వరప్రసాద్, కన్నపు. రాజులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటులో కృషి చేశారని సురేష్ కుమార్ అభినందించారు.



## అన్నవరం ఇన్ చార్జ్ ఈఓ గా ఆజాద్

**అన్నవరం మార్చి 4(ప్రభాతవార్త)** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానం ఇన్ చార్జ్ ఈఓ గా భాద్యతలు చేపట్టిన ఎస్ చంద్రశేఖర్ ఆజాద్.ప్రస్తుతం ఈఓ గా విధులు నిర్వహిస్తున్న ఎన్వీ సత్యనారాయణ మూర్తి తల్లి మరణం తో 15 రోజులు సెలవు పై వెళ్లారు. జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ ఆర్ జెసి గా విధులు నిర్వహిస్తున్నా ఆజాద్ ను ఇన్ చార్జ్ ఈఓ గా ప్రభుత్వం నియమించింది. భాద్యతలు స్వీకరించిన అనంతరం స్వామి వారి ని దర్శించుకున్నారు. భూతాది,క్యూలైన్ లు,నిత్య అన్న ధానం వంటి పలు విభాగాలలో తనదైన రీతిలో తనికీలు చేపట్టారు. పలు విభాగాలలో లోపాలను గుర్తించి సంబందిత అధికారులకు వివరించారు .అన్నప్రసాదం స్వయంగా స్వీకరించి అధికారులు కు పలు సూచనలు ఇచ్చారు.వీరు వెంట ఏఈఓ భ్రమరాంబ, సూపర్నడెంట్ రమణ,పలువురు అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## అనధికారికంగా విద్యార్థులకు ఇచ్చిన ఐరన్ పెట్టెలు ఆటోలో తరలింపు



**రౌతులపూడి, మార్చి 4( ప్రభాతవార్త ) :** రౌతులపూడిలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పడిన ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లో విద్యార్థులకు ఇచ్చిన ఐరన్ పెట్టెలను స్క్రాప్ పేరుతో అనధికారికంగా వార్డెన్ అమ్మేశారు. వాటిని కొనుగోలుదారుడు శనివారం ఆటోలో తరలించారు. ప్రతి ఏటా విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు భద్రపరచుకొనుటకు ప్రభుత్వం పంపిణీచేస్తుంది. చదువు పూర్తి అయిన తర్వాత విద్యార్థులు హాస్టల్ లో వాటిని వదిలి వెళ్తారు. ఇలా వదిలేసిన వాటిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హాస్టల్ సంక్షేమ అధికారి టెండర్ ద్వారా అధికారికంగా బయటకు అమ్మాల్సి ఉంది. అవేమీ పట్టించుకోకుండా అనధికారికంగా అమ్మేశారు. అవి తరలింపు సమయంలో వార్డెన్ హాస్టల్లో లేకపోవడం విశేషం. దీనిపైహాస్టల్ సిబ్బంది, ఆటో డ్రైవర్ను ప్రశ్నించగా వార్డెన్ సార్ అమ్మారని, మాకు ఏమీ తెలియదు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఒక ఆటోలో తీసుకెళ్లానని డ్రైవర్ సత్తిబాబు తెలిపారు. ఇలా ప్రభుత్వ అధికారులకు గండి కొడుతున్న హాస్టల్ సంక్షేమ అధికారిపై ఉన్నతాధికారులు స్పందించాలని పలువురు కోరారు. వార్డెన్ వివరణకు అందుబాటులో లేరు.

## అల్లవరంలో గుప్పుమన్న గంజాయి..!

### నలుగురుని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**అల్లవరం, మార్చి 04, ప్రభాతవార్త :** అల్లవరం మండలంలో గంజాయి సేవిస్తున్నవారిని నలుగురుని పోలీసులు అదుపులోకి తీసుకోవడంలో మండలంలో ఒక్కసారిగా కలకలం రేగింది.. మండల పరిధిలోని తీరగ్రామాల్లో గత కొంతకాలంగా జోరుగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలున్న నేపథ్యంలో తాజాగా నలుగురు గంజాయి కలిగిఉన్నవారు అదుపులోకి తీసుకోవడంతో ఆ వాదనలకు బలం చేకూర్చినట్లయ్యింది. గంజాయికి అలవాటుపడిన కొందరు యువకులను టార్గెట్ చేసుకుని ఈ విక్రయాలు జరుగుతుండగా తీరప్రాంతంలో ఓ కళాశాల కేంద్రంగా యువకులను టార్గెట్ చేసుకుని గతంలో ఓ ముఠా విక్రయాలు జరిపినట్లు సమాచారం. అయితే గంజాయి విక్రయాలపై పోలీసుల నిఘా బాగా పెరగంతో ఆ పరిస్థితి చాలా వరకు తప్పింది. అయితే తాజాగా పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకోవడంతో మరోసారి ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

## దేవదేవుని ఆలయానికి భారీగా భక్తులు

- కాలి నడకన కొండకు వచ్చిన భక్తులు
- 850 మందికి అన్న సమారాధన



**గోకవరం,మర్చి ప్రభాత వార్త :** గోకవరం మండలం తంటికొండలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి భక్తులు భారీగా వచ్చారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో ఆలయం భక్తులతో కిటకిట లాడింది..చాలామంది భక్తులు కాలి నడకన కొండకు చేరుకున్నారు. కొత్తపల్లి, కామరాజుపేట గ్రామాల నుండి కాలి నడకన ఎక్కువ మంది భక్తులు వచ్చారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు పూజా కార్యక్రమాలు అనంతరం తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. దేవస్థానం ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం అధికారులు నిర్వహించారు. సుమారు 850 మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# సమైక్య శక్తులుగా ఆధునిక మహిళలు

**మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని చెప్పుకునేందుకు గొప్పగా ఉన్నా, నిత్యం అత్యాచారాలకు, గృహహింసకు, వివక్షకు గురవుతూ ఉండటం బాధాకరం, మహిళలపై అఘాయిత్యాలు, దాడులు పెరుగుతూనే ఉన్నాయి. వేధింపులు, హేళనలు, అవమానాలు, వెకిలి చూపులు నేడు మహిళలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలని చెప్పవచ్చు.**

మహిళలు తెగువ చూపించడమే వీటన్నింటికీ పరిష్కారం. ఎవరికోసమో చూడకుండా ఎవరికైనా ఆధారపడకుండా తనను తాను రక్షించుకునే శక్తిని పొందాలి. ఇప్పటికి ప్రగతిపథంలో దూసుకుపోతున్న మహిళల జీవితంలో చాలా మార్పులు వచ్చాయి. ప్రతి ఒక్కరూ స్త్రీలను కన్నతల్లిగా గౌరవించినప్పుడే దేశం ప్రగతిపథంలో పయనిస్తుంది. సామాజికంగా ఆర్థికంగా మహిళలకు పురుషులతో సమానంగా తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. మహిళలు ప్రతి రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకుంటూ అవరోధా లను అధికవిస్తూ ఆత్మరక్షణతో, అప్రమత్తతతో ముదడుగు వేయాలి. అన్ని రంగాలలో పురుషులకు ధీటుగా సమైక్య శక్తులుగా, సాహస మూర్తులుగా మహిళలు ఉద్యమించాలి.

ప్రత్యేక తెలంగాణా, అమరావతి రాజధాని ఉద్యమాలలో మహిళలు గణీనయంగా పాల్గొన్నారు. కాగా స్త్రీ తమ శ్రేయస్సు కోసం తమ అభ్యుదయం కొరకు ప్రత్యేకంగా చేసిన పోరాటం 'సారా వ్యతిరేకోద్యమం' అని చెప్పవచ్చు. తమ కుటుంబ సంక్షేమాన్ని ఆశించి, తమ కుటుంబ శాంతిని కోరి, త్రాగుబోతు భర్తలు తమను పెట్టే బాధలనుండి విముక్తి కోసం అంటే, తమ అస్తిత్వం కోసం నాయకత్వం వహించి తిరుగుబాటు ధోరణితో చేసిన ప్రయత్నమే 'సారా వ్యతిరేక ఉద్యమం' సారా నిషేదించాలని కోరుతూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెల్లుబికిన అపూర్వ మహిళా ఉద్యమం అది. అంతేకాకుండా మహిళా విముక్తి కోసం, స్త్రీ స్వేచ్ఛా సమానత్వాల కోసం కొన్ని ఉద్యమాలు స్థాపించ బడ్డాయి. అవి తమ సిద్ధాం తాల కను గుణంగా పనిచేస్తున్నాయి.

కుటుంబ వ్యవస్థలో మహిళల పాత్ర మహోన్నతమైనది. తల్లిగా, అత్తగా, కోడలిగా, భార్యగా, కూతిరిగా, సోదరిగా మమతానురాలను పంచుతూ ఆ ఇంటిలో ప్రముఖ బాధ్యతలు నిర్వహిస్తోంది.



స్త్రీ అంటే ఓర్పు, సహనం, ప్రేమ, అణుకువ, తల్లి గర్భంలో ఉన్నప్పటినుంచి జీవిత యాత్ర ముగిసే వరకు ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నా, తనపైనే ఆధారపడి జీవిస్తున్న పురుషుడిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ రావడం నిజంగా మగాడు చేసుకున్న అదృష్టం. ప్రేమ, ఆత్మీయత, అనురాగాలు పంచడంలో వారిదే మొదటి స్థానం. అలాంటివారిని వేధించి, చులకనగా చూపటం సమాజానికి సిగ్గుచేటు. ఏ గృహంలో స్త్రీ కన్నీరు పెడుతుందో అక్కడ సిరిసందపలు తొటిపోతాయంటారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెబుతారు. లాలించే తల్లిగా, ప్రేమను పంచే అర్ధాంగిగా నేటి సమాజానికి స్ఫూర్తి, రేపటి సమాజానికి వెలుగు నేటి మహిళ. ప్రపంచంలో ముందుకు వెళుతూ అభివృద్ధిలో, అధునిక జీవన వ్యవస్థలో దూసుకుపోతున్న మహిళ, గామీణ పాత్రంలో ఇంకా వెనకబడే ఉంది. వీరికి మహిళల రక్షణ చట్టాల గురించి అవగాహన కలించాలి. వారిలో ఆత్మవిశ్వాసం, చైతన్యమయంతో చేసేందుకు గ్రామీణ పాత్రంలో కూడిన సభలు, సమావేశాలు నిర్వహించి భారత రాజాధికారం కల్పించి హక్కులు చట్టల గురించి వారికి తెలియజేయాలి. ఎన్ని అడాంకులు ఎదురైన్నా వాటిని అధికమిస్తూ, తమ నిరాశను దరిచేరనీయక, మొక్కవోన్ని అత్మ విశ్వాసమే ఆలంభనగా మహిళలు ప్రగతిపథంలో పయనించాలి. తమ హక్కులను నిలబెట్టుకోవడం కోసం నిరంతరం పోరాడం జరుపుతూనే ఉండాలి. గతంతో పోలిస్తే మహిళల జీవితంలో చాల మార్పులు వచ్చాయి. తెలంగాణ ఉద్యమంలో వారి పాత్ర, వారి ఉద్యమపాత్ర చొరవ, అమరావతిలో రాజధాని విషయంలో చేస్తున్న పోరాటం అందరికీ సూర్పిగా నిలుస్తున్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతూ 'అబలలు'కాదు 'సబలలు' అన్ని నిరూపించుకుంటున్నారు. దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువస్తున్నారు.

- కాయల నాగేంద్ర

# అందంలో పొరపాట్లు వద్దు

**ఎవరికైనా సరే.. అన్ని వేళల్లోనూ అందంగా కనిపించాలనే ఉంటుంది. అయితే సహజంగా అందంగా ఉన్నా సరే.. మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల అందం తగ్గినట్లు కనిపించే అవకాశం ఉంటుంది. మరి అలాంటి కొన్ని పొరపాట్లను ఎలా సరిదిద్దుకోవాలో చూద్దాం రండి.**



**ముఖానికి...** ప్రతి ఉదయం అందంగా కనిపించాలంటే ముందురోజు రాత్రి నిద్రపోయే ముందే కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. పడుకొనే ముందు ముఖానికి వేసుకున్న మేకప్‌ని పూర్తిగా తొలగించాలి. తర్వాత క్లెన్సర్‌తో చర్మాన్ని శుభ్రం చేసుకోవాలి. నైట్‌క్రీం రాసుకోవడం మాత్రం మరిచిపోవద్దు. ఎందుకంటే ఇది చర్మానికి తేమను అందించి మెరిసేలా చేస్తుంది. ఎలా అని క్రీం మరీ ఎక్కువ మోతాదులో రాసుకుంటే మాత్రం మొదటికే మోసం వస్తుంది.

చుండ్రు లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి. రాత్రి సమయంలో చర్మానికి మంచి మాయిశ్చరైజర్ రాసుకోవడం కూడా తప్పనిసరి. ఇలా చేయడం వల్ల చర్మం నిగారింపు ఎప్పటికీ అలాగే నిలిచి ఉంటుంది. అంతే కాకుండా మనం నిద్రపోయే భంగిమ కూడా మన అందంపై ప్రభావం చేపిస్తుంది. బోర్లా పడుకోవడం వల్ల ముఖం మీద చర్మం దిండుకు రాసుకుపోయి సన్నని గీతలు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే వెల్లకిలా పడుకోవాలి.



**పెదవులకు...**

పెదవులపై ఉండే చర్మం చాలా సున్నితమైంది. అందుకే వాటిపై ఎక్కువ శ్రద్ధ పెట్టాల్సి ఉంటుంది. ఈ క్రమంలో రాత్రి నిద్రపోయే ముందు అధరాలను నీటిలో ముంచిన దూదితో శుభ్రం చేసుకోవాలి. తర్వాత పెదవులకు నూనె రాసుకొని అయిదు నుంచి పది నిమిషాల పాటు మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా చేస్తే పెదువలకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. దీంతో అవి ఆరోగ్యంగా, అందంగా తయారవుతాయి.

**కళ్ల విషయంలో...** కంటి అందాన్ని మరింతగా పెంచి చూపించడానికి చాలామంది కాటుక, ఐషాడో, మస్కారా వంటివి రాస్తూ ఉంటారు. అయితే చాలామంది ముఖానికి వేసుకున్న మేకప్ తొలగించేటప్పుడు వీటి గురించి మర్చిపోతారు. దీనివల్ల మరుసటి రోజు ఉదయానికి కళ్లు అలసినట్లుగా కనిపిస్తాయి. అంతేకాదు. కంటి చుట్టూ నల్లని వలయాలు వచ్చే అవకాశం కూడా ఎక్కువగానే ఉంటుంది. కాబట్టి కళ్లకు వేసుకున్న మేకప్‌ని పూర్తిగా తొలగించాక గానీ నిద్రకు ఉపక్రమించకపోవడం మంచిది. ఆ తర్వాత ఐడ్రాప్స్ కూడా వేసుకుంటే కళ్లలో పడిన దుమ్ము వల్ల ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. వీటితో పాటు కనురెప్పలు, కనుబొమ్మలకు కొద్ది మొత్తంలో నూనె రాసి మృదువుగా మర్దన చేసుకోవాలి.



**కురులను ఇలా...** ఉదయం ఎప్పుడో జుట్టు దువ్వుకొని రడీ అయి వెళ్లిపోతాం. ఆ తర్వా మళ్లీ జుట్టు గురించి ఆలోచించం. నిద్రపోయే ముందు కూడా దాన్ని అలానే వదిలేస్తాం. ఇలా చేయడం వల్ల జుట్టు కుదుళ్లకు సరైన రక్త ప్రసరణ జరగదు. దాంతో పాటు గాలి వల్ల చిక్కుపడిన జుట్టును అలాగే వదిలేసి నిద్రపోతే మరిన్ని చిక్కులు పడి మధ్యలోకి తెగిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి పడుకొనే ముందు లావుపాటి పళ్లున్న దువ్వెనతో జుట్టును దువ్వుకోవాలి. తర్వాత వదులుగా ముడి వేసుకుని రబ్బరు పెట్టుకోవాలి. ఇలా చేస్తే తలకు పట్టిన చెమట కూడా ఆరిపోతుంది.



**చెలీ చిట్కా**

చీమల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతంలో దాల్చిన చెక్క పెడితే అవి అక్కడి నుంచి వెళ్లిపోతాయి.

# చేపల రుచులు

గోదా వరి చేప, సముద్ర చేప, చెరువు చేప.. దేనికదే ప్రత్యేకమైన రుచి! అలాంటి చేపరుచిని ఒక్కరకంగా కాకుండా ఇలా నాలుగు రకాలుగా తిని ఆస్వాదించండి.

## వేపుడు

**కావాల్సినవి :** చేపి ముక్కలు (ముళ్లు ఎక్కువగా ఉండని రకానివి ఎంచుకోవాలి)-5, పసుపు-తగినంత కాం-చెంచాన్నర, అల్లం, వెల్లుల్లి పేస్ట్- చెంచా, ధనియాలపొడి-చెంచా, సోంపు పొడి- పావుచెంచా, గరం మసాలా- చెంచా, జీలకర్రపొడి- పావుచెంచా, కరివేపాకు-ఒక రెబ్బ, ఉప్పు- తగినంత, నూనె-వేయించడానికి తగినంత, చిల్లీ ఫ్లేక్స్- అరచెంచా.



**తయారీ :** వెడల్పాటి పాత్రలో చేపలు ముక్కలు తీసుకుని.. అందులో పసుపు, అల్లంవెల్లుల్లి పేస్ట్, ధనియాల పొడి, జీలకర్ర పొడి, సోంపుపొడి, గరంమసాలా, ఉప్పు, చిల్లీ ఫ్లేక్స్ వేసి బాగా కలిపి చేపముక్కలకి బాగా పట్టించాలి. ఈ ముక్కలని ఫ్రిజ్‌లో ఇరవై నిమిషాలు ఉంచితే మసాలా బాగా పడుతుంది. వెడల్పాటి పాన్‌లో వేయించుకుంటే చేపల ఫ్రై సిద్ధం.

## పకోడి




**కావాల్సినవి:** సెనగపిండి-కప్పున్నర, ముల్లు తీసి అంగుళం ముక్కలుగా తరిగిన చేప ముక్కలు-అరకిలో, వెల్లుల్లి పేస్ట్-రెండు చెంచాలు, అల్లంపేస్ట్- చెంచా, పసుపు-చెంచా, ధనియాల పొడి-చెంచా, జీలకర్రపొడి-చెంచా, వాము-చెంచా, కారం-చెంచా, ఉప్పు-తగినంత, నిమ్మరసం-రెండు చెంచాలు, నూనె-వేయించడానికి సరిపడా, నిమ్మకాయ ముక్కలు - అలకంకరణ కోసం

**తయారీ :** ఒక పాత్రలో సెనగపిండి, కారం, ఉప్పు, ధనియాలపొడి, అల్లం, వెల్లుల్లి పేస్ట్, వాము, నిమ్మరసం, పసుపు, తగినన్ని నీళ్ల వేసి బాగా కలుపుకోవాలి. ఇందులో శుభ్రం చేసిన చేపముక్కల్ని వేసి అరగంటపాటు ఉంచుకోవాలి. తర్వాత ఒక పాన్‌లో వేయించడానికి తగినంత నూనె తీసుకుని పకోడీలా చేపముక్కల్ని వేయించుకోవడమే. ఫిష్ పకోడీ సిద్ధం.

## మామిడికాయ చేపలు

**కావాల్సినవి :** నూనె-రెండు చెంచాలు, ఆవాలు-పావుచెంచా, మెంతులు-పావుచెంచా, కరివేపాకు-రెండు రెబ్బలు, అల్లంముక్క- చిన్నది ఒకటి, పచ్చిమిర్చి-రెండు, ఉల్లిపాయ-ఒకటి, పసుపు- పావుచెంచా, ధనియాపొడి-రెండు చెంచాలు, కారం-మూడుచెంచాలు, ఉప్పు-తగినంత, టొమాటో-ఒకటి, పచ్చిమామిడికాయ-ఒకటి (ముక్కలు చేసుకోవాలి), కొబ్బరి కోరు-రెండు చెంచాలు, చేప ముక్కలు-అరకిలో



**తయారీ :** వెడల్పాటి పాత్రలో నూనె పోసి వేడెక్కాక ఆవాలు, మెంతులు వేసుకోవాలి. అవి కూడా చిటపటమన్నాక అప్పుడు సన్నగా తరిగిన అల్లం ముక్కలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి వేయించుకోవాలి. ఓ అరనిమిషం పాటు వేయించాక అందులో ఉల్లిపాయముక్కలు వేసి పూర్తిగా వేగనివ్వాలి. ఇందులో పసుపు, కారం, ధనియాలపొడి వేసి కలుపుకోవాలి.
ఆ తర్వాత టొమాటో ముక్కలు వేసి మగ్గనివ్వాలి. ఆ తర్వాతే మామిడికాయ ముక్కలు వేసి తగినన్ని నీళ్లుపోసి వాటిని ఉడకనివ్వాలి. ఈలోపు కొబ్బరి కోరు నుంచి కొబ్బరి పాఉల తీసిపెట్టుకుని వాటిని ఈ కూరలో కలుపుకోవాలి. ఈ మిశ్రమం ఉడుకుతూ ఉన్నప్పుడూ చేపముక్కల్ని వేసుకుని పావుగంట ఉడకనిస్తే రుచకరమైన చేపల కూర సిద్ధం.

## బెసార..

**కావాల్సినవి :** కట్టె పరిగెలు లేద ఆకవలు (చిన్నచేపలు)-ఆరు, ఆవాలు-మూడు చెంచాలు, ఆవనూనె-తగినంత, పసుపు-అరచెంచా, టొమాటో గుజ్జు-కప్పు, పచ్చిమిర్చి-రెండు, ఉప్పు-తగినంత, వెల్లుల్లి రెబ్బలు-ఆరు, ఎండుమిర్చి-రెండు.

**తయారీ :** చేపల్ని శుభ్రం చేసి పసుపు, ఆవనూనె, ఉప్పు పట్టించుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పాన్‌లో ఆవనూనె తీసుకుని అందులో చేపల్ని వేయించుని జాగ్రత్తగా చెదరిపోకుండా తీసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు కడాయిలో ఎక్కువగా ఉన్న నూనె తీసేసి రెండు చెంచాల నూనె ఉంచుకుంటే చాలు. ఇందులో టొమాటో గుజ్జు, తగినంత ఉప్పు వేసి మూతపెట్టేయాలి. మరోపక్క ఆవాలు, వెల్లుల్లి రెబ్బలు, ఎండుమిర్చి తీసుకుని వీటిలో కాసిని నీళ్ల పోసుకుని మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఉడుకుతున్న టొమాటో గుజ్జులో వేసి కలుపుకోవాలి. ఆ తర్వాత పసుపు వేయించిన చేపలు, సన్నగా చీల్చిపెట్టుకున్న పచ్చిమిర్చి వేసి ఐదు నుంచి పదినిమిషాల పాటు ఉడికించుకుంటే బెసార సిద్ధం. వేడి అన న్నంలోకి రుచిగా ఉంటుంది.



## పత్రాని మచ్చి...

**కావాల్సినవి :** చందువ చేప ముక్కలు-ఆరు, ఉప్పు-తగినంత, అరటాకు ముక్కలు-ఆరు, కొత్తమీర-కప్పు, పుదీనా-కప్పు, పచ్చిమిర్చి, ఆరు, వెల్లుల్లి రెబ్బలు-ఎనిమిది, జీలకర్ర-చెంచాన్నర, కొబ్బరికోరు-పావుకప్పు, పంచాదార-అరచెంచా, నిమ్మరసం, చెంచా, ఉప్పు-తగినంత.

**తయారీ :** చేపముక్కలు ఆరిటాకుల్ని తప్పించి తక్కిన అన్నింటిని మిక్సీలో వేసి మెత్తగా బ్లెండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమం గట్టిగా ఉంటే అలానే ఉండనివ్వండి. అందులో నీళ్ల కలపొద్దు. ఈ మిశ్రమాన్ని చేపముక్కలకు రెండు వైపులా పట్టించండి. ఇప్పుడు ఇడ్లీలు వండే పాత్రలోకానీ లేదంటే ఒక వెడల్పాటి పాత్రని కానీ తీసుకుని అందులో కొద్దిగా నీళ్ల పోసి ఆవిరి వచ్చేంతవరకూ ఉండాలి. ఈ ఆవిరిపై ముందుగా అరిటాకులని ఉంచితే అవి చేపల్ని చుట్టడానికి వీలుగా మెత్తబడతాయి. ఆ తర్వాత ఆ ఆవిరి మీద నుంఇ ఆకుల్ని తీసి.. ఒక్కో ఆకులో కొత్తిమీర మిశ్రమం పట్టించిన చేపల్ని ఉంచి విడిపోకుండా దారంతో చుట్టేయాలి. ఇలా అన్ని చేపముక్కల్ని చుట్టిన తర్వాత వీటిని ఆ పాత్రలోనే ఆవిరిమీద పదినిమిషాలు ఉడికించుకోవాలి. ఆకుల నుంచి చేపల్ని జాగ్రత్తగా చెదిరిపోకుండా వేరుచేసి వడ్డించుకోవాలి.



# ప్రేమగా హత్తుకోండి..

**పిల్లల్ని ప్రేమగా హత్తుకుంటే ఎన్ని అద్భుతాలు జరుగుతాయో తెలుసా.. వాళ్లతో దూరంగా మెలగడం, వేరేగా పడుకోబెట్టడం వల్ల అనుబంధం, ఆత్మీయత తగ్గిపోవడమే కాదు.. మానసిక రుగ్మతలు కూడా వస్తాయట!**

పిల్లల తల నిమురుతాము, వీపుమీద సవరీస్తాం, భుజం తడతాం, కౌగిలించుకుంటాం. ఈ లాలన, ప్రేమ చాలా అవసరం. అది శారీరక, మానసిక వృద్ధికి తోడ్పడుతుంది. గర్భంలో ఉన్న బిడ్డకు తల్లి శరీర స్పర్శ, హృదయ స్పందన, ఒంట్లో వేడి అలవాటై ఉంటుంది. అందుకే పుట్టిన వెంటనే కొంతసేపు తల్లి గుండెల మీద పడుకోబెడుతున్నారు. తల్లి స్పర్శతో పాపాయికి స్పందించడం అలవాటవుతుంది. దీన్ని సెన్సరీ మోటార్ స్టిమ్యులేషన్ అంటారు. అంటే స్పర్శ ఇంద్రియాలను ఉత్తేజ పరుస్తుంది అన్న మాట. దీంతో ఇరువురి మధ్యా అనుబంధం, భద్రత, కలివిడితనం కలుగుతాయి. స్పృశించడం, కౌగిలించుకోవడం వల్ల హ్యాపీ హార్మోన్లు విడుదలవుతాయని అధ్యయనాలు రుజువు చేశాయి. నిమరడం వల్ల ఆక్సిటోసిన్ విడుదలవుతుంది. ఈ లవ్ హార్మోన్ ఆత్మీయత, ఆనందం, తృప్తి, ఊరటలను అందిస్తుంది.




**బాధ హుష్...** శరీరక బాధల్ని సహజంగా తగ్గించడానికి ఎండార్ఫిన్లు, మార్ఫిన్ ఉంటాయి. కింద పడినప్పుడు, ఏదైనా బాధ కలిగినప్పుడే కాదు కౌగిలించుకున్నప్పుడూ అవి ఉత్పత్తి అవుతాయి. అందుకే విచారంగా ఉన్నప్పుడు హత్తుకుంటే దుఃఖం తగ్గి, భద్రత, భరోసా కలుగుతాయి. ఆనందాన్నిచ్చే డోపమైన్, సెరటోనిన్ హార్మోన్లూ విడుదలై సంతోషాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయి. పిల్లలకే కష్టమొచ్చినా అమ్మ దగ్గరికొస్తారు. ఆమె హత్తుకోగానే వారి ఉద్వేగాలు అదుపులోకి వస్తాయి. చిన్నప్పటి నుంచీ వచ్చిన ఆ అలవాటుతో, స్పర్శతో బాధను తగ్గించే ఉత్తేజపరిచే హార్మోన్లు విడుదలై ఆనందం కలగుతుంది. ఇదంతా సహజంగా జరిగిపోతుంది.

**స్పర్శతో మనోధైర్యం...** తల్లి స్పర్శ పిల్లల్లో ధైర్యం, స్థైర్యం, భద్రత కలిగిస్తుంది. భవిష్యత్తులో సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమైన శక్తి చేకూరుస్తుంది. దగ్గరకు తీసుకోవడం ద్వారా మనోధైర్యం పొందడం అలవాటయ్యాక అమ్మానాన్నలను తలచుకున్నా కూడా ఆ అనుభూతి కలుగుతుంది. ఆపై టీచర్, ఆత్మీయుల స్పర్శ కూడా ఆ భావనను కలిగించి బంధం బలపడటానికి దారితీస్తుంది. పిల్లలు మాత్రం అందరి దగ్గరా ఆ భావన పొందలేరు. భద్రతాభావం, ఆనందం, మనోధైర్యం దొరికే వారి స్పర్శనే వాళ్లు కోరుకుంటారు. అందుకే వాళ్ల దగ్గరికి వెళ్లాలి. మాట్లాడాలి, స్పృశించాలి అనుకుంటారు. మానవ సంబంధాల పెరుగుదలకు కౌగిలింత కావాలి. పిల్లల పెంపకంలో ఎన్నో మార్పులొచ్చాయి. మునుపటిలా తల్లిదండ్రులు పిల్లల్ని చేరదీయడంలేదు. వస్తువులిస్తున్నారు. చదవమంటూ లక్ష్యాలు నిర్ణయిస్తున్నారు. వాళ్ల ఒత్తిడిలో, కష్టంలో ఉన్నప్పుడు దగ్గరకు తీసుకునుంటే ఊరట పొంది. మళ్లీ మళ్లీ ఆ అనుభూతిని కోరుకొని ఉండేవారు. అది కరవయ్యే మానవ సంబంధాలకు దూరమవుతున్నారు. అనుబంధాల కంటే శాస్త్ర విజ్ఞానం ముఖ్యం అనుకుంటున్నారు. వ్యక్తులు నచ్చడంలేదు. గాడ్జెట్స్‌తో డోపమైన్ విడుదలవుతోంది. దాంతో అవి దూరమైతే దుఃఖం తప్పుకొస్తోంది.

# యేసు అడుగుజాడల్లో పయనిద్దాం..

**అంతర్వాణి**

'యెహోవా, నన్ను బాధించువారు ఎంతో విస్తరించి యున్నారు. నా మీదికి లేచువారు అనేకులు. దేవుని వలన అతనికి రక్షణ యేదియు దొరకదని నన్నుగూర్చి చెప్పువారు అనేకులు. యెహోవా, నీవే నాకు కేడెముగాను నీవే నాకు అతిశయాస్పదముగాను నా తల ఎత్తువాడవుగాను ఉన్నావు' (కీర్తన 3:1,2,3). అవును శత్రువులు మనచుట్టూ ఉన్నారు. మనల్ని ద్వేషించేవారు, మనలో లోపాలను, తప్పులను ఎత్తిచూపేందుకు నిరంతరం ప్రయత్నిస్తుంటారు. అపవాది మన కుటుంబ సభ్యులనే మనకు వ్యతిరేకంగా ప్రరేపిస్తుంటాడు. యోబు శ్రమలో ఉన్నప్పుడు, సొంత భార్యనే దేవుడిని దూషించి మరణించమని సలహా ఇచ్చింది. మన శత్రువులు ఎక్కడో ఉండరు. మనచుట్టూనే ఉంటారు. దావీదుకు అయితే సొంత కుమారుడైన అబ్షాలోము దావీదు రాజ్యాన్ని బలవంతంగా తీసుకుని, తండ్రికి శత్రువుగా మారాడు. సౌలు రాజు నిత్యం దావీదును హతమార్చేందుకు ప్రయత్నించినప్పుడు దావీదు పగతీర్చుకోలేదు కాని, దేవుడికే తన బాధల్ని, శ్రమల్ని విన్నవించుకున్నాడు. మనం కూడా చాలాసార్లు భావోద్రేకంతో వాదోపవాదాలకు దిగుతుంటాం. మనల్ని విమర్శించేవారిని అసలు పట్టించుకోకూడదు. కొన్నిసార్లు మనకు అన్యాయం కూడా జరుగుతుంటుంది. సహజంగానే మనలో ఆవేశం, ఆవేదన ఉపొంగిపోతుంది. అయినా మనల్ని మనం నియంత్రణలో ఉండడం అన్నివిధాలా మంచిది. మనం మౌనంగా ఉంటూనే దేవుడికి మన విజ్ఞాపల్ని తెలుపుకోవాలి. నిజంగా యేసుప్రభువు జీవితమే మనకు మాదిరి. ఆయనను ఎన్నోవిధాలుగా విమర్శించారు. ఆయనను దేవుడిగా అంగీకరించలేదు. దయ్యాలకు అధిపతిగా పిలిచారు. రాళ్లను తీసుకుని ఆయనపై వేసేందుకు ప్రయత్నించారు. అయినా దేవుడు తన శక్తిని బట్టి వారిపై ప్రతిదాడికి దిగలేదు కాని, వారి నుంచి మౌనంగా వెళ్లిపోయాడు. చివరికి ఏ నేరం చేయని ప్రభువును సిలువ శిక్ష ద్వారా హతమార్చారు. ఇలాంటి ఆశ్చర్యకరమైన సంఘటనలు నాలుగు సువార్తలలో ఎన్నో మనం గమనించవచ్చు. కాబట్టి అన్నింటికంటే ఉత్తమమమైనది కీడుకు ప్రతికీడు చేయకుండా, వారి యోగక్షేమాల గురించి, వారు దేవుడి రక్షణలో వచ్చేందుకు ప్రార్థించాలి. దేవుడు అట్టి కృపను అనుగ్రహించుగాక..



-పి.వాణిపుష్ప

# పచ్చిగానే తినేయండి !



ఇవి డ్రైఫ్రూట్స్.. బాదం, కాజూ, కిస్‌మిస్ లాంటి డ్రైఫ్రూట్స్ ను నూనె/నెయ్యిలో లేదా పాన్‌లో మామూలుగా కూడా వేయించకూడదు. ఇలా చేస్తే వాటిలోని కెలొరీలు రెట్టింపవుతాయి. ఊబకాయం వస్తుంది. అందువల్ల వాటిని మామూలుగానే తినాలి. రోజూ వీటిని ఓ గుప్పెడు నానబెట్టి తీసుకోవడం వల్ల మహిళలు బలంగా మారతారు.

**ఎర్ర క్యాప్సికం ..** ఎర్ర క్యాప్సికాన్ని వండకుండా, వేయించకుండా తింటేనే మేలంటున్నారు నిపుణులు. విటమిన్-సి మెండుగా ఉండే ఈ కూరగాయను వేడిచేస్తే పోషకాలన్నీ పోతాయి. కాబట్టి పచ్చిగా, సలాడ్లలో కలిపి తీసుకుంటే సరి.

# ఆస్ట్రేలియన్స్‌లో పుష్ప క్రేజ్



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ .. టాలీవుడ్‌లో ఎప్పటికపుడు సరికొత్త ట్రెండ్‌ను సెట్ చేయటంలో ముందుంటారు. తన డ్రెస్సింగ్‌తో కానీ హెయిర్‌స్టైల్‌తోగానీ ప్రతి సినిమాకు అదరగొట్టే ఐకాన్‌స్టార్ తాజాగా తన మాసివ్ హిట్ మూవీ పుష్పతో సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఆయన చేసిన 'తగ్గేదేలే' మ్యానరిజం అయితే ఇప్పటికీ ట్రెండ్‌గా ఉంది.. అనేకమంది స్టార్ క్రికెటర్స్ ఇదే మ్యానరిజమ్‌ని ఫాలో అయిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియన్ క్రికెటర్స్‌లో డేవిడ్ వార్నర్ చేశారు. అక్కడ నుంచి అది వారి ఆడియెన్స్‌లోకి కూడ వెళ్లింది. తాజాగా జరుగుతున్న సిరీస్‌లో మ్యాచ్ చూసేందుకు వచ్చిన ఆస్ట్రేలియన్ కుర్రాడు తగ్గేదేలే.. అంటూ చేసిన మ్యారిజమ్ వీడియో ఇపుడు సోషల్ మీడియాలో వెరల్ అయ్యింది..

# ఓటిటిలోకి 'అమిగోస్'



నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా నటించిన తాజా ఆసక్తికరమైన థ్రిలర్ యాక్షన్ మూవీ 'అమిగోస్'.. యంగ్ హీరోయిన్ ఆషిక రంగనాథ్ నటించిన ఈచిత్రాన్ని కొత్త దర్శకుడు రాజేంద్రరెడ్డి తెరకెక్కించిన ఈచిత్రం ఆడియెన్స్‌ను మెప్పించింది.. ప్రేక్షకులకు మంచి ట్రీట్ ఇచ్చిందనే చెప్పాలి.. ఇపుడు ఈసినిమా ఓటిటి కోసం చూస్తున్న వారికి ఓ క్లారిటీ తెలుస్తోంది. ఈసినిమా హక్కులు కొనుగోలు చేసిన దిగ్గజ ఫ్లాట్‌ఫామ్ నెట్‌ప్లిక్స్ ఈసినిమా ఏప్రిల్ 1 నుంచి స్ట్రీమింగ్‌కు రానున్నట్టు కన్ఫర్మ్ చేసింది.. దీన్ని నెట్‌ప్లిక్స్ తన యాప్‌లో అప్‌డేట్ చేసింది.. ఈచిత్రానికి జిబ్రాన్ సంగీతం అందించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది.

# అఖిల్ 'ఏజెంట్'పై అప్‌డేట్

టాలీవుడ్‌లో ప్రసుత్తం రానున్న పలు పాన్‌ఇండియా సినిమాల్లో ఆడియెన్స్ మంచి అంచనాలు పెట్టుకుని రిలీజ్‌కు రాబోతున్న సినిమాల్లో 'ఏజంట్' ఒకటి.. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అఖిల్ అక్కినేని హీరోగానటిస్తున్న ఈచిత్రాన్ని దర్శకుడు సురేందర్‌రెడ్డి హాలీవుడ్ స్థాయిలో సాలిడ్



స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు. మరి ఈసినిమా షూటింగ్ జరుపుకుంటోంది.. ఇక అఖిల్ కూడ ఈ మధ్య సిసిఎల్‌తో బిజీగా ఉన్నారు.దీంతో లేటెస్ట్‌గా నిర్మాత అనిల్ సుంకర ఇంట్రెస్టింఫ్ అప్‌డేట్‌ను అందించారు. ప్రస్తుతం షూటింగ్ మస్కట్‌లో ఫుల్‌స్వింగ్‌లో జరుగుతోందని తెలిపారు. శనివారం అఖిల్ బెంగళూరుకి అయితే మ్యాచ్ నిమిత్తం రానున్నారని తెలిపారు. అలాగే ఏజెంట్


# ఐకాన్‌స్టార్, సందీప్‌రెడ్డి వంగ కాంబోలో.

అల్లు అర్జున్ ఈ పేరుకి ఇపుడు కొత్తగా పరిచయం అవసరం లేదు. పుష్ప చిత్రంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతో క్రేజ్ సంపాదించుకున్నారు. తాజాగా ఐకాన్‌స్టార్, 'అర్జున్‌రెడ్డి' మూవీ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగతతో సినిమాను చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. అర్జున్‌రెడ్డి మూవీతో



యూత్‌ను, ప్రేక్షకులను తనవైపు తిప్పుకున్న సందీప్‌రెడ్డి దర్శకుడిగా మొదటిసినిమాతోనే తనదైన ముద్రను వేసి భారీ ఇంపాక్ట్ క్రియేట్ చేశారు.. ఇపుడు ఆయన అల్లు అర్జున్‌తో సినిమా చేయబోతున్నట్టు తెలిపారు. ఈసినిమాను టీ సిరీస్ ప్రొడక్షన్స్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగ నిర్మించనున్నారు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# గోపీచంద్ 'రామబాణం' రిలీజ్ డేట్



క్రేజీ కాంబినేషన్లలో మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్ కొటి. వారి కలయికలో గతంలో లక్ష్యం, లౌక్యం వంటి సూపర్‌హిట్స్ వచ్చాయి.. ఇపుడు రామబాణం కోసం ముచ్చటగా మూడోసారి చేతులు కలిపిన ఈ జోడీ హ్యాట్రిక్‌పై కన్నేసింది.. పైగా వీరికి వరుస బ్లాక్‌బస్టర్లతో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ తోడైంది.. టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా నిర్మిస్తుననఆనరు. గోపీచంద్ సరసన డింపుల్ హాయతి నటిస్తోంది. జగపతిబాబు, ఖుష్బూ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈచిత్రం నుంచి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇది పరీక్షల సమయం రావటంతో విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ రామబాణం కొత్త పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. గోపీచంద్ పవర్‌ఫుల్ లుక్‌తో ఉన్న పోస్టర్ ఆకట్టుకుంటోంది.. అలాగే ఈచిత్రాన్ని మే 5న విడదల చేస్తున్నట్టు పోస్టర్‌లో పేర్కొన్నారు. విద్యార్థులందరికీ పరీక్షలు ముగిశాక వేసవిలో అలరించటానికి వినోదాన్ని పంచటానికి వస్తోందని తెలిపారు. ఈచిత్రంలో గోపీచంద్ మేకోవర్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఎక్కడా రాజీపడకుండా నిర్మాతలు ఈచిత్రాన్ని రూపొందించారు.

# 'బలగం' లాంటి సినిమా హిట్టయితే ఆ కిక్కేవేరు: దిల్‌రాజు

దిల్‌రాజు ప్రొడక్షన్స్ శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మించిన చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి , మురళీధర్‌గౌడ్ తదతరులు నటిసుత్నాన్నరు. వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు. మార్చి 3న రిలీజైౌన ఈసినిమా సక్సెస్ టాక్ తెచ్చుకుంది. ఈసందర్భంగా స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు మాట్లాడారు. నేను నిర్మాతగా జర్నీ చేసేటపుడు ఆర్య, బొమ్మరిల్లు వంటి సినిమాలను చేశాను..



అపుడు కొత్తవాళ్లతోనే సినిమాలు చేశాను. క్రమంగా అలాంటి అప్రోచ్ నా సైడ్ నుంచి తగ్గిపోయిందనాలి అని అన్నారు.. అందుకు కారణాలు ఏమైనా కావచ్చని అన్నారు. అందుకని హర్షిత్, హన్షితలను కూర్చొ పెట్టుకుని రీస్టార్ట్‌కావాలనిచెప్పానని అన్నారు. నిర్మాణ రంగంలోకి రావాలని అనుకుంటున్నారు ఆసక్తి ఉందని అంటున్నారు కాబట్టి జర్నీ స్టార్ట్ చేయమని చెప్పానని అన్నారు. ఈ క్రమంలో స్క్రిప్టులు వింటూ వచ్చామని, బలగం స్క్రిప్టు వినటం జరిగిందన్నారు. దీంతోపాటు రెండు స్క్రిప్టులు నచ్చటంతో అవికూడ స్టార్ట్‌చేశామని అన్నారు. వీటితోపాటు ఏటిఎం వెబ్‌సిరీస్‌నుకూడ చేశారని అన్నారు. సినిమా చూసినవారంతా చాలా బాగుందని చెప్పారని పేర్కొన్నారు. చిన్న సినిమాలు చేసినపుడు ప్రతిదీ నిర్మాత కంట్రోల్‌లోనే ఉంటుందని, చిన్న సినిమా హిట్ అయితే ఆ కిక్కే వేరని అన్నారు. చిన్ని సినిమా అంటే ప్రేక్షకులతో సహా అందరికీ చిన్నచూపు అని, చాలా అద్భుతమైన సినిమాగా ఉంటే తప్ప ఆడియెన్స్ థియేటర్లకు రారని అన్నారు. ఇలాంటి బ్యూటిఫుల్ కాన్సెప్ట్ మూవీనే ఈచిత్రమన్నారు. ఈ కథ వినగానే నచ్చేసిందన్నారు. బలగం సినిమాను చాలా ప్రేమతో చేశానని అన్నారు. ఈసినిమాలో మంచి ఎమోషన్స్‌తోపాటు మెసేజ్ కూడ ఉందన్నారు. ఈచిత్రానికి అవార్డు వస్తుందని చూసిన వారందరూ అంటున్నారని పేర్కొన్నారు. అవార్డు కోసం సినిమా తీయలేదన్నారు. దర్శకుడు వేణు తమ బ్యానర్‌లో రెండో సినిమాను కూడ చేస్తున్నాడని అన్నారు. తదుపరి దిల్‌రాజు ప్రొడక్షన్స్‌లోఓ డాన్స్ మాస్టర్‌ను హీరోగా, సింగర్‌ను మ్యూజిక్ డైరెక్టర్‌గా పరిచయం చేస్తూ శశి అనే కొత్త దర్శకుడిగా సినిమా చేస్తున్నామని తెలిపారు.

# ఈనెల 3వ వారంలో 'వీరఖడ్గం'

వివివి ప్రొడక్షన్స్ పతాకంపై ఎంఎ చౌదరి దర్శకత్వంలో కె. కోటేశ్వరరావు నిర్మించిన చిత్రం వీరఖడ్గం. మారుశెట్టి సునీల్‌కుమార్ లైన్‌ప్రొడ్యూసర్.. సృష్టి డాంగే హీరోయిన్.. ఈచిత్రం అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి మూడవ వారంలో విడుదలకు సిద్ధమవుతోంది.. ఫిల్మ్ ఛాంబర్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ముఖ్యఅతిథి ప్రసన్నకుమార్ మాట్లాడూత, దర్శకుడు ప్రతిభావంతుడు అని అన్నారు. చాలా కాలంగా తెలుసని అన్నారు. పాటలు



బాగున్నాయని తెలిపారు. ఈసినిమా విజయవంతమై పనిచేసిన ప్రతిఒక్కరికీ మంచి పేరురావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు చౌదరి మాట్లాడుతూ, చరిత్ర శిథిలమైనా, దాని మూలాలు ఎక్కడో ఒక చోట మిగిలే ఉంటాయన్నారు. పగ కూడ అంతే .. ఒక మనిషిని నాశనం చేయాలని అనుకుంటే ఎన్ని జన్మలైనా సరే దాన్నిసాధించేదాకా మనిషి జీవితం మసి అయినా , ఆ శవమే మృగమై వెంటాడుతుంది.. వాస్తవాన్ని వెంటాడుతూ, గతం చేసిన యుద్ధమే ఈ వీరఖడ్గం కథగా తెలిపారు. గ్రాఫిక్స్‌కు ప్రాధాన్యత ఉన్న చిత్రమన్నారు. లైన్‌ప్రొడ్యూసర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ, నిర్మాతగా నేను గతంలో రెండో కృష్ణుడు అనే సినిమా తీశానని అన్నారు. ఆ తర్వాత ఎంఎ చౌదరి దర్శకత్వంలో వచ్చిన ఇంద్రాణి, చిలిపి కృష్ణుడు చిత్రాలకు ఫైనాన్షియర్‌గా చేశానని అన్నారు. కథ నచ్చి ఈచిత్రం లైన్‌ప్రొడ్యూసర్‌గా చేశానని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, మంచి గ్రాఫిక్స్‌తో చాలా గ్రాండ్‌గా ఈచిత్రం ఉందన్నారు. పాటలు బాగున్నాయన్నారు.. ఈసినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు పాయక్ పర్వేజ్ మాట్లాడారు.




న్యూ ఫొటోలుక్: పూజాహెగ్డే

# రూ.100 కోట్ల క్లబ్‌లోకి..



యువ స్టార్ నటుడు ధనుష్ హీరోగా సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ , శ్రీకర స్టూడియోస్ సంస్థలపై ఎంతో భారీ స్థాయిలో నిర్మితమైన మూవీ వాది. తెలుగులో సార్ టైటిల్‌తో తెరకెక్కిన ఈచిత్రం తమిళ, తెలుగు బైలింగువల్‌గా రూపొం దింది.. సంయుక్తామీనన్ హీరోయిన్‌గా నటించింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఈమూవీ శనివా రంతో విజయవంతంగా రూ.100 కోట్ల గ్రామసన కలెక్షన్‌ను సొంతం చేసుకుంది.

### పాఠశాల విద్యార్థుల కోసం 'సార్' నిర్మాత నిర్ణయం

టాలీవుడ్‌తోపాటు కోలీవుడ్ సినిమా వద్ద రిలీజ్ అయి మంచి హిట్ అందుకున్న చిత్రాల్లో 'సార్' ఒకటి.. స్టార్ హీరో ధనుష్ హీరోగా నటించారు.. ఈచిత్రంలో సంయుక్తామీనన్ హీరోయిన్‌గా నటించింది.. టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. చాలా మందిని ఆలోచింపజేసింది.. ఈమేరకు నిర్మాత కీలక నిర్ణయం తీసుకున్నారు. సార్ చిత్రాన్ని విద్య తాలూకా ఉన్నతమైన విలువని అందరికీ తెలియజేయాలని చేసిన ప్రయత్నమే .. అందుకే ఇపుడు స్కూల్ పిల్లలు అందరికీ కూడ ఉచితంగా ఈచిత్రాన్ని ప్రదర్శనకు తీసుకొస్తామని వివరాల కొరకు తమ మెయిన్‌ను ద్వారా సంప్రదించవచ్చని నాగవంశీ తెలిపారు. ఇది మాత్రం మంచి నిర్ణయం అని అందరూ అంటున్నారు.



# 'మీటర్' టీజర్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం తాజాగా నటిస్తున్న చిత్రం 'మీటర్'. పక్కా మాస్ కమర్షియల్ మూవీగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై చిరంజీవి, హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. రమేష్ కాదూరి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కాగా ఈచిత్రం టీజన్‌ను ఈనెల 7న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.

**ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం పలానా అబ్బాయి, పలానా అమ్మాయి.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు. అవసరాల శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. నాగశౌర్య మాళవిక నాయర్ జోడీగా నటిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 17న విడుదల కానుంది. ఈసందర్భంగా దర్శకుడు అవసరాల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు**

**సినిమాకు ఈ టైటిల్ పెట్టటానికి కారణం?**

ఇది చాలా సహజంగా ఉండే సినిమా..పాత్రలు సంభాషణలు సహజంగా ఉంటాయి. నిజంగా ఇద్దరు మనుషులు మాట్లాడుకుంటుంటే ఎలా ఉంటుందో అంత సహజంగా ఉండాలని తీసిన సినిమా. ఈ కథ కూడ నిజజీవితంలో నేనుచూసిన కొన్ని సంఘటనల ఆధారంగా రాసుకున్నాను.. ఇది జనాలకు దగ్గరగా ఉండే కథ. మనకు తెలిసిన కథలా మనలో ఒకరి కథలా



## ఆ నమ్మకంతోనే ఈసినిమా చేశా..

ఉంటుంది. అంత సహజమైన సినిమాకు ఈచిత్రం పెడితే బాగుంటుందని అన్పించింది..

**కొత్తగా ఏమైనా చూపించబోతున్నారా?**

కొత్తగా ఏముంది అనేది మీకు సినిమా సినిమా చూసిన తర్వాత అర్థమవుతుంది.. నాది-నాగశౌర్య కాంబినేషన్‌లో సినిమా అనగానే అందరూ ఊహలు గుసగుసలాడే తరహాలో రొమాంటిక్ కామెడీ ఫిల్మ్ అయ్యింటుంది అనుకుంటున్నారు. అయితే ఈసినిమా స్క్రిప్టెడ్ అలా అన్పించదు.. నిజ జీవితంలో పాత్రలు ఎలా ప్రవర్తిస్తాయి. ఎలా మాట్లాడుతారో అలాగే ఈసినిమా ఉంటుంది.. ట్రైలర్ చూశాక ఈసినిమా ఎలా ఉండబోతుందో మీకో అవగాహన వస్తుంది.. ప్రతి సినిమాకు ఓ శైలి ఉంటుంది. నా గత చిత్రాలకు భిన్నంగా ఈసినిమా ఉంటుంది.

**వరుసగా నాగశౌర్యతో సినిమాలు చేయటానికి కారణం?**

నాగశౌర్య నాకు చాలా ఇష్టమైన టనుడు. యూకేలో షూటింగ్‌కి పదిమందితోనే వెళ్లటంతో అక్కడ మేం కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నాం.. అయితే నాగశౌర్య తన నటనతో ఆ ఇబ్బందులను మర్చిపోయేలా చేసేవాడు. ప్రతిరోజు అవుట్‌పుట్ చూసుకుని సంతృప్తి కలిగేది..ఇది ముఖ్యంగా నటనమీద ఆధారపడిన సినిమా. నాగశౌర్య ఎంత బాగా నటించాడలనేది మీకు సినిమా చూశాక తెలుస్తుంది. అయితే నేను కథ రాసుకునేటపుడు పలానా నటుడిని దృష్టిలో పెట్టుకుని రాయను. కథ రాసుకున్నాక దానికి తగ్గ నటీనటులను, సాంకేతిక నిపుణులను ఎంచుకుంటాను..

**తెలుగుసినిమాకు ఈతరహా చిత్రాన్ని తీసుకురావటం ఎలా ఉంది?**

బిఫోర్ సన్‌రైజ్ అనే ఇంగ్లీష్ సినిమా నాకు చాలా ఇష్టమైన సినిమా. ఈ తరహా సినిమా తెలుగులో చేయాలని అన్పించింది. ఇలాంటిసినిమాలకు డైలాగులు స్క్రిప్టెడ్ ఉంటే సహజత్వం పోతుంది.. నటీనటులు సహజంగా మాట్లాడుతున్నట్టు ఉండాలి. దర్శకుడిగా నా బలం నటీనటుల నుంచి సహజ నటన రాబట్టుకోవటం . నేను ఫ్రేమ్‌లో మొదట నటీనటులు, అభినయం ఎలా ఉంది అనేదే చూస్తాను. ఆ నమ్మకంతోనే ఈసినిమా చేశాను.. మా నిర్మాతలు నన్ను, నా కథను, ఈప్రయోగాన్ని నమ్మారు.

**తదుపరి చిత్రాలు?**

ప్రసుత్తం ఒక కథ అనుకుంటున్నాను.. ఇంకా నేరేట్ చేసేదాకా రాలేదు. కథ పూర్తయ్యాక నటీనటుల ఎంపిక జరుగుతుంది.. నానితో మంచి అనుబంధముంది.. ఆయనతో సినిమాచేయాలని ఉంది. కానీ దానికి సమయముంది.. నటుడిగా కల్యాశుల్కాం, అనే వెబ్‌సిరీస్ చేశాను.. త్వరలోనే విడుదల కానుంది.. నటుడిగా తృప్తినిచ్చే పాత్రలుమాత్రమేచేస్తూ ఎక్కువగా రచన, దర్శకత్వం మీద దృష్టిపెట్టాలని అనుకుంటున్నాను.

# రాఘవ లారెన్స్ 'రుద్రుడు'

రాఘవ లారెన్స్, కతిరేశన్, ఫైవ్‌స్టార్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి 'రుద్రుడు' ఏప్రిల్ 14న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. కాగా తెలుగు రాష్ట్రాల్లో థియేట్రికల్ హక్కులను ఠాగూర్ మధు పిక్సెల్ స్టూడియోస్ దక్కించుకుంది.. యాక్టర్, కొరియోగ్రాఫర్ ఫిల్మ్ మేకర్ రాఘవ లారెన్స్ హీరోగా కేతిరేశన్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ రుద్రుడు పాన్‌ఇండియా విడుదల కానుంది.. ఇప్పటికే షూటింగ్ పార్ట్ పూర్తిచేసుకున్న ఈసినిమా ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈసినిమా విడుదల కోసం మేకర్స్ బెస్ట్ స్లాట్‌ను ఎంచుకున్నారు. ఏప్రిల్ 14న ఈచిత్రం థియేటర్లలోకి వస్తుందని అధికారికంగా ప్రకటించారు. సినిమా థియేటర్లలోకి వచ్చే సమయానికి వేసవి శెలవు లు ప్రారంభం అవుతాయి. ఈసినిమా తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో లారెన్స్ సూపర్‌స్టైలిష్‌గా కన్పిస్తున్నారు. ఫైవ్‌స్టార్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, కతిరేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. స్టార్ నిర్మాత ఠాగూర్ మధు పిక్సెల్ సినిమా స్టూడియోస్ తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులను దక్కించుకుంది.. లారెన్స్‌కు జోడీగా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తోంది.





## ఇప్పటంలో మళ్లీ మొదలైన కూల్చివేత

**తాడేపల్లి, మార్చి 4,ప్రభాతవార్త :** తాడేపల్లి మండలం ఇప్పటంలో మళ్ళీ కూల్చివేతలు ప్రారంభమయ్యాయి. ఇంటి ప్లాన్లను అతిక్రమించి ప్రహరీ గోడలు నిర్మించారని అధికారులు వాటి కూల్చివేతను చేపట్టారని తెలుస్తుంది. సుమారు 12 ఇళ్ల ప్రహరీ గోడలను నగరపాలక సంస్థ అధికారులు రెండు జేసిబీల సాయంతో కూలగొట్టారు. కూల్చివేతలను అడ్డుకొంటూ గ్రామస్థులు నిరసన వ్యక్తం చేయడమే కాకుండా ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ నిరసనల మధ్యే సిబ్బంది కూల్చివేతలను కొనసాగించారు. ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు మోహరించారు. గ్రామంలోనికి వచ్చేవారిని తనికీ చేసి, వారి వివరాలను నమోదు చేసుకొని గ్రామంలోనికి అనుమతిస్తున్నారు. ఆటో, బస్సు సౌకర్యం కూడా లేని గ్రామంలో 70 అడుగుల రోడ్డుని విస్తరించి ఏం సాధిస్తారని గ్రామస్థులు వాపో తున్నారు. జనసేనపార్టీ గ్రామ అధ్యక్షుడు నరసింహారావు నివాసాన్ని కూల్చేం దుకు ప్రయత్నించగా కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానికులు తీవ్రంగా ప్రతిఘటించడంతో ప్రహరీ వరకే కూల్చేసి వదిలేశారు. నగరపాలక సంస్థ అధి కారుల చర్యలకు కొంతమంది ముందస్తుగా న్యాయస్థానం నుంచి స్టే ఆర్డర్లు తెచ్చుకున్నారని సమాచారం.

## సమ్మిట్ గొప్ప సక్సెస్

≫ చిన మూడు న్నర సంవత్సరాలలో పారిశ్రామిక రంగంలో చేపట్టిన సంస్కరణలు పారిశ్రామిక రంగంలో చేపట్టిన సంస్కరణలు, పారిశ్రామికవేత్తలకు ఇచ్చిన భరోసా ఈ సదస్సు వేదికపై నుంచే పారిశ్రామికవేత్తలు వివరించడం తమకెంతో ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యంగా జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంపై తమకు నమ్మకం ఉందని పారిశ్రామిక ప్రగతికి శుభసూచకమని మంత్రి వివరించారు. ఈ సదస్సు ద్వారా పారిశ్రామిక పెట్టుబడులను రెండు లక్షల కోట్ల నుంచి ప్రారంభించాలని నిర్ణయించామని, ఐదారు లక్షల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు వస్తాయని భావించామని కానీ 13 లక్షల కోట్ల రూపాయలకు పైబడి పెట్టుబడులు రావడం వెనుక ముఖ్యమంత్రి కృషి చాలా ఉందని ఆయన అన్నారు. వచ్చిన పెట్టుబడులపై పెద్దఎత్తున పబ్లిసిటీ చేసుకొనే కాన్నా మన పరిపాలన, పారిశ్రామిక సంస్కరణలు పరిశ్రమలకు మనం అందిస్తున్న సహాకారం గురించి మాత్రమే ప్రజలకు తెలియపరచాలని సీఎం సదేపదే చెప్పారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఈ సదస్సులో 48 దేశాలకు చెందిన సుమారు వందమంది వివిధ అంశాలపై చర్చించారని ఆయన చెప్పారు. మరో 40 దేశాల్లో చెందిన 6వందలమంది ప్రతినిధులు వర్చువల్‌గా సదస్సులో మా ఆలోచనలను తెలియజేశారని అని చెప్పారు. ప్రస్తుతం జరిగిన ఒప్పందాలు 90 శాతం వరకు గ్రౌండ అయ్యేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వ ంలో పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరిశ్రమల శాఖ డైరెక్టర్ తదితరులతో ఒక కమిటీ వేశారని వారానికి ఒకసారి ఈ కమిటీ సమావేశమై ఎంఓయూలు ఏ మేరకు అమలు జరుగుతున్నాయో పర్యవేక్షించాలని చెప్పినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ల్యాండ్ బ్యాంక్‌కు పరిశ్రమలకు సిద్ధంగా ఉంచామని, ఇంకా వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వర్వలోనే ప్రకటించనున్న నూతన పారిశ్రామిక విధానం కూడా పారిశ్రామికవేత్తలకు మరింత సౌకర్యంగా ఉండొచ్చు అని ఆయన చెప్పారు.

## హోంగార్డులను పర్మనెంట్ చేయండి

### సిఎం కెసిఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న హోంగార్డులను పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే తూరు జగ్గారెడ్డి సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు ఒక లేఖ రాసారు. రాష్ట్రంలో 16వేల మంది హోంగార్డులు పనిచేస్తున్నారని, వారు చాలా ఇబ్బందులలో ఉన్నారన్నారు. గతంలో మీరు హోంగార్డులను పర్మినెంట్ చేస్తామని హామి ఇచ్చారని, ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. అదేవిధంగా వారు ఎక్కడ ఉంటే వారికి అక్కడ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని చెప్పారని, ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లను కూడా మంజూరు చేయాలన్నారు. గతంలో ఇచ్చిన హామీలను తాను గుర్తుకు చేస్తున్నానన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో కూడా ఈ అంశంపై ప్రస్తావన తీసుకుని వచ్చినట్లు తెలిపారు. పర్మినెంట్ చేస్తే వారికి అన్ని బెనిఫిట్స్ వస్తాయని, ప్రభుత్వంఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలన్నారు.

## ఈశాన్య రాష్ట్రాలను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసింది: బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** ఈశాన్య రాష్ట్రాలను గత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, కానీ మోడి సర్కారు మాత్రం మూడున్నర లక్షల కోట్లు కేటాయించి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని బిజెపి ఎంపి డా. లక్ష్మణ్ అన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటన ముగింపు శనివారం జరిగింది. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌తో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు.

గుహవటిలో రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ మరోసారి నియంతృత్వ బుద్దిని ప్రదర్శించిదన్నారు. చిన్న రాష్ట్రాలలో ఓడిపోయిన పెద్దగా ఇబ్బంది లేదని ఈశాన్య రాష్ట్రాలను మరోసారి అవమానించారన్నారు. కాంగ్రెస్ విధానం డివైడ్ గవర్నెన్స్ అయితే మోడీ సర్కారు మాత్రం డివైన్ గవర్నెన్స్ అని రుజువు చేసుకున్నార న్నారు. మూడు రాష్ట్రాల ప్రజలు బిజెపి ఓటేసి గెలిపిస్తే ప్రజాతీర్పును అపహాస్యం చేసి కాంగ్రెస్ మరోసారి తన వక్రబుద్దిని ప్రదర్శించిందన్నారు.

## 371 మంది మందుబాబులకు జైలు శిక్ష

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై ట్రాఫిక్ పోలీసుల దాడుల పరంపర కొనసాగుతూనే వుంది. గత ఫిబ్రవరి నెలలో నగర వ్యాప్తంగా నిర్వహించిన దాడుల్లో 371 మంది మందు బాబులకు ఎర్రమంజిల్ కోర్టు జైలు శిక్ష విధించింది. ఇందులో ఏడుగురికి 15 రోజులు, నలుగురికి 12 రోజులు, ఒకరికి 11 రోజులు, 12 మందికి పది రోజులు, ఇద్దరికి తొమ్మిది రోజులు, ఏడుగురికి ఎనిమిది రోజులు, 23 మందికి వారం రోజులు, 68 మందికి ఆరు రోజులు, 89 మందికి ఐదు రోజులు, 99 మందికి నాలుగు రోజు లు, 38 మందికి మూడు రోజులు, 18 మందికి రెండు రోజులు, ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష విధించింది. ఇందులో 58 మంది డ్రైవింగ్ లైసెన్స్‌లను రద్దు చేశారు.

ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన 3989 మంది వాహనదారుల నుంచి 94 లక్షల 33 వేల 300 రూపాయల జరిమానా వసూలు చేశారు. ఇదే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడ్డ 495, 111 మంది మైనర్లు, నంబర్ ప్లేట్లు మార్చిన 15 మంది, అనది. కార వ్యక్తులు ఎనిమిది మంది వాహనదారుల యజమానులు 88 మందిపై చట్టరీత్యా ఛార్జిషీట్ దాఖలు చేశారు.

ఈ సందర్భంగా ఇందులో 102 మందికి కోర్టు జైలు శిక్ష విధించింది. ఇదే సమయంలో వీరి నుంచి 80 వేల 700 రూపాయల జరిమానా వసూలు చేశారు. ట్రాఫిక్ నియమాలను వాహనదారులు విధిగా పాటించి రో డ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు ఈ సందర్భంగా కోరారు.

# మహిళా వర్సిటీ ఇన్‌ఛార్జి విసిగా విజ్జులత నియామకం

- అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించాలని తెలంగాణ మంత్రి సబిత సూచన

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మొదటి మహిళా విశ్వవిద్యాలయానికి ఎట్టకేలకు ప్రభుత్వం ఇన్‌ఛార్జ్ వీసీని నియమించింది. కోఠిలోని మహిళా కాలేజీని మహిళా విశ్వవిద్యాలయంగా మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్‌లో ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు మహిళా యూనివర్సిటీకి పూర్తిస్థాయి వీసీని గానీ, ఇన్‌ఛార్జ్ వీసీని గాని నియమించలేదు. ఈ ఏడాదిలో మహిళా విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీలో అడ్మిషన్లు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మహిళా యూనివర్సిటీకి కోఠి మహిళా కళాశాల ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్న ప్రొఫెసర్ విజ్జులతను ఇన్‌ఛార్జ్ వీసీగా నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్‌ఛార్జ్ వీసీగా నియమితులైన అనంతరం ప్రొఫెసర్ విజ్జులత, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్‌తో కలిసి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి సబిత విజ్జులతను అభినందించారు. ఉన్నత విద్యలో మహిళలు ముందంజలో ఉండేలా తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం కృషి చేయాలని మంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ మహిళా యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా ప్రొఫెసర్ ఎం విజ్జులత నియామకం పట్ల ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని మంత్రి వీసీకి సూచించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఈ ఏడాది రూ. 100 కోట్లను కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. వర్సిటీ అవసరాలు, ఇతర పరిస్థితులకు సంబంధించిన కార్యాచరణను రూపొందించాలని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రికి సూచించారు. బోధనా సౌకర్యాలు, విద్యార్థినులకు కావల్సిన



వసతులు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరచాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు.

# రోజుకు 50వేల మెట్రిక్ టన్నులు ఇస్తేనే లక్ష్యాన్ని చేరుకుంటాం

### పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్

**హైదరాబాద్, మార్చి 4 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడవు ఈనెల 31వ తేదీలోగా భారత ఆహార సంస్థ(ఎఫ్‌సిఐ)కి రైసు మిల్లర్లు సిఎంఆర్‌ను అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం పౌరసరఫరాల కార్యాలయంలో 33 జిల్లా మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖరీఫ్‌కు గడువు పొడగించలేదని, కేవలం రబీకి మాత్రమే మార్చి 31 వరకు గడువుల పొడగించారని భవిష్యత్తులో గడువు పెంచతారనే నమ్మకం లేదని దీన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరితగతిన మిల్లర్ల నుంచి సిఎంఆర్ సేకరించాలని ఆదేశించారు. ఖరీఫ్‌కు గడువు పొడగించలేదని, కేవలం రబీకి మాత్రమే మార్చి 31వ తేది వరకు గడువు పొడగించారన్నారు. భవిష్యత్తులో గడువు పెంచుతారనే నమ్మకం లేదని, దీన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరితగతిన మిల్లర్ల నుంచి సిఎంఆర్‌ను సేకరించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడంతో పాటు జిల్లా అధికారుల నిర్లక్ష్యం అలసత్వం వల్ల మిలర్లర్ల నుంచి బియ్యం సేకరణలో జాప్యం జరుగుతుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ సిఎంఆర్‌లో ఆలస్యం జరగడం వల్ల కార్పోరేషన్‌పై వడ్డీభారం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు మనం అందరి ముందు అతిపెద్ద టాస్క్ ఉందని 2021–22 రబీకి సంబంధించి 12.61లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లర్ల నుంచి రావాల్సి ఉందన్నారు. ఇందులో బాయిల్డ్‌రైస్ 6.44లక్షల మెట్రిక్ టన్నుల, ఎఫ్‌సిఐ రా రైస్ 4.51 లక్షల మెట్రిక్ టన్నులు, సిఎస్‌సి రా రైస్ 1.46లక్షలు మార్చి 31వ తేదిలోగా 11లక్షల 15వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్‌సిఐకి ఇవ్వాల్సి ఉందన్నారు. సమయం చాలా తక్కువగా ఉన్న నేపథ్యంలో రోజుకు 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అప్పగిస్తేనే లక్ష్యాన్ని చేరుకుంటామని అన్నారు. రాష్ట్రంలో రా రైస్, బాయిల్డ్ రైస్ మిల్లులు ఒక షిఫ్ట్ ప్రకారం పనిచేస్తే 45 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మిల్లింగ్ చేయవచ్చు. దీని ప్రకారం మిల్లింగ్ జరగాలన్నారు. ఎఫ్‌సిఐకి రా రైస్ అప్పగించడంలో సమస్యలు ఉండవచ్చు కానీ బాయిల్‌రైస్ ఇవ్వడంలో ఇబ్బంది ఏమటి, ఎందుకు మిల్లర్లు ఇవ్వడం లేదన్నారు. మిల్లర్లు ఎఫ్‌సిఐకి బియ్యం ఇవ్వకపోతే మీరేం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుందన్నారు. సూర్యాపేటలో 95వేల మెట్రిక్ టన్నుల బాయిల్డ్‌రైస్ ఎఫ్‌సిఐకి అప్పగించవలసి ఉండగా, ఇప్పటి వరకు 31వేలు మాత్రమే అప్పగించడంలో అర్ధం ఏమిటని ప్రశ్నించారు. అలాగే వనపర్తి, మహబూబ్‌నగర్, నిజామాబాద్, పెద్దపల్లి నుంచి కూడా సిఎంఆర్ పెండెన్సీ ఎక్కువ కనపడుతుందన్నారు. వచ్చే వారంలో వనపర్తి, సూర్యాపేట జిల్లా అధికారులకు ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తామన్నారు. ఎఫ్‌సిఐకి బియ్యం అప్పగించే విషయంలో ఏదైనా సమస్యలుఎదురైతే ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు కమిషనర్ దృష్టికి తీసుకుని రావలన్నారు. సమస్యల సాకుతోతప్పించుకునే ప్రయత్నం చేయకుండా కార్పోరేషన్‌పై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా సరైన పద్దతిలో పనిచేయాలని అధికారులకు సూచించారు.

## కొత్తగా బాధ్యతలు చేబట్టిన యూనిట్ ఆఫీసర్లతో డిజిపి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు జిల్లాలకు, కమిషనరేట్లకు ఎస్‌పిలుగా, కమిషనర్లుగా ఇటీవల నియమితులైన పోలీసు ఉన్నతాధికారులతో డిజిపి అంజనీ కుమార్ శని వారంనాడు విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్తగా తొలిసారిగా యూనిట్ అధికారులుగా బాధ్యతలు చేబట్టిన అధికారులకు డిజిపి కీలక సూచనలు చేశారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడరాదని, ఇదే సమయంలో పండగలు, ఉత్సవాలు, సభలు, సమావేశాలు, ర్యాలీల సందర్భంగా బందోబస్తు పగడ్బందీగా వుండాలని ఆదేశించారు. ఇటీవల కాలంలో దేశ వ్యాప్తంగా పలుచోట్ల పండగలు, రాజకీయ సభల సందర్భంగా జరిగిన తొక్కిసలాట లో పెద్ద సంఖ్యలో ప్రజలు మరణించిన ఉదంతాలను ఈ సందర్భంగా డిజిపి వివ రిం చారు.

ఇటువంటి ఘటనలు ఎక్కడా పునరావృత్తం కాకుండా చూడాలని ఆయన కోరారు. సభలు, సమావేశాలు, పండగలు, ఉత్సవాల సందర్భంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా ఏర్పా ట్లు చేయాలని ఆయన సూచించారు. బందో బస్తుల ఏర్పాటు లో పేలుడు పదార్థాల విషయంలో జాగ్రత్తగా వుండాలని, ఇదే సమయంలో అవసరం అయినచోట డ్రోన్లను వాడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు జి ల్లా ఎస్‌పిలు, కమిషనర్లు తమ అనుభవాలను డిజిపితో పంచుకున్నారు. ఈ సమావేశంలో రాచకొండ కొత్వాల్ డిఎస్ చౌహాన్, శాంతి భద్రతల అదనపు డిజిపి సంజయ్ కుమార్‌జైన్, మల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ ఒడ్డి, హైదరాబాద్ రేంజి డిఐజి షా నవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.




విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డిజిపి. చిత్రంలో రాచకొండ సిపి డిఎస్‌చౌహాన్ సహా ఇతర అధికారులున్నారు

## కుక్కలపై నగరవాసులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

### మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** కుకకల ద్వారా నగర వాసులకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు లేకుండా చేయడం కోసం జిహెచ్‌ఎంసి ద్వారా ముందస్తుగా ముమ్మరంగా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. ఇప్పటి వరకు 1028 స్కూళ్లలో 1.50,564 మంది ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అవగాహన కల్పించారు. అదేవిధంగా స్లమ్ ఏరియా ఫెడరేషన్, టౌన్ లెవల్ గ్రూపులకు కుక్కకాటు నియంత్రణ పద్దతులు పాటించే విధంగా, ప్రజలుకూడా కుక్కలపై ప్రవర్తించే తీరును క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కార్పోరేటర్‌లను ఇన్వాల్ చేయడమే కాకుండా వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పూర్తి సహకారం అందిస్తున్నారు. ప్రజలుకూడా అధిక సంఖ్యలో పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నామన్నారు.

కుక్కకాటు నియంత్రణకు చేపట్టవలసిన సూచనలు, కుక్కలపై ప్రజలు ప్రవర్తించే తీరుపై కరపత్రాల ద్వారా ఇప్పటికే అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కుక్కల బెడద నుంచి ప్రజలు దూరంగా ఉండేందుకు ఈ అవర్నెస్ ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈనేపథ్యంలో ఇప్పటి వరకు 200పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. శనివారం137 పాఠశాలల్లో 32,01 వంది అవగాహన కల్పించారు. అదేవిధంగా 47 స్లమ్, టౌన్ లెవల్ ఫెడరేషన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఫెడరేషన్‌లకు అవగాహన కల్పించారు.

## పోలీసు కొలువుల భర్తీ..

### వివిధ విభాగాల్లో ఎస్ఐ, ఎఎస్ఐ పోస్టులకు 11న రాత పరీక్ష

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో జరుగుతున్న భర్తీల్లో భాగంగా ఐటి, కమ్యూనికేషన్స్ విభాగంలో ఎస్ఐ పోస్టుల అభ్యర్థులకు ఈ నెల 11 వ తేదీన ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఇదే సమయంలో ఫింగర్ ప్రింట్ బ్యూరోలో ఏఎస్ఐ పోస్టుల అభ్యర్థులకు మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు పోలీసు నియామక మ ండలి శనివారం నాడు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ పరీక్షకు అర్హత సాధించిన అభ్యర్థులు మార్చి ఆరవ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి మార్చి తొమ్మిదవ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు పోలీసు వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చని నియామక మండలి పేర్కొం ది. ఈ పరీక్షలు హైదరాబాద్‌తో పాటు శివార్ల లోని పలు కేంద్రాలలో నిర్వహించనున్నారు.

# కార్పొరేట్ కాలేజీలను నిషేధించాలి

- బిసి కాలేజీ హాస్టళ్లకు సొంతభవనాలు నిర్మించాలి
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** విద్యార్థులను పీల్చి పిప్పిచేస్తూ ఆత్మహత్యలకు దోహదం చేస్తున్న కార్పొరేట్ కాలేజీలను నిషేధించాలని, బిసి కాలేజీ హాస్టళ్లకు సొంతభవనం నిర్మించాలని, కాలేజీ కోర్సులు చదివే బిసివిద్యార్థులకు పూర్తి ఫీజుల మంజూరు చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని జూబ్లీహాల్ సమావేశం జరిగింది. దీనికి వేముల రామకృష్ణ అధ్యక్షతన వహించగా ,గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, అనంతయ్య తదితరుల సమన్వయం చేశారు. ఈసందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ పలు కార్పొరేట్ కాలేజీలు ఎక్కవ ఫీజులు లాగుతూ రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్నాయన్నారు. బట్టీ చదవులు, బలవంతపు చదువులతో విద్యార్థులను వేధిస్తున్నారని అందుకే రోజుకో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడుతున్నాడన్నారు. రాష్ట్రంలో 60శాతం మంది విద్యార్థుల ఈకాలేజీల్లోనే చదువుతున్నారని ఈ కార్పొరేట్ కాలేజీ వల్ల విద్యావ్యవస్థ భ్రష్టుపడుతుందని వీటిని వెంటనే నిషేదించాలన్నారు. రాష్ట్రంలో 295 బిసి కాలేజీల హాస్టళ్లకు, 321 బిసి గురుకుల పాఠశాలలకు ఒకదానికి కూడా సొంతభవనాలు లేవని కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కూడా ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు అధికారులు లంచాలు తీసుకుని ధారాదత్తం చేస్తున్నారన్నారు. అద్దె భవనాల్లో హాస్టళ్లు నిర్వహిస్తూ ఒక్కోరూంలో 20నుంచి 50మందిని కుక్కుతున్నారన్నారు. ఇటీవల మంత్రి వర్గ ఉపసంఘం హాస్టళ్ విద్యార్థుల మెస్‌ఛార్జీలు 25శాతం పెంచాలని నిర్ణయం తీసుకుందని వందశాతం ధరలు పెరిగితే 25శాతం పెంచడంలో న్యాయం శాస్త్రీయత ఉందా అని ప్రశ్నించారు. కావున ప్రభుత్వం స్పందించిన హాస్టల్ విద్యార్థులకు సొంతభవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, సి. రాజేందర్, కట్టాహరీష్, అనిల్, మనికంఠ, చ నిఃల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

## 13న జరగాల్సిన టిఎస్ సెట్ పరీక్ష వాయిదా

### తదుపరి నిర్వహణ తేదీని 10లోపు ప్రకటన

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 13న జరగాల్సిన టీఎస్ సెట్–2023 పరీక్షను వాయిదా వేశారు. మార్చి 13న హైదరాబాద్–రంగారెడ్డి– మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ఉన్న నేపథ్యంలో పరీక్షను వాయిదా వేసినట్టు టీఎస్ సెట్–2023 మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ సి మురళీకృష్ణ శనివారం సెట్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. 13న జరగాల్సిన పరీక్షను ఎప్పుడు నిర్వహించేది ఈ నెల 10లోపుగా ప్రకటించనున్నట్టు పేర్కొన్నారు. టీఎస్ సెట్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హాల్ టికెట్లను ఈ నెల 10 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అయితే ముందుగా ప్రకటించినట్టు ఈ నెల 14, 15 తేదిల్లో జరగాల్సిన పరీక్షలు యధావిధిగా కొనసాగుతాయని ప్రకటించారు.

## దక్షిణ రాష్ట్రాల్లో 3.88 శాతం విద్యుత్ పంపిణీ నష్టాలు

### వేసవి డిమాండ్ అధిక మించేందుకు ప్రణాళిక

### సదరన్ రీజియన్ పవర్ కమిటీ ఛైర్‌పర్సన్ ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** దక్షిణాది రాష్ట్రాల్లో విద్యుత్ పంపిణీకి సంబంధించి నష్టాలు 3.88 శాతంగా ఉన్నాయి. ఆల్ ఇండియా స్థాయిలో ట్రాన్స్ మిషన్ నష్టాలు 4.49 శాతం ఉండగా, ఈశాన్య ప్రాంతాల్లో 2.1 నుండి 2.99 శాతం మధ్య ఉంది. సదరన్ రీజియన్ పవర్ కమిటీ (ఎస్‌ఆర్‌పిసి) సమావేశం లో శనివారం బెంగుళూరులో జరిగింది. దీనికి అధ్యక్షత వహించిన ఎస్‌ఆర్‌పిసి ఛైర్ పర్సన్ డి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఉత్తర ప్రాంతం కంటే దక్షిణ ప్రాంతం నష్టాలే తక్కువన్నారు. దీని ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై పడుతుందని, ఈ అంశంపై జాతీయ లోడ్ డిస్పాచ్ సెంటర్ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ వేసవిలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, కేరళ, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్ తదితర దక్షిణాది రాష్ట్రాల్లో 65 గిగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకునే అవకాశం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని డిమాండ్‌ను అధిక మించేందుకు ఆయా రాష్ట్రాల విద్యుత్ సంస్థలు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. 800 మెగావాట్లకు సంబంధించి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్, ఎన్టీపీసీ పనులు పూర్తి కాలేదన్నారు. అప్పటి వరకూ డిమాండ్‌ను అధిక మించేందుకు తెలంగాణ విద్యుత్ సంస్థలు కరెంటు కొనుగోలు చేయాల్సి ఉంటుందని వివరించారు.



అలాగే రబీ సీజన్, ఉష్ణోగ్రతల్లో మార్పుల కారణంగా పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తర ప్రాంతాలకు ఈ నెల 1న 66400 గిగావాట్ల డిమాండ్ ఏర్పడిందని చెప్పారు. ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల్లో 61402 గిగావాట్ల గరిష్ట డిమాండ్‌కు చేరుకుందని వెల్లడించారు. ఆల్ ఇండియా గరిష్ట డిమాండ్ 215888 మెగావాట్లు అధిక డిమాండ్ ఏర్పడిందని చెప్పారు. ఈ వేసవిలో దక్షిణ ప్రాంతాల్లో 63 గిగావాట్ల మేర వినియోగం దాటే అవకాశం ఉందన్నారు.

## తెలంగాణ చిరకాల దాహం ఎలా తీరిందంటే..

### ది వైర్ ఆర్టికల్‌ను ట్వీట్ చేసిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** ప్రత్యేక రాష్ట్రం ముందు తెలంగాణలోని పుల ప్రాంతాల ప్రజలు సాగునీటి కోసం, తాగునీటి కోసం చాలా ఇబ్బందులు పడ్డారని మంత్రి కెటిఆర్ అన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో సాగిన సుదీర్ఘ ఉద్యమ ఫలితంగా 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని, అప్పటి నుంచి కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణా మారిందన్నారు. తెలంగాణలో ఏన్నో పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ పేరుతో బృహరత్త పథకం చేపట్టి సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద బహుళార్ధసాధక సాగునీటి ప్రాజెక్టు కాళేశ్వరాన్ని పూర్తిచేశారన్నారు. ఈ నేపథ్యంలో ది వైర్ అనే వెబ్‌సైట్ హౌ తెలంగాణాస్ ఏజ్ ఓల్డ్ థర్స్ట్ వాచర్ క్వెంచ్డ్(తెలంగాణ దాహం ఎలా తీరిందంటే) అనే శీర్షికతో ఒక ఆర్టికల్ ను ప్రచురించింది. ఈ ఆర్టికల్‌ను మంత్రి కెటిఆర్ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో ట్వీట్ చేశారు. మంత్రి ట్విట్‌కు నెటిజనల్ నుంచి మంచి స్పందన వస్తుంది.



# టెన్నిస్‌కు సానియా గుడ్‌బై

ఆట

**నేడు హైదరాబాద్‌లో చివరి మ్యాచ్ జీవితంలో తదుపరి దశలోకి ప్రవేశిస్తున్నా.. తర్వాతి తరం క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తా: సానియా**



**మొయినాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** భారతదేశపు అత్యతంత విజ యవంతమైన టెన్నిస్ క్రీడాకారి ణుల్లో ఒకరైన సానియా మీర్జా, 20 ఏళ్ల పై బడిన తన గోప్ప వృత్తిపరమైన వృత్తికి విడ్కోలు పలికారు, టెన్నిస్ స్టార్ సానియా మీర్జా టెన్నిస్ ఆటకు బాయ్ బాయ్ చెప్పు, టెన్సిస్ ఆటకు విడ్కోలు పలుకుతున్నాట్లు శనివారం తన ఇంటి ముం దు ఉన్న టెన్నిస్ అకాడమిలో ప్రెస్‌మీట్ ఏర్పాటుచేసి తెలిపారు, మరియు బెథానీ మాటెక్ సాండ్స్ హైద్రాబాద్‌లోని టెన్నిస్ కోర్టులో తన చివరి విహారయాత్రతో తన వృత్తి పరమైన కెరీర్‌కు విడ్కోలు పలుకుతున్నప్పుడు పిల్లలకు స్పూర్తినిచ్చేందుకు, సానియ మిర్జా మొయినాబాద్ మండలంలోని మూర్తుజ్‌గూడ రెవెన్యూలో గల తన టెన్నిస్ అకాడమీని సందర్శించానని అన్నారు, మిలియన్ల మంది వర్ధమాన లథ్లెట్లకు స్పూర్తిగా మరియు ప్రపంచ క్రీడా సహోదరసహోదరీలకు స్పూర్తిగా నిలిచిన భారతదేశపు అత్యతంత విజయవంతమైన టెన్నిస్ క్రీడాకారిణుల్లో ఒకరైన సానియా మీర్జా, 20 ఏళ్ల పై బడిన తన గోప్ప వృత్తిపరమైన వృత్తికి విడ్కోలు పలికారు, సానియా తన జీవితంలో తదుపరి అధ్యాయానికి బయలుదేరినప్పుడు ఎస్.ఎమ్.టి.ఎ అమే కోసం కేంద్ర దృష్టిని తీసుకుంటుంది, ఇది భారతదేశం యొక్క తరువాత తరానికి చెందిన ప్రతిభను ప్రోత్సహిస్తుందని మరియు స్పుర్తినిస్తుందని ఆమే ఆశోస్తుంది, ప్రత్యేక వీడ్కోలు వేడుకలో, గేమ్ సెట్ సెలబ్రెట్ భారతీయ చిహ్నాం హైద్రాబాద్‌లోని ఆమే కేరియర్‌కు తెర తీసింది, ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో సానియ మాజ్జాతో పాటు రోహన్ బోపన్న, ఇవాన్ డోడిగ్, బెథాని మాటెక్, సాండ్స్, కారా బ్లాక్, మరియు బోర్టిలి వంటి గ్రాండ్ స్లామ్ చాంఫియన్‌లు ఉన్నారు, ఉద్వేగభరితంగా సానియా మిర్జా మాట్లాడుతూ నేను నా కెరీర్‌లో ఊహించని దానికంటే ఎక్కువ సాధించాను మరియు కోర్టులో ప్రతి క్షణానికి నేను ఆడిన ఆటకు నాకు ఇంతో గోప్ప అవకాశం వచ్చినందుకు నేను ఈ దేశానికి కృతజ్ఞురాలినని అన్నారు, నా ముందు, నా చివరి మ్యాచ్‌ని ఆడటం ద్వార నా కృతాజ్ఞతలు తెలియజేయాలని నేను కోరుకుంటునానని తెలిపారు. నా ప్రయాణం మరియు అనుబవం ప్రపంచ వ్యాప్తంగా అథ్లెటున్ల వారి కలలను వెంటాడడానికి మరియు వారి లక్ష్యాలను సాధించడానికి కష్టపడి పనియేయడానికి ప్రోత్స హించగలదని నేను నమ్ముతున్నానని తెలిపారు, నేను నన్ను ఆధరించిన అభిమానులకు నన్ను ఈ దేశం తరుపున ఆడేస్ధాయికి తీసుకెళ్లిన నా యొక్క కోచ్‌లకు, నా తల్లిదండ్రులకు, నేనుపుట్టిన దేశానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు, నా జీవితంలో ఈ దేశం తరుపున ఆడడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు, నా తరువాత తరం క్రీడాకారులను ప్రోత్స హించాలనే ఆశతో మరియు భారతీయ మహిళలకు రోల్ మోడల్‌గా కొనసాగాలనే ఆశతో నా జీవితంలో తదుపరి దశలోకి ప్రవేశం చడానికి చూస్తు న్నానని తెలిపారు,

## గుజరాత్ జెయింట్స్ జట్టు నుంచి విండీస్ ఆల్‌రౌండర్ డియాండ్రా ఔట్

### ఫిట్‌నెస్ లేదని జట్టు నుంచి తప్పించారు

**ముంబయి, మార్చి 4:** బిసిసిఐ ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ఆరంభ సీజన్ తొలిరోజునే వివాదం నెలకొంది. ఫిట్‌నెస్ లేదన్న కారణంగా విండీస్ ఆల్‌రౌండర్ డియాండ్రా డాటిన్‌ను గుజరాత్ జెయింట్స్ జట్టు నుంచి తప్పించారు. దీనిపై డియాండ్రా ఘాటుగా స్పందించింది. తనను అకారణంగా తప్పించారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. తన స్ధానంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కింబెర్లీని తీసుకోవడం సరికాదంటూ అభ్యంతరం వ్యక్తం చేసింది.' తొందరగా కోలుకోవాలని తనకు సందేశాలు పంపిస్తున్నవారిని అభినందిస్తున్నా. అయితే, నిజం ఏంటంటే..నేను ఎలాంటి గాయం నుంచి కోలుకోవడంలేదు. ధన్యవాదాల్లు అని సోషల్ మీడియాలో డియాండ్రా డాటిన్ పోస్ట్ పెట్టింది. చికిత్స తీసుకున్న డాటిన్ ఇంకా కోలుకోలేదని చెప్పి గుజరాత్ జెయింట్స్ నుంచి ఆమెను తప్పించారు. డబ్ల్యూపిఎల్ వేలంలో రూ.50 లక్షల కనీస ధర ఉన్న డాటిన్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.60 లక్షలకు కొనుగోలు చేసింది. వేలంలో కింబెర్లీని ఏ జట్టూ కొనేందుకు ఆసక్తి చూపలేదు. దక్షిణాఫ్రికాలో ముగిసిన టి 20 వరల్డ్ కప్ గెలిచిన ఆసీస్ జట్టులో కింబెర్లీ సభ్యురాలు. అయితే, ఆమె రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో శనివారం ప్రారంభమైంది.



## అన్ని జట్లకూ భారత్ కెప్టెన్లే ఉంటే బాగుండేది

### మహిళాజట్టు మాజీకెప్టెన్ అంజుమ్‌చోప్రా



**ముంబయి, మార్చి 4:** మహిళా క్రికెటర్ల నిరీక్షణకు తెరపడింది. తొలి మహిళా ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపిఎల్ 2023) ముంబయి ఇండియన్స్..గుజరాత్ జెయింట్స్ జట్ల మధ్య మ్యాచ్‌తో శనివారం ప్రారంభమైంది. ఇప్పటికే ఐదు జట్లకు సారథులను ఆయా ఫ్రాంచైజీలు ప్రకటించాయి. ఈ క్రమంలో భారత మహిళాజట్టు మాజీకెప్టెన్ అంజుమ్‌చోప్రా ఓ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేసింది. అత్యుత్తమ భారత క్రికెటర్లకు అన్ని ఫ్రాంచైజీల సారథ్య బాధ్యతలు అప్పగిస్తే బాగుండేదని ఆమె పేర్కొంది. రెండు జట్లకు మాత్రమే భారత స్టార్ ప్లేయర్లు కెప్టెన్లుగా ఉండగా..మరో మూడు ఫ్రాంచైజీలు విదేశీ క్రికెటర్లను నియమించుకున్నాయి.

'తొలి మహిళా ప్రీమియర్ లీగ్‌లో నాకొక విషయం నచ్చలేదు. ఎక్కువ ఫ్రాంచైజీలు విదేశీ క్రికెటర్లనే తమ జట్లకు కెప్టెన్‌గా నియమించుకున్నాయి. ఇది భారత క్రికెట్ లీగ్. స్వదేశంలోని పరిస్థితులు ఇక్కడివారికి బాగా అర్థం అవుతాయి. అందువల్ల కెప్టెన్సీ చేయగల సామర్థ్యం ఉన్న టీమిండియా ప్లేయర్లకే జట్టు పగ్గాలను అప్పగిస్తే బాగుండేది. దీప్తిశర్మ కూడా సారథిగా జట్టును నడిపించగలదు. ఇప్పటికే ఉమెన్స్ టి 20 ఛాలెంజ్ టోర్నీలో నాయకత్వ బాధ్యతలు చేపట్టింద్ని అని అంజుమ్ చోప్రా పేర్కొన్నది.' క్రికెట్ ప్రొఫెషనల్ గేమ్. కొంతవరకు ఆయా ఫ్రాంచైజీలతో కాంట్రాక్ట్ అయిఉంటారు. ప్రతిదీ కొత్తగాఅనిపిస్తుంది. అయితే,పరిస్థితులను త్వరగా అలవరచుకొని ఇతర ప్లేయర్ల నుంచి నేర్చుకుంటూ ముందుకు సాగాలి. దేశీయ క్రికెటర్లు ఇందులో కీలక పాత్ర పోసిస్తారని నేను భావిస్తున్నా. అంతర్జాతీయ క్రికెటర్లతో కలిసి ఆడే అవకాశం రావడం నిజంగా అద్భుతం. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజీలాండ్ జట్లు..భారత క్రికెట్‌కు ఎన్నో సవాళ్లు విసిరాయి. ఇప్పుడు ఈ టోర్నీ తప్పకుండా టీమిండియా క్రికెట్‌కు సాయపడుతుంద్ని అని అంజుమ్ తెలిపింది.

## జట్టులో మార్పు చేయడమే టీమిండియాకు నష్టం చేసింది: మ్యాథ్యూహేడెన్

**న్యూఢిల్లీ, మార్చి 4:** టీమిండియాకు ఇండోర్‌లో జరిగిన మూడో టెస్ట్‌లో ఆసీస్ చేతిలో ఓటమి ఎదురు కావడాన్ని మాజీ క్రికెటర్లు ఒక్కోరీతిలో విశ్లేషిస్తున్నారు. నాలుగు టెస్టుల సిరీస్‌లో భారత్ 2..1 ఆధిక్యంలో ఉంది. ఆసీస్ బ్యాటర్లు ఇండోర్ టెస్ట్‌లో భారత జట్టుపై రాణించారు. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ దిగ్గజం సనీల్ గావస్కర్ స్పందించారు. భారత బ్యాటర్లతో పిచ్ ఆడుకుందని గావస్కర్ అన్నారు. అయితే, దానికంతటికీ కారణం జట్టులో ఒక్కసారిగా మార్పులు చేయడమేనని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హేడెన్ వ్యాఖ్యానించారు.' మూడో టెస్ట్ నుంచి కెఎల్ రాహుల్‌ని తప్పించారు. ఇలాంటి విషయాలే మిగతా ఆటగాళ్లను అస్థిరపరిచేలా చేశాయి. తమ స్థానం కోసం మాత్రమే ఆటగాళ్లు ఆడేందుకు ప్రయత్నిస్తారు. ఇలాంటి అవకాశం కల్పించడం వల్ల వారి మైండ్‌సెట్‌లోనూ వ్యత్యాసం కనిపిస్తుంది. అదే ఆసీస్ బ్యాటింగ్ చూస్తే చాలా ముచ్చటేసింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్ల యాటిట్యూడ్ బాగుంది. కేవలం రెండు ఓవర్లలోనే 20 పరుగులు రాబట్టి మ్యాచ్‌ను తమవైపు తిప్పేసుకున్నార్లు అని హేడెన్ అన్నారు.

## గోవాలో తోటి క్రికెటర్లతో సరదా చేసిన సచిన్



**పనాజీ, మార్చి 4:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తన సహచర ఆటగాళ్లతో కలిసి సరదాగా గడిపాడు. తన మిత్రులైన యువరాజ్‌సింగ్, అనిల్‌కుంబ్లేలతో కలిసి గోవాలో ఎంజాయ్ చేశాడు. వారితో సెల్ఫీలు దిగి' దిల్ చాహతా హై క్షణాన్ని రీక్రియేట్ చేశాడు. గోవాలోని ఓచోట కుంబ్లే సెల్ఫీ తీస్తుండగా..సచిన్, యువీ పక్కనే నిల్చున్నారు. ఈ ఫోటోను సచిన్ ఇన్‌స్టాలో షేర్ చేస్తూ..ఒగోవాలో ఇది మా' దిల్ చాహతా హై క్షణం. మాలో ఆకాశ్,సమీర్,సిథ్ అని మీరు ఎవరిని అనుకుంటున్నారు..? అంటూ క్యాప్షన్ పెట్టాడు. 2001నాటి బాలీవుడ్ సూపర్ హిట్ చిత్రం' దిల్ చాహతా హైలో అమీర్‌ఖాన్ ఆకాశ్‌గా, సైఫ్ అలీఖాన్ సమీర్‌గా, అక్షయ్‌ఖన్నా సిధ్‌గా నటించి మెప్పించారు. ఆ నటులతో తమను పోల్చుకుంటూ సచిన్ తమ ఫోటోను షేర్ చేశారు.

## నెల కనిష్టానికి పసిడి ధరలు



**ముంబై, మార్చి 4:** ఈ మధ్య కాలంలో ఒక రెండు వారాల పాటు కాస్త తగ్గి ఒక నెల కనిష్టానికి చేసుకున్న బంగారం ధరలు, మళ్లీ గత ఐదు రోజులుగా స్వల్ప పెరుగుదలను నమోదు చేస్తున్నాయి. దీంతో బంగారం కొనుగోలుదారులకు కొనాలా వద్దా అన్న సందిగ్ధం నెలకొంది. అయితే బంగారం ధరలు మళ్లీ ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని, కొనుగోలు చేయాలనుకునేవారు ఇప్పుడు కొనుగోలు చేసుకోవచ్చని నిపుణులు సలహా ఇస్తున్నారు. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలు పెరుగుతున్నట్లు చెబుతున్నారు. ఇక ప్రస్తుతం శనివారం అంతర్జాతీయంగా బంగారం ధర స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1856.95 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక స్పాట్ వెండి ధర ఔన్స్‌కు 21.29 డాలర్లుగా కొనసాగుతోంది. ఇక దేశీయంగా బంగారం ధరల విషయానికి వస్తే, హైదరాబాద్‌లో బంగారం ధర 22 క్యారెట్లు 10గ్రాములకు రూ.51,750గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,450గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,900లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.56,600 లుగా కొనసాగుతోంది. చెన్నైలో 22 క్యారెట్లు రూ.52,430గా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,200కి చేరింది. ముంబైలో 22 క్యారెట్లు రూ.51,750గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,450గా ఉంది. విజయ వాడలో 10 గ్రాముల 22 క్యారెట్లు బంగారం ధర రూ.51,750గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,450గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్లు బంగారం ధర రూ.51,750గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,450గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్లు 56,500 రూపాయలలుగా ఉంది. అదేవిధంగా హైదరాబాద్‌లో కిలో వెండి ధర 66,540 రూపాయలుగా ఉంది. అయితే యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు ఇటీవల పెరిగిన క్రమంలో బంగారం ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. మళ్లీ మరో మారు యుఎస్ ఫెడ్ వడ్డీ రేట్లు పెరుగుతాయని అంచ నా వేస్తున్నారు నిపుణులు. ఈ క్రమంలో అదే గనుక జరిగితే మళ్లీ బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంటుంది.

## పిఎఫ్ ఖాతాదారులకు అలర్ట్



**న్యూఢిల్లీ, మార్చి 4:** కొద్ది రోజుల్లో ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగియ నుంది. త్వరలో కొత్త ఆర్థిక సంవత్సరం రానుంది. అయినా కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ, ఇపిఎఫ్ఒ బోర్డు పిఎఫ్‌పై వార్షిక వడ్డీరేటును నిర్ణయించక పోవడంపై ఉద్యోగులు మండిపడుతున్నారు. 2021-22 సంవత్సరానికి 8.1శాతం వడ్డీ రేటు ఇవ్వాలని నిర్ణయించారు. దీనికి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం కూడా తెలిపింది. అయితే ఇప్పటికీ ఖాతాదారుల ఖాతాలో వడ్డీని జమ చేయకపోవడం విశేషం. దీనిపై ఉద్యోగులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. చాలా మంది తమ ఖాతాల్లో వడ్డీ డబ్బులు జమ కాలేదని ఫిర్యాదు చేస్తున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇపిఎఫ్‌పై వడ్డీ మొత్తం రాకపోవడంపై ఒకరు కాదు లక్షల సంఖ్యలో సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలో ఇపిఎఫ్‌కు భారీగా ఫిర్యాదులు రావడంతో ఆ సంస్థ స్పందించింది. ప్రియమైన సభ్యులారా వడ్డీ చెల్లింపు ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో మీ ఖాతాలో వడ్డీ డబ్బులు జమ అవుతాయని ట్విట్టర్ ద్వారా తెలిపింది. ఓ వ్యక్తి యూజర్ డౌన్ లోడ్ చేసుకుని ఏ లాభమని రాసుకొచ్చారు. తమకు పిఎఫ్ వడ్డీ రావడం లేదని వాపోయారు. గత యేడాది కూడా ప్రావిడెంట్ ఫండ్‌పై వడ్డీ రాకపోవడం కూడా ఖాతాదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందిస్తూ ఏ సబ్‌స్క్రైబర్‌కు వడ్డీ నష్టం జరగదని ట్వీట్ చేసింది. వడ్డీ మొత్తం ఇపిఎఫ్ ఖాతాదారులందరి ఖాతాకు బదలీ చేస్తామని స్పష్టం చేసింది. పన్ను విధానంలో మార్పు కారణంగా సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేయడం వల్ల ఆలస్యమవుతుందని వివరించింది.

## వాణిజ్యం

### ఇండియాలో ఎలాంటి ఒప్పందాలు లేవ్: ఫాక్స్‌కాన్



**బెంగళూరు, మార్చి 4:** భారత్‌లో కొత్త పెట్టుబడులపై తైవానీస్ టెక్ దిగ్గజం ఫాక్స్‌కాన్ సంస్థ శనివారం కీలక ప్రకటన చేసింది. ఫాక్స్‌కాన్ చైర్మన్, సిఇఒ యంగ్ లియు ఫిబ్రవరి 27 నుంచి మార్చ్ 4 వరకు భారత్‌లో జరిగిన పర్యటనలో కొత్త పెట్టుబడులకు సంబంధించిన ఎలాంటి ఒప్పందాలు కుదుర్చుకోలేదని కంపెనీ ప్రకటించింది. ఆపిల్ ఫోన్లను తయారు చేసే ఫాక్స్‌కాన్ కంపెనీ చైనా నుంచి తమపెట్టుబడులను మళ్లించి భారత్‌లో పెడుతుందని ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే ఇవన్నీ మీడియాలో వచ్చిన వార్తలు, వాటిలో వాస్తవం లేదని, కొత్త పెట్టుబడుల గురించి ఎలాంటి కచ్చితమైన ఒప్పందాలు కుదుర్చుకోలేదు. ఈచర్చలు అంతర్గతంగా కొనసాగుతున్నాయని ఫాక్స్‌కాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. హాన్ హై ప్రెసిషన్‌ఇండస్ట్రీ, ఫాక్స్‌కాన్ రెండుకంపెనీలు కూడా చైనాకు వెలుపల పెట్టుబడులు పెడుతున్నట్లు ఇటీవల వార్తలు వస్తున్నాయి.

## లాభాల్లోకి అదానీ ఎల్‌ఐసి పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 4:** డైవర్సిఫైడ్ దిగ్గజం అదానీ గ్రూప్ స్టాక్స్‌లో బీమా రంగ ప్రభుత్వ దిగ్గజం ఎల్‌ఐసి పెట్టుబడుల విలువ మెరుగుపడింది. తాజాగా రూ.8,900 కోట్లకుపైగా విలువకు జమ అయ్యింది. గ్రూప్‌లో 10 లిస్టెడ్ కంపెనీలుండగా, 7 కంపెనీలలో ఎల్‌ఐసి గతంలో ఇన్వెస్ట్‌చేసింది. అదానీగ్రీన్ ఎనర్జీలో కనిష్టంగా 1.28 శాతం, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్‌లో గరిష్టంగా 9.14శాతం వాటాలు సొంతం చేసుకుంది. వీటి కొనుగోలు ధరల ప్రకారం ఎల్‌ఐసి పెట్టుబడులు రూ.30,068 కోట్లుగా నమోదయ్యాయి. ఫిబ్రవరి 24 కల్లా వీటి విలువ రూ.29,893కోట్లకు పడిపోయింది. అయితే తాజాగా ఈ విలువ రూ.39,068 కోట్లను అధిగమించింది. వెరసి అదానీ గ్రూప్‌లో ఎల్‌ఐసి పెట్టుబడులు రూ.8,941 కోట్ల మేర లాభపడినట్లయింది. కాగా యుఎస్ షార్ట్‌సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ కంపెనీలలో కొద్ది రోజులుగా అమ్మకాలు ఊపందుకున్న విషయం విదితమే. దీంతో పలు కౌంటర్లు నష్టాలతో డీలాపడ్డాయి. అయితే రెండు రోజులుగా తిరిగి అదానీ గ్రూప్ షేర్లకు డిమాండ్ పెరగడంతో లాభాల బాటలో సాగుతున్నాయి. ఫలితంగా ఎల్‌ఐసి పెట్టుబడులు బలపడ్డాయి. అదానీ గ్రూప్‌ఈక్విటీ, రుణ సెక్యూరిటీలలో 2022 డిసెంబర్ 31 కల్లా మొత్తం రూ.35,917 కోట్లను ఇన్వెస్ట్ చేసినట్లు జనవరి 30న ఎల్‌ఐసి వెల్లడించింది.

## ప్రపంచంలో టాప్ 5 కంపెనీలివే..



**ముంబై, మార్చి 2:** ప్రపంచంలోని టాప్ కంపెనీలంటే మైక్రోసాఫ్ట్, ఆపిల్, గూగుల్, ఫేస్‌బుక్ వంటి ఐటి కంపెనీలే గుర్తొస్తాయి. ఆర్థికంగా, సాంకేతికంగా ఉన్నతస్థాయిలో ఉండడంతో వాటిని దిగ్గజ సంస్థలుగా భావిస్తున్నారు. కానీ అన్ని విషయాల్లోనూ వాటిని పెద్ద కంపెనీలుగా పరిగణించలేం. విభాగాల వారీగా పరిశీలిస్తే, వాటిని మించిన స్థాయిలో దూసుకుపోతున్న సంస్థలు అనేకం. అలా చూస్తే, ప్రపంచంలోని టాప్ 5 సంస్థలు ఏవో ఇప్పుడు చూద్దాం. గూగుల్, ఫేస్‌బుక్ వంటి సంస్థలకు వివిధ దేశాల్లో కార్యాలయాలు ఉన్నాయి. వేలాది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కానీ అత్యధిక సిబ్బంది కలిగి ఉన్న టాప్ 5 కంపెనీల్లో మాత్రం ఈ దిగ్గజ సంస్థలు చోటు దక్కించుకోలేకపోయాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఉద్యోగులతో వాల్‌మార్ట్ అగ్రస్థానంలో నిలిచింది. పలు వ్యాపార సంస్థలతో ఉన్న భాగస్వామ్యం కారణంగా పెద్ద మొత్తంలో సిబ్బంది అందులో పనిచేస్తున్నారు. మొత్తం ఉద్యోగుల సంఖ్య 23 లక్షలకుపైమాటే కాగా కాంట్రాక్ట్ విధానంలో మరో లక్ష మంది పరోక్షంగా విధులు నిర్వర్తిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో అతిపెద్ద ఇ-కామర్స్ కంపెనీగా ఖ్యాతి గడించిన అమెజాన్, ఉద్యోగులసంఖ్యలో మాత్రం రెండోస్థానానికే పరిమితమైంది. మొత్తం 15.5 లక్షల మంది ఈ కంపెనీలో పనిచేస్తున్నారు. మూడేళ్ల క్రితం భారీగా ఉద్యోగులను నియమించుకోగా, తాజాగా కొంతమందిని తొలగించింది. అనంతరం అత్యధిక ఉద్యోగులతో ఫాక్స్‌కాన్ మూడోస్థానంలో నిలిచింది. ఇక్కడ 8.25 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కాగా 7.38లక్షల మందితో యాక్సెంచర్ నాలుగోస్థానం, 6.4లక్షల మందితో వోక్స్‌వ్యాగన్ 5వ స్థానంలో ఉన్నాయి. టాప్5లో ఏ భారతీయ కంపెనీ స్థానం దక్కించుకోలేకపోయింది. కానీ దేశీయ ఐటి దిగ్గజం టిసిఎస్ మాత్రం ఆరవ స్థానంలో నిలిచింది. లక్షల రూపాయలు జీతాలుగా చెల్లిస్తున్న పెద్ద కంపెనీలు, ఆర్థిక అనిశ్చితి కారణంగా తమ సిబ్బందిని తొలగిస్తున్నాయి. అయితే లేఆఫ్‌ల ఊసేలేకుండా టాటాగ్రూపు కంపెనీ దూసుకుపోతోంది.

## ఇండిగో విమానాల లీజుకు అనుమతి



**ముంబై,మార్చి 4:** దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో, అంతర్జాతీయంగా తన కార్యకలాపాలను విస్తరించడానికి ప్రణాళికలు వేస్తోంది. ఇందులో భాగంగా యునైటెడ్ స్టేట్స్, కెనడాకు విమానాలను నడపడానికి రెండు వైడ్-బాడీ విమానాలను స్వల్ప కాలానికి (వెట్ లీజు) లీజు పొందడానికి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి పొందింది. దీని ద్వారా ఆపరేటింగ్ సిబ్బంది, ఇంజినీర్లతో పాటు విమానాలను ఇండిగో సంస్థ అద్దెకు తీసుకుంటుంది. మొదటిసారిగా ఇండిగో ఫిబ్రవరిలో ఢిల్లీ-ఇస్తాంబుల్ మార్గంలో బోయింగ్ 777ను ప్రారంభించింది. ఈ విమానాన్ని టర్కిష్ ఎయిర్‌లైన్స్ నుంచి వెట్ లీజుకు తీసుకున్నారు. ప్రస్తుతం సంస్థ వద్ద 300 కంటే ఎక్కువ విమానాలు ఉన్నాయి. దేశీయ మార్కెట్లో 55శాతం వాటా కలిగి ఉన్న ఇండిగో, కొత్తగా 500 కంటే ఎక్కువ ప్యాసింజర్ జెట్‌లను కొనుగోలు చేయడానికి బోయింగ్, ఎయిర్‌బస్ రెండింటితో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఇండిగోసంస్థ 2006లో కార్యకలాపాలు ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 75 కంటే ఎక్కువ నగరాలకు విమానాలను నడుపుతుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా తమ కార్యకలాపాలను విస్తరించాలని చూస్తోంది.

## భారత్‌లో పెరిగిన డేటా స్పీడ్..




**న్యూఢిల్లీ, మార్చి 4:** భారత్‌లో మొబైల్ డేటా స్పీడ్ పెరిగింది. 5జి వచ్చిన తర్వాత మొబైల్ డేటా వేగం 115శాతం పెరిగింది. భారత్‌లో మొబైల్ డేటా స్పీడ్ ర్యాంకింగ్ స్పీడ్‌టెస్ట గ్లోబల్ ఇండెక్స్‌లో తక్కువ వ్యవధిలో 49 స్థానాలు పెరిగి 2023 జనవరిలో 69వ స్థానానికి చేరుకుంది. రష్యా, అర్జెంటీనా వంటి కొన్ని జి20 దేశాల కంటే భారత్ ముందుంది. జియో, ఎయిర్‌టెల్‌లో జనవరి 2023లో జియో 5జి స్పీడ్ హిమాచల్ ప్రదేశ్‌లో 246.49 ఎంబిపిఎస్‌గా ఉంది. కోల్‌కతాలో 506.25 ఎంబిపిఎస్‌గా ఉంది. ఎయిర్‌టెల్ 5జి డేటా స్పీడ్ కోల్‌కతాలో 78.13 ఎంబిపిఎస్, ఢిల్లీలో 268.89 ఎంబిపిఎస్‌గా ఉంది. వొడాఫోన్ ఐడియా 2022లో వినియోగదారులను కోల్పోతోంది. 5జి సహాయంతో భారత్ మొబైల్ స్పీడ్ పనితీరులో మొత్తంగా మెక్సికో, రష్యా, అర్జెంటీనా కంటే ముందుంది. ఇండోనేషియా, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్థాన్ వంటి జి20 దేశాల కంటే భారత్ ముందుంది. భారతదేశం అంతటా మీడియన్ డౌన్‌లోడ్ వేగం 115 శాతం పెరిగింది. సెప్టెంబరు 2022లో 13.87 ఎంబిపిఎస్ మీడియన్ డౌన్‌లోడ్ స్పీడ్ నుంచి 2023 జనవరిలో 29.85 ఎంబిపిఎస్‌కి పెరిగింది. ఫలితంగా స్పీడ్‌టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్‌లో భారతదేశం స్థానం సెప్టెంబరు 2022లో 118 నుంచి 49 స్థానాలు మెరుగుపడి 2023 జనవరిలో 69కి చేరుకుంది. తొమ్మిది టెలికం సర్కిల్‌లలో ఆంధ్రప్రదేశ్, కోల్‌కతా, నార్త్ ఈస్ట్, హర్యానా, రాజస్థాన్, బీహార్, పంజాబ్, కేరళ, ఉత్తరప్రదేశ్ వెస్ట్, మధ్యస్థ 5జి డౌన్‌లోడ్ వేగం 100 ఎంబిపిఎస్ కంటే తక్కువగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.